మహాలైవ్ గత వారం రోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

16-10-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 256, పేజీలు : 12 వెల : 8.00




## ప్రముఖ నిర్మాత కాట్రగడ్డ మురారి కన్నుమూత

2లో



# విశాఖ ఉద్రిక్తం

### మంత్రుల కార్లపై దాడి

### మంత్రి రోజాకారుపై చీపుర్లు, చెప్పులతో దాడి

### ఘటనపై పోలీసు దర్యాప్తు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త:** విశాఖలో పొలిటికల్ హీటెక్కింది. శనివారం వైసీపీ, టిడిపి, జనసేన, మూడు కార్యక్రమాలు చేపట్టాయి. దీంతో విశాఖలో హైటెన్షన్ నెలకొంది. విశాఖ గర్జన కోసం వైసీపీ లక్ష మంది 3.4 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టింది. మరోవైపు జనసేన అధినేత విశాఖలో పర్యటించారు. విశాఖ గర్జనకు పోటీగా టిడిపి సేవ్ ఉత్తరాంధ్ర సమావేశం నిర్వహించడానికి ఉత్తరాంధ్ర నుంచి టిడిపి ప్రజాప్రతినిధులు, నేతలు చేరుకున్నారు. ఒక్కసారిగా మూడు పార్టీల కార్యక్రమాలు ఉండటంతో పోలీసులు ≫2

# 3 రాజధానుల విశాఖ గర్జన

### ఉరిమిన ఉత్సాహం, ఉరకలెత్తిన జనం

### ఎడతెరిపిలేని వానలోనూ ఎలుగెత్తిన గొంతులు

### విశాఖకు జై కొట్టిన మూడు ప్రాంతాల నేతలు



శనివారం విశాఖ గర్జనకు హాజరైన అశేష జనవాహిని

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** విశాఖను రాజధానిగా చేసుకోవాలన్న పట్టుదల, వెనకబాటుతనం నుంచి బయటపడాలన్న పంతం.. ఉత్తరాంధ్ర వాసుల్లో బలంగా కనిపించింది. ఎడతెరిపిలేని వర్షాన్ని కూడా లక్ష్యపెట్టకుండా లక్ష్యం దిశగా వయోభేదం లేకుండా జనం ఉద్యమ బాట పట్టడం కనిపించింది. వెరసి మూడు రాజధానులకు మద్దతుగా చేపట్టిన విశాఖ గర్జన గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల నుంచి తరలివచ్చిన హేమా హేమీలు విశాఖను పరిపాలనా రాజధానిగా చేయాలన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయాన్ని బలపరుస్తూ దీనికి అడ్డుపడుతూ బాబు చేస్తున్న చేష్టలను దుయ్యబడుతూ నాయకులు చేసిన ప్రసంగాలు ఉద్యమకారులను మరింత ఆలోచింపజేశాయి. విశాఖను రాజధానిగా చేసుకోవాలన్న ఆకాంక్ష జనంలో మరింత బలపడింది. విశాఖ గర్జన ఉద్యమం శనివారం ఉదయం తొమ్మిది గంటలకు స్థానిక ఎల్ఐసి భవనం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి ప్రారంభమైంది. జేఏసీ నాయకులు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఉద్యమకారులకు ఆహ్వానం పలికారు. వేలాదిగా తరలివచ్చిన జనం అక్కడ నుంచి ర్యాలీగా బయలుదేరి స్థానిక బీచ్ రోడ్‌లోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్దకు చేరుకున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ర్యాలీ సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై నుంచి జేఏసీ నాయకులు ప్రసంగించారు. జేఏసీ చైర్మన్ లజపతిరాయ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఉమ్మడివిశాఖ జిల్లాల వైయస్ఆర్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం మూడు రాజధానులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని, గత ప్రభుత్వంవారి స్వార్థం కోసం అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిందని, న్యాయపరమైన చిక్కులు తొలగి వెంటనే విశాఖ రాజధానిగా పాలన, సాగిస్తామని చెప్పారు. మూడు రాజధానులను వ్యతిరేకిస్తూ ఉత్తరాంధ్రాపైకి దండయాత్రగా వస్తున్న వారిని దానికి మద్దతుఇస్తున్న వారికి ఉత్తరాంధ్ర ప్రజలు నిలదీయా ≫2

# గర్జన డైవర్ట్‌కే దాడులు

## పవన్ శిఖండి: మంత్రి గుడివాడ



**విశాఖపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ కోసం జేఏసీ ఆధ్వర్యంలో భారీగా గర్జన ర్యాలీ విజయవంతం అవ్వడంతో గర్జనను డైవర్ట్ చేయడమే లక్ష్యంగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలుస్తోందని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టంచేశారు. ఉద్దేశపూర్వకంగానే దాడులు చేయిస్తూ వపన్‌కళ్యాణ్ ఒక శిఖండిలా వ్యవహ రిస్తున్నారని ఆయన ఆరోపించారు. శనివారం సాయంత్రం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్ర ప్రాంత నాయకులతో సమావేశంతో పాటే జనవాణి పేరుతో పవన్ కళ్యాణ్ ఇక్కడ పర్యటనలు ప్రారంభిస్తుండడాన్ని చూస్తుంటే, ఇక్కడ ప్రజల చెవుల్లో పూలు పెడుతున్నారనే అనుమానం వ్యక్తమవుతుందన్నారు. అసలు ఈ ప్రాంతంపై మమకారముందా? లేకపోయినా, ఉన్నట్లు చూపుతున్నారా?అని ప్రశ్నించారు. 2019ఎన్నికల్లో ఇక్కడి ప్రజలునిజానికి మిమ్మల్ని(పవన్‌కళ్యాణ్) ≫2



సీపీఐ జాతీయసభల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తున్న సీతారాం ఏచూరి

# దేశంలో లౌకికవాదం ఉందా?: ఏచూరి

**విజయవాడ,అక్టోబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతాపార్టీ హిందుత్వ అజెండాతో ప్రజలను మోసం చేస్తోందని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జాతీయ ప్రధాన కార్యదర్శి డి,రాజా వ్యాఖ్యానించారు.దేశం సమగ్రతాభివృద్ధికి కమ్యూనిస్టులపాలన అధికారంలోకి ≫2

# సంక్షేమాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి: సిఎం




**విజయవాడ,అక్టోబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సంక్షేమాభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి పెట్టింది. రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు ఆర్థికపరమైన ఇబ్బందులు అడ్డంకులు కాకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.వాణిజ్య పన్నులు,ఎక్సైజ్, రిజిస్ట్రేషన్స్, రవాణా, భూగర్భగనులు,అటవీ తదితర శాఖలనుంచి పూర్తి స్థాయిలో ఆదాయాన్నివృద్ధి చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్రాన్ని సంక్షేమ,అభివృద్ధి పథంలో వేగవంతంగా నడిపేందుకు ఆర్థిక వనరులను వృద్ధి చేసుకోవాలని పలు శాఖల అధికారులకు సీఎం జగన్ ఆయా సందర్భాల్లోను, ప్రత్యేకించి నిర్వహించిన సమీక్షా సమావేశాల్లో ఆదేశించారు.ఈ క్రమంలో సీఎం జగన్ ఆయా యంత్రాంగాలతో తరచు ఇంట్రాక్ట్ అవుతుంది.వాణిజ్య పన్నుల శాఖ పునర్ నిర్మాణం జరగాలన్నారు.ఓటీఎస్‌పై ప్రయోజనదారులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ పథకానికి మంచి స్పందన వస్తోందని అధికారులు వివరించారు.అదే స్థాయిలో రిజిస్ట్రేషన్లు పూర్తి కావాలన్నారు.టిడ్కో ఇళ్ళకు సంబంధించి రిజిస్ట్రేషన్లు వేగంగా పూర్తి చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోకి రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులోకి తీసుకుని వచ్చిన తరువాత ≫2

# ప్రొ. సాయిబాబ విడుదలపై 'సుప్రీం' స్టే

### మావోయిస్టులతో లింక్‌ల కేసు

**న్యూఢిల్లీ:** మావోయిస్టులతో సంబంధాల కేసులో ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబాకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సాయిబాబాను నిర్దోషిగా తేల్చిన బాంబే హైకోర్టు ఆయన్ని తక్షణం విడుదల చేయాలని శుక్రవారం ఆదేశించిన విషయం తెలిసిందే. కాగా, ఆ తీర్పును నిలిపివేస్తూ సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ కేసులోని మిగతా ఐదుగురి విషయంలోనూ హైకోర్టుతీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. దీంతో, వారంతా జైలులో ఉండాల్సిందే.తనశారీరక వైకల్యాన్ని దృష్టిలో ఉంచుకొని తనను గృహ నిర్బంధానికి ≫2



శనివారం విశాఖలో జరిగిన గర్జన సభకు హాజరైన మంత్రులు, తదితరులు

# 3 రాజధానులకై విశాఖ గర్జన

≫ లని ఆయన పిలుపునిచ్చారు. అమరావతి అభివృద్ధి అడ్డుపడని మాపైకి మీరెందుకు దండయాత్ర చేస్తున్నారని ప్రశ్నించాలని సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. మూడు రాజధానులకు మద్దతుగా చేపట్టిన కార్యక్రమాలకు తాను తప్పనిసరిగా హాజరవుతున్నానని సుబ్బారెడ్డి వెల్లడించారు. శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ గత ప్రభుత్వం విపత్తవల్ల ఉత్తరాంధ్ర ప్రాంతం వెనుకబడిపోయిందని, భూమి, భుక్తి, విముక్తి కోసం ఇక్కడ పోరాటాలు జరిగాయని, మరోసారి రాష్ట్ర విడిపోకుండా జాగ్రత్త పడటం కోసమే జగన్మోహన్‌రెడ్డి మూడురాజధానుల నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ఆంధ్రప్రాంత ప్రజలు ఒకసారి చెన్నైని మరోసారి కర్నూల్‌ని, ఇంకోసారి హైదరాబాద్‌ని వదులుకోవాల్సి వచ్చిందని ఇకపై అటువంటి పొరపాటు మళ్లీ జరగకుండా జగన్మోహన్‌రెడ్డి మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నారన్నారు. 130 సంవత్సరాల తర్వాత ఉత్తరాంధ్ర ప్రజలకు ఇటువంటి మంచి అవకాశం వచ్చిందన్నారు. రాజధానులను వ్యతిరేకించేవారిని ద్రోహులుగా భావించాలని, చంద్రబాబునాయుడు మాయలో పడకుండా జనం జాగరూకతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజన సమయంలో ఏర్పాటు చేసిన శివరామకృష్ణ కమిటీ కూడా రాజధానికి విశాఖ సరైనదని చెప్పినా, రాజ్యాంగపరంగా నియమించిన కమిటీ సిఫార్సులను కాదని, నారాయణ కమిటీకి చంద్రబాబు జై కొట్టారని ధర్మాన అన్నారు. మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు అమరావతిని దోచుకున్నారని మూడు ప్రాంతాలు సుభిక్షంగా ఉండాలని, మూడు రాజధానుల నిర్ణయాన్ని జగన్మోహన్‌రెడ్డి తీసుకున్నారని అన్నారు. రాజధాని విషయంలో చంద్రబాబు చెప్పే మాటలు నమ్మవద్దన్నారు. మాజీ మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందకుండా చంద్రబాబునాయుడు ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. సంపదనంతా అమరావతిలోనే పెట్టి అభివృద్ధి చేస్తే, ఆ తర్వాత అమరావతి ప్రాంత ప్రజలు ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంత ప్రజలను తరిమేస్తే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఊహించుకోవాలని ఆయన అన్నారు. అమరావతిలో చంద్రబాబు నాయుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడని 40 కోట్ల రూపాయలతో అప్పట్లో ఆ భూములు కొన్నారని ఇప్పుడు అవే భూమి 15 వందల కోట్ల రూపాయలు పలుకుతోందని నాని చెప్పారు. చంద్రబాబుకు ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రజలపై ప్రేమ లేదని, ఆయనకు మద్దతుగా రాస్తున్న పేపర్లు, ఛానళ్లను చూడవద్దని పిలుపునిచ్చారు. మంత్రి రోజా మాట్లాడుతూ తాను రాయలసీమలో పుట్టిన ఉత్తరాంధ్ర ప్రజలకు మద్దతు ఇస్తున్నానంటే జగన్ నిర్ణయం ఎంత బలమైందో అర్థం చేసుకోవాలన్నారు. అమరావతిని మాత్రమే అభివృద్ధి చేస్తే మిగిలిన రెండు ప్రాంతాలు పూర్తిగా దెబ్బతింటాయి అని అన్నారు. చంద్రబాబు నాయుడు దత్తపుత్రుడు పవన్‌పెళ్లి చేసుకోవడానికి విశాఖ అమ్మాయి కావాలని, షూటింగులకు విశాఖ కావాలని, విశాఖ అభివృద్ధి చెందకూడ దన్నది ఆయన అభిమతమని రోజా అన్నారు. విశాఖను రాజధానిగా చేసుకోవాలన్న మీ పోరాటానికి సాష్టాంగ నమస్కారాలు చెబుతున్నానని రోజా అన్నారు. మంత్రి విడదల రజని మాట్లాడుతూ విశాఖ వాసులు ఉక్కు సంకల్పంతో రాజధాని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. విశాఖ రాజధానిని సాధించుకుని బానిస సంకెళ్ళ నుంచి బయటపడాలని పిలుపునిచ్చారు.

# విశాఖ ఉద్రిక్తం



≫ముందస్తుగానే అప్రమత్తమై భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇదిలా వుండగా విశాఖ గర్జనకు హాజరైన మంత్రులు కార్యక్రమం పూర్తి చేసుకొని తిరిగొళ్తుండగా విశాఖ ఎయిర్‌పోర్టు దగ్గర జనసైనికులు మంత్రుల కార్లపై దాడికి దిగారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖ పర్యటన నేపధ్యంలో విమానాశ్రయం వద్దకు చేరుకొన్న జనసైనికులు మంత్రులు జోగి రమేష్, రోజా, టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కార్లపై విరుచుకుపడడంతో మంత్రులు, నేతలు బిత్తరపోయారు. కార్లపై కర్రలు, రాళ్లతో దాడి చేయడంతో పాటుగా మంత్రులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్త ఏర్పడింది. జనసేన కార్యకర్తల దాడిలో జోగి రమేష్ కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. జనసైనికుల దాడిలో వైసీపీ కార్యకర్త దిలీప్‌కు గాయాలయ్యాయి. దీనితో మంత్రి జోగి రమేష్ స్పందించి ఇది మంచి పద్ధతి కాదంటూ పేర్కొన్నారు. జనసైనికులు జరిపిన దాడిపై పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై విశాఖ నగర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మంత్రి రోజా కారుపై చీపుర్లు, చెప్పులతో దాడి..విశాఖ ఊహించని రీతిలో వైసీపీకి జనసేన షాక్ ఇచ్చింది. విశాఖ గర్జన ముగించుకొని తిరిగి వెళ్తున్న మంత్రులపై జనసేన కార్యకర్తలు విరుచుకుపడ్డారు. మంత్రులు జోగి రమేష్, రోజా కార్ల అద్దాలను జనసైనికులు ధ్వంసం చేశారు.

కార్లపై పిడిగుద్దులతో జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఊహించని ఈ అటాక్‌తో మంత్రులు, వైసీపీ నేతలు బిత్తర పోయారు. రోజా కారుపై జనసేన మహిళా కార్యకర్తలు చెప్పులు, చీపుర్లను విసిరారు.

## గర్జన డైవర్ట్‌కే దాడులు

≫ఓడించేందుకు.. ఈ ప్రాంతంపై కక్ష కట్టారనేది అర్థమవుతుందన్నారు. వెనుకబడిన ప్రాంతాన్ని పట్టించుకోకుండా.. రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతూ.. ఇటువంటి దుర్మార్గపు చర్యలకు పవన్‌కళ్యాణ్ పూనుకోవడం సమంజసం కాదన్నారు. నాయకుడికి క్యారెక్టర్ లేకుండా పోయిందన్నారు. ఇటువంటి సైకో పనులు ఏమిటని? మంత్రులు, నాయకులపైనే దాడులు ఏమిటని? ఆయన ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తల్చుకుంటే.. మీరు కనీసం ఒక్క నిమిషమైనా ఉండగలరా? అని ప్రశ్నించారు. మీ పార్టీకి సిద్ధాంతం, లక్ష్యం లేదని, ఏమీ లేకుండా పార్టీని నడిపితే.. ఇలాగే వుంటాయని పేర్కొన్నారు.

**ఎక్కడికి వెళ్తే అదే రాజధాని అంటావు?**

సిగ్గు, లక్ష్యాలు లేని పవన్‌కళ్యాణ్ ఎక్కడికి వెళ్తే.. అక్కడ అదే రాజధాని అంటూ వుంటారని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వివరించారు. కర్నూలుకు పోతే అక్కడే రాజధాని ఉండాలంటావు.. అమరావతి వస్తే అక్కడే రాజధాని అంటావు... విజయనగరం వెళ్తే, అక్కడే రాజధాని అంటావు అంటూ ఎద్దేవా చేశారు. నటన జీవితం ఇచ్చింది, నటన నేర్పింది విశాఖపట్నమని, పిల్లనిచ్చింది విశాఖపట్నమని, చివరకు పోటీచేసింది విశాఖలోనే అన్నది పవన్‌కళ్యాణ్ మరిచిపోయినట్లు వున్నారన్నారు. ఉత్తరాంధ్రను వాడుకుని.. ఇక్కడ ప్రజల ఆత్మగౌరవం దెబ్బ తీయాలని చూస్తున్నావని, ఉద్యమానికి తూట్లు పొడవాలని.. చూస్తున్న నీ పనులకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని గుడివాడ హెచ్చరించారు.

**ఉద్యమంపై జరిగిన దాడి:** వైఎస్సార్‌సీపీపై చేసిన దాడి కాదని, ఇది ఉద్యమంపై చేసిన దాడి అని గుడివాడ అమర్‌నాథ్ పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టులో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పవన్‌కళ్యాణ్ తక్షణం ఉత్తరాంధ్ర ప్రాంతంతో పాటు వైఎస్సార్‌సీపీకి, తమ నాయకులకు క్షేమాపణలు చెప్పాలంటూ గుడివాడ్ డిమాండ్ చేశారు.



శనివారం విజయవాడలో దివంగత కామ్రేడ్లకు నివాళులర్పిస్తున్న నేతలు

# మంత్రులు, సుబ్బారెడ్డిపై దాడి హేయం

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్

ప్రభాతవార్త, విశాఖపట్నం:



వికేంద్రీకరణకు మద్దతుగా జేఏసీ పిలుపు మేరకు శనివారం విశాఖ గర్జన కార్యక్రమంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో ఉన్న రాష్ట్ర మంత్రులు, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డిలపై జనసేన కార్యకర్తలు దాడి హేయమైన చర్య అని, దీనికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ బాధ్యత వహించాల్సి ఉందని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దేవుడి లాంటి వ్యక్తి సుబ్బారెడ్డి కారుపై జనసేన కార్యకర్తలు దాడి చేయడం మంచిది కాదన్నారు. విశాఖలో ఇటువంటి కొత్త సంస్కృతి తీసుకువచ్చిన ఘనత జనసేనకే దక్కుతుందన్నారు. కార్యక్రమం అనుకున్నదాని కంటే గ్రాండ్ సక్సెస్ అయ్యిందని దీన్ని చూసి ఓర్వలేక జనసేన మంత్రులకు ఎయిర్‌పోర్టులో దాడులకు తెగపడిందన్నారు. ఉత్తరాంధ్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దాడులకు తెగపడం సరికాదన్నారు.

# ప్రొ. సాయిబాబ విడుదలపై 'సుప్రీం' స్టే

≫ పరిమితం చేయాలన్న సాయిబాబా అభ్యర్థనను కూడా సుప్రీంకోర్టు తిరస్కరించింది.

బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో శుక్రవారం పిటిషన్ వేసింది. దానిపై విచారించిన జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ బేల ఎం త్రివేది ధర్మాసనం హైకోర్టు తీర్పు అమలుపై స్టే విధిస్తూ శనివారం ఆదేశాలు జారీ చేసింది. తమ విడుదల విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరాలపై నాలుగు వారాల్లోగా స్పందన తెలియజేయాలని సాయిబాబాతోపాటు మిగతా ఐదుగురిని సుప్రీం కోర్టు ధర్మాసనం ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను డిసెంబర్ 8కి వాయిదా వేసింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో ఈ కేసులో ఇప్పటికే జీవిత ఖైదు పడిన వీరంతా జైలులోనే ఉండాల్సి ఉంటుంది. సాయిబాబాతోపాటు మిగతా ఐదుగురికీ ఈ కేసులో 2017లో గడ్చిరోలీ సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధించింది. ఈ కేసులోని నిందితులకు మావోయిస్టులతో సంబంధాలున్నాయని, దేశంపై యుద్ధం చేస్తున్నారంటూ పోలీసులు అభియోగాలు నమోదు చేశారు. దాంతో, పలు సెక్షన్ల కింద వీరికి సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధించింది.

# సంక్షేమాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి: సీఎం

≫సిబ్బందికి, ఆపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే 650 గ్రామాల్లో జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష పత్రాలతో పాటు అన్ని చర్యలు తీసుకున్నట్లు అధికారులు ఇచ్చిన నివేదికలపై పురోగతి వేగవంతంగా ఉండాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. 14వేల మంది గ్రామ, వార్డు కార్యదర్శులకు రిజిస్ట్రేషన్‌పై శిక్షణను అందిస్తున్నట్లు వివరించారు. అయితే ఈ గ్రామాల సంఖ్యను పెంచడానికి ప్రయత్నించాలని అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హై బ్రిడ్ పద్ధతితో కంటిన్యూస్ ఆపరేటింగ్ రిఫరెన్స్ స్టేషన్స్ (కార్స్) డ్రోన్స్ లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్ధిష్ట సమయంలో సర్వే ప్రక్రియ పూర్తిచేసేందుకు కార్యాచరణ అమలవుతుందన్నారు, రాష్ట్ర వ్యాప్తంగా 17,461 రెవిన్యూ గ్రామాలు, 47,861 నివాసిత ప్రాంతాలు, 110పట్టణ, నగరాభివృద్ధి సంస్థల పరిధిలోని భూములు, స్థలాలు, ఇండ్లు సర్వేచేసి హద్దులు నిర్ణయించి యజమానులకు హక్కు పత్రాలు ఇవ్వాలనే దిశగా ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. మూడు దశలుగా రీసర్వేను 2023 ఆగష్టు నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వం సంకల్పించామని, దాదాపు 14 వేల మంది సర్వేయర్లకు సర్వే విధివిధానాలపై శిక్షణ అందించినట్లు వివరించారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూల్యాండ్‌టైటిలింగ్ కార్డుజారీచేయటం జరుగుతుందన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:15/10/22

| DAY - SINGAM SERIES Dr No:156 | DAY - KUIL SERIES Dr No:156 |
|---|---|
| 1st Prize Rs.100000/- 537461 | 1st Prize Rs.100000/- 326295 |
| 2nd Prize Rs.7000/- 44844 | 2nd Prize Rs.7000/- 01531 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06305 18230 31001 35690 44815 | 00281 03004 09614 27247 28825 |
| 45184 58189 76529 81898 94794 | 45774 53498 59750 75275 75308 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0714 1587 2318 3621 6573 6670 7351 | 0114 0348 1568 2788 3415 4357 6059 |
| 7722 9316 9468 | 7542 9843 9892 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1478 3013 3135 3749 4879 5402 5952 | 1061 2901 3362 4095 5119 5511 6375 |
| 6008 6340 9101 | 8054 8985 9092 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0010 2742 4360 5449 6570 7736 8860 | 0056 1539 3421 4941 6920 8421 9158 |
| 0130 2796 4366 5721 6629 7743 8868 | 0086 1686 3468 4955 6929 8437 9242 |
| 0234 2883 4373 5781 6648 7911 8949 | 0090 1737 3550 5132 7326 8453 9257 |
| 0240 3134 4406 5783 6692 8099 9195 | 0164 1934 3567 5133 7543 8487 9274 |
| 0427 3181 4442 5871 6757 8156 9210 | 0234 1948 3619 5264 7696 8540 9465 |
| 0701 3413 4504 5977 6828 8279 9285 | 0317 2059 3851 5505 7726 8551 9553 |
| 0882 3671 4548 5980 6899 8359 9361 | 0354 2241 3924 5668 7897 8571 9627 |
| 1009 3690 4588 6064 6998 8408 9410 | 0603 2425 4080 6112 7919 8602 9766 |
| 1346 3817 4748 6221 7181 8436 9560 | 0666 2532 4296 6212 7930 8675 9785 |
| 1858 3888 4897 6253 7201 8451 9646 | 0914 2581 4307 6284 7934 8720 9801 |
| 1987 3922 4943 6288 7219 8505 | 0961 2692 4386 6572 7949 8748 |
| 2012 4000 4979 6304 7443 8667 | 1085 2771 4479 6659 8066 8855 |
| 2244 4107 5185 6359 7454 8674 | 1147 2974 4498 6765 8176 8869 |
| 2520 4337 5194 6524 7584 8679 | 1221 3208 4558 6789 8204 8982 |
| 2540 4351 5240 6549 7661 8740 | 1501 3257 4927 6823 8213 9152 |

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:15/10/22

| DAY - ROSA SERIES Dr No:156 | DAY - DEER SERIES Dr No:156 |
|---|---|
| 1st Prize Rs.100000/- 721468 | 1st Prize Rs.100000/- 987132 |
| 2nd Prize Rs.7000/- 30721 | 2nd Prize Rs.7000/- 66110 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02024 05272 17414 20272 28402 | 07372 10702 11450 13268 30804 |
| 29517 31705 34177 36767 85818 | 45415 59890 72779 73722 94778 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0806 2135 2201 2727 5619 6853 6909 | 0072 0211 1300 1875 4593 6031 6770 |
| 8895 9233 9444 | 7000 7215 9973 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1389 2167 2410 5008 5025 5795 7296 | 2764 5853 6721 8102 8585 8962 9430 |
| 7464 7949 8470 | 9559 9569 9980 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0010 2082 3339 4827 7042 8099 9025 | 0241 2501 3856 5272 7039 8210 9400 |
| 0225 2110 3545 5292 7092 8122 9398 | 0460 2513 3904 5400 7161 8315 9433 |
| 0259 2269 3820 5452 7151 8151 9427 | 0634 2544 4062 5539 7204 8332 9475 |
| 0323 2550 3950 5530 7241 8162 9546 | 0802 2816 4513 5591 7225 8463 9501 |
| 0330 2555 4098 5691 7249 8176 9623 | 1252 2853 4644 5641 7285 8521 9588 |
| 0593 2690 4101 5755 7292 8211 9743 | 1260 3167 4723 5843 7431 8572 9615 |
| 0605 2742 4128 5799 7496 8242 9803 | 1282 3168 4733 6147 7523 8642 9656 |
| 0911 2807 4136 5913 7499 8311 9879 | 1317 3246 4763 6297 7645 8758 9716 |
| 1078 2813 4190 5953 7588 8317 9899 | 1323 3319 4832 6418 7657 8772 9772 |
| 1277 2821 4305 6310 7644 8505 9980 | 1523 3389 4891 6630 7660 9168 9860 |
| 1338 2828 4365 6337 7711 8592 | 1550 3421 5042 6714 7705 9232 |
| 1419 2965 4389 6520 7731 8702 | 1611 3500 5049 6780 7732 9253 |
| 1727 3108 4463 6603 7812 8703 | 2125 3572 5192 6836 7811 9264 |
| 1788 3122 4502 6747 7987 8776 | 2200 3587 5249 6865 8108 9296 |
| 1862 3276 4824 6846 8014 8917 | 2435 3599 5270 7016 8171 9364 |

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:15/10/22

| DAY - THANGAM SERIES Dr No:156 | DAY - VAIRAM SERIES Dr No:15 |
|---|---|
| 1st Prize Rs.100000/- 614689 | 1st Prize Rs.50000/- 523753 |
| 2nd Prize Rs.7000/- 02288 | 2nd Prize Rs.7000/- 63839 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02364 20712 21937 33689 41003 | 02442 10691 13808 20979 22533 |
| 56131 87865 92576 97095 98450 | 40344 51227 74783 80865 88604 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0903 1121 1384 1507 3374 4047 6073 | 0191 0861 1315 3947 4599 5493 6006 |
| 6161 8160 9299 | 6590 7536 8816 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0532 0936 1004 1596 1988 2304 2626 | 0227 1725 2900 2927 3211 5440 7445 |
| 3136 7588 7819 | 8069 8810 9748 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0004 1061 3358 4730 6228 7809 8972 | 0035 1292 2682 4464 5936 7381 9051 |
| 0012 1237 3423 4790 6382 8152 9014 | 0054 1293 2784 4517 5994 7518 9071 |
| 0029 1527 3431 4819 6437 8197 9216 | 0137 1663 2788 4587 6020 7919 9190 |
| 0127 1773 3443 5106 6568 8246 9249 | 0219 1746 2901 4696 6103 8184 9330 |
| 0146 1957 3711 5144 7052 8260 9278 | 0357 1750 2932 4718 6337 8230 9415 |
| 0270 2193 3796 5174 7098 8295 9507 | 0524 1777 2964 4906 6505 8482 9534 |
| 0439 2226 3807 5570 7142 8362 9569 | 0611 1803 2989 5360 6529 8546 9555 |
| 0517 2248 3812 5854 7196 8396 9679 | 0626 1911 3412 5451 6569 8617 9664 |
| 0554 2365 4000 5928 7204 8412 9733 | 0688 1924 3593 5511 6588 8663 9784 |
| 0567 2464 4231 5969 7219 8494 9910 | 0787 2015 3682 5550 6693 8725 9949 |
| 0645 2511 4264 6008 7263 8711 | 0830 2033 3820 5644 6855 8784 |
| 0697 2723 4270 6019 7309 8760 | 1091 2256 3826 5724 7020 8786 |
| 0749 2769 4316 6070 7326 8814 | 1097 2445 4101 5747 7108 8917 |
| 0812 2793 4548 6181 7364 8815 | 1116 2527 4256 5798 7123 9022 |
| 0996 3160 4611 6203 7440 8868 | 1124 2579 4385 5927 7197 9031 |

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:15/10/22

| DAY - NALLANERAM SERIES Dr No:156 | DAY - MANI SERIES Dr No:15 |
|---|---|
| 1st Prize Rs.50000/- 116973 | 1st Prize Rs.50000/- 239823 |
| 2nd Prize Rs.7000/- 29832 | 2nd Prize Rs.7000/- 53394 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00695 01456 27290 30039 41896 | 05954 15578 21348 46992 50742 |
| 55416 65700 70232 81510 90620 | 56992 62606 63451 71745 93509 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1019 1133 1621 2587 3941 4494 5419 | 1997 2044 2486 3100 3977 5122 5388 |
| 6389 6421 9924 | 6639 6993 9462 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0168 1469 3326 4138 5326 6817 7970 | 0137 2426 2466 5134 6997 7258 7336 |
| 8095 9488 9694 | 7695 8963 9506 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0112 2024 3633 4889 5789 7316 8218 | 0009 1136 2763 4005 5683 8020 8856 |
| 0151 2102 3670 4936 6033 7397 8700 | 0027 1150 2876 4092 5802 8058 9025 |
| 0176 2305 3710 5008 6039 7547 8761 | 0054 1386 2882 4240 5814 8074 9172 |
| 0228 2337 3777 5054 6103 7631 8982 | 0184 1406 2949 4268 5840 8164 9293 |
| 0407 2402 3845 5067 6163 7717 9191 | 0296 1473 3117 4411 5946 8221 9668 |
| 0920 2725 4336 5124 6178 7790 9195 | 0300 1482 3258 4512 6133 8250 9689 |
| 1174 2741 4415 5164 6704 7791 9431 | 0345 1844 3282 4662 6336 8331 9690 |
| 1236 2923 4452 5425 6727 7872 9852 | 0367 1879 3320 4834 6346 8344 9844 |
| 1292 2986 4466 5443 6741 8016 9898 | 0392 1887 3464 5170 6513 8382 9890 |
| 1680 3249 4495 5465 6814 8042 9970 | 0436 2114 3482 5185 6526 8410 9956 |
| 1703 3417 4557 5629 6838 8064 | 0438 2366 3524 5234 6758 8452 |
| 1738 3492 4588 5660 6976 8098 | 0511 2462 3656 5321 7017 8458 |
| 1980 3542 4684 5711 7039 8131 | 0623 2554 3680 5505 7104 8463 |
| 1983 3573 4760 5742 7061 8189 | 0800 2641 3891 5574 7439 8480 |
| 2000 3631 4841 5784 7152 8215 | 1104 2705 3956 5607 7776 8594 |

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:15/10/22

| DAY - KUMARAN SERIES Dr No:156 | DAY - VISHNU SERIES Dr No:156 |
|---|---|
| 1st Prize Rs.50000/- 522527 | 1st Prize Rs.50000/- 838228 |
| 2nd Prize Rs.7000/- 44740 | 2nd Prize Rs.7000/- 53149 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06558 07363 25258 29144 48284 | 04027 12621 15080 23536 27004 |
| 88742 88949 92733 96071 97240 | 48164 57606 70022 72088 84600 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0009 0856 1265 2905 3744 4561 5160 | 0975 1030 1955 2309 4959 5041 5381 |
| 7209 8049 9224 | 6336 8224 9194 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1065 5699 5822 6019 6977 7484 7517 | 2147 3074 4338 4452 4782 5935 6721 |
| 7976 8169 9766 | 7670 8741 9613 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0073 2234 3500 4757 6061 7111 9231 | 0138 0922 2998 4569 5663 7087 8836 |
| 0277 2349 3696 4893 6125 7208 9263 | 0174 1002 3083 4642 5740 7189 8979 |
| 0527 2385 3712 4915 6144 7590 9539 | 0201 1033 3177 4654 5836 7335 9002 |
| 0545 2389 3749 4953 6158 7646 9556 | 0252 1088 3209 4685 5989 7430 9136 |
| 0595 2399 3887 5012 6197 7657 9647 | 0253 1753 3294 4758 6415 7538 9248 |
| 0690 2536 3930 5024 6280 7767 9671 | 0264 1757 3399 4769 6458 7554 9294 |
| 0855 2577 4040 5040 6340 7955 9706 | 0331 1768 3467 4970 6468 7799 9424 |
| 0857 2585 4061 5176 6444 8017 9737 | 0406 1848 3530 5023 6473 7838 9581 |
| 1035 2664 4167 5221 6449 8083 9770 | 0430 1884 3577 5064 6591 7850 9716 |
| 1250 2701 4356 5250 6499 8681 9896 | 0558 2225 3598 5216 6635 7894 9942 |
| 1752 2840 4456 5334 6522 8864 | 0608 2438 3648 5239 6645 7954 |
| 1916 2968 4560 5376 6631 9077 | 0617 2592 4076 5251 6976 8051 |
| 1926 3233 4654 5483 6805 9081 | 0719 2682 4293 5324 7026 8279 |
| 1933 3356 4682 5647 6840 9092 | 0725 2689 4334 5366 7040 8337 |
| 2146 3373 4717 5896 6859 9191 | 0737 2872 4434 5439 7050 8492 |

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:15/10/22

| SWARNALAXMI SERIES Dr No:156 | DAY - LION SERIES Dr No:15 |
|---|---|
| 1st Prize Rs.50000/- 546925 | 1st Prize Rs.50000/- 389234 |
| 2nd Prize Rs.7000/- 92423 | 2nd Prize Rs.7000/- 78795 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13438 13739 24137 24815 35928 | 12797 23922 34150 34663 45205 |
| 46317 57922 68509 79711 81639 | 56291 67728 78528 89546 91562 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0454 1548 1730 3611 5550 5651 6287 | 0465 1042 3903 6674 6942 7311 8625 |
| 7594 7987 9116 | 8879 9115 9991 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1879 4666 5229 6571 6744 6943 7391 | 1747 1795 1812 2427 3094 3978 4748 |
| 7712 7963 8501 | 4756 5112 5738 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0098 1209 2821 4411 6298 7932 9138 | 0179 2014 3033 4603 6003 7387 9094 |
| 0312 1330 2862 4626 6681 8040 9188 | 0261 2027 3478 4716 6083 7484 9140 |
| 0323 1448 2935 4692 6717 8230 9420 | 0435 2164 3547 4727 6150 7536 9266 |
| 0395 1614 3042 4737 6958 8237 9488 | 0479 2179 3589 4974 6192 7560 9294 |
| 0482 1720 3149 4828 7167 8264 9499 | 0582 2185 3628 5069 6211 7587 9403 |
| 0521 1773 3439 4934 7237 8286 9582 | 0966 2244 3777 5267 6269 7712 9421 |
| 0527 1874 3551 4970 7272 8328 9787 | 1206 2477 3814 5455 6330 7795 9620 |
| 0723 1895 3597 4995 7314 8335 9834 | 1264 2507 3826 5592 6448 8065 9753 |
| 0725 1910 3681 5174 7326 8399 9955 | 1408 2511 4087 5605 6491 8161 9860 |
| 0764 1967 3740 5237 7405 8735 9968 | 1525 2729 4298 5626 6584 8403 9861 |
| 0788 2101 3909 5329 7412 8776 | 1662 2754 4387 5780 6613 8717 |
| 0942 2340 3982 5364 7533 8788 | 1672 2820 4402 5821 6646 8791 |
| 1017 2371 4148 5458 7668 8911 | 1817 2854 4413 5957 6911 8817 |
| 1039 2479 4242 5472 7741 8917 | 1863 2874 4581 5964 6923 9064 |
| 1158 2509 4267 6076 7902 9060 | 1976 2905 4583 5979 7346 9093 |

# దేశంలో లౌకికవాదం ఉందా?: ఏచూరి

≫రావాలన్నారు.సీపీఐ 24వ జాతీయ మహాసభలు విజయవాడలో జరుగుతున్నాయి.శనివారం రండవ రోజు దేశం నలుమూలల నుంచి వచ్చిన పార్టీ ప్రతినిధుల సభలో డి.రాజా మాట్లాడుతూ దేశంలో మైనార్టీలను.షెడ్యూల్ కులాలను భారతీయ జనతా పార్టీ నిర్వీర్యం చేస్తుందన్నారు. కోవిడ్ సమయంలో ప్రజలను కేంద్రం గాలికి వదిలేసిందన్నారు.పబ్లిక్ సెక్టార్‌లను పూర్తిగా ప్రైవేట్ పరమవుతున్నాయన్నారు. భారతీయ జనతా పార్టీ.ఆర్‌ఎస్‌ఎస్‌కు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ సభలకు సంఘీభావాన్ని ప్రసాదించిన సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి స్ఫూర్తిదాయక ప్రసంగం చేసారు.దేశంలో సామాజిక న్యాయం కనుమరుగైందన్నారు.భారతీయ జనతాపార్టీ వంటి హిందుత్వ శక్తులను అడ్డుకోవడం కమ్యూనిస్టులు వల్లే సాధ్యమన్నారు.దేశంలో అసలు లౌకకివాదం అమలవుతుందా ? అని ప్రశ్నించారు.దేశంలో రాజ్యాంగం నిర్వీర్యం అవుతుంది.భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం అత్యంతశక్తివంతంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నది కమ్యూనిస్టు పార్టీలేనన్నారు.రైతు హక్కుల చట్టాలను హరించేందుకు సాగిన ప్రజా ఉద్యమాల్లో కీలక పాత్ర వామపక్షపార్టీలదేనన్నారు.మోడీ అమిత్‌షాలు దేశంలో ప్రాంతీయ,వర్గ విభేదాలను రెచ్చగొట్టేదిశలో వ్యవహరిస్తున్నారన్నారు. దేశ,రాష్ట్ర రాజకీయాలకు కీలక నగరం విజయవాడని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె,నారాయణ అన్నారు.విజయవాడకు సమీపంలోనే అమరావతిని రాజధానిగా ప్రకటించారన్నారు.ప్రస్తుతం అమరావతిని అనవసర వివాదంలోకి నెట్టారన్నారు.స్వార్ధ రాజకీయాలకు రాజధాని అమరావతిని బలిచేస్తున్నారన్నారు.ఏపీలో అధికార వైకాంగ్రెస్‌పార్టీ అనుసరిస్తున్న విధానాలపైన వామపక్షాలు ఐక్యంగా బలీయమైన ఉద్యమం నిర్వహించాల్సి వుందన్నారు.సీపీఐ తరుపున అమరావతికి అండగా ఉంటామన్నారు.సిపిఐ జాతీయ నేత సురవరం సుధాకర్‌రెడ్డి,ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన సీపీఐ నాయకులు,విదేశాల నుంచి వచ్చిన కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు ఈసభలో ప్రసంగించారు. సభలో భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర గంధ్రాన్ని సీపీఐ నాయకులు డి.రాజా,సీపిఎంనాయకులు సీతారామ్ యేచూరి ఆవిష్కరించారు.

## మూడు రాజధానులకు బిజెపి వ్యతిరేకం : కేంద్రమంత్రి మురళీధరన్


**విజయవాడ,అక్టోబరు15,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్‌లో మూడు రాజధానులకు బిజెపి పార్టీ వ్యతిరేకమని కేంద్రమంత్రి మురళీధరన్ స్పష్టం చేశారు. కేవలం భూదందాలు చేయడానికి సీఎం జగన్ ప్రభుత్వ త్రీ క్యాపిటల్స్ అన్నారు.ఏ రాష్ట్రానికైన ఒక్కటే రాజధాని ఉంటుందన్నారు.విజయవాడ బిజెపి రెండు రోజులపాటు పదాధికారుల సమావేశం నిర్వహిస్తున్న నేపథ్యంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మూడు రాజధానులు విశాఖపై ప్రేమతో కాదని, విశాఖ ప్రజలను దోచుకోవడానికి అని ఆయన ఆరోపించారు.రాష్ట్ర అభివృద్ధికి బిజెపి రూ.7,500 కోట్లు కేటాయించిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీత విజయమే లక్ష్యంగా క్షేత్రస్థాయి బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. కుటుంబ పాలన నాయకత్వంలో ఏపీలో టిడిపి,వైసిపి దోచుకుతింటున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు కూడ స్టిక్కర్లను మార్చి ఏపి పథకాలుగా వైసిపి నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.

## ప్రముఖ నిర్మాత కాట్రగడ్డ మురారి కన్నుమూత

**చెన్నై:** టాలీవుడ్‌లో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ నిర్మాత కాట్రగడ్డ మురారి(78) కన్నుమూశారు. శనివారం రాత్రి చెన్నైలోని తన నివాసంలో కాట్రగడ్డ మృతి చెందారు. యువచిత్ర ఆర్ట్స్ బ్యానర్‌పై గోరింటాకుసహా పలు సినిమాలను మురారి నిర్మించారు. విజయవాడలోని మొగల్రాజపురంలో 1944, జూన్ 14న ఆయన జన్మించారు. వరంగల్, హైదరాబాద్‌ల్లో ఆయన విద్యాభ్యాసం సాగింది. ఎంబిబిఎస్‌ను మధ్యలోనే వదిలేసి మద్రాస్ వెళ్లి సినీ రంగంలోకి ప్రవేశించారు. మురారి మొదట కొన్ని సినిమాలకు సహాయ దర్శకుడిగా పని చేశారు. ఆ తర్వాత యువచిత్ర ఆర్ట్స్ అనే సంస్థను ప్రారంభించి సినిమాలు నిర్మించారు.మురారి తన సినిమాల్లో సంగీతానికి ప్రాధాన్యత ఇచ్చేవారు. ఆయన సినిమాలన్నిటికీ కెవి మహదేవన్ సంగీతం అందించారు.

# రానున్న మూడు రోజులు వర్షాలు

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** ఆంధ్రప్రదేశ్‌లో రానున్న మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ తెలిపారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం.. ఏపీ, తమిళనాడు తీరాల వెంబడి విస్తరించి ఉందని పేర్కొంది. ఈనెల 18న అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉంది. ఈ ప్రభావంతో ఈనెల 20న ఆగ్నేయ బంగాళాఖాతం పరిసరాల్లో అల్పపీడనం ఏర్పడనుంది. అదే జరిగితే పశ్చిమ వాయువ్యంగా పయనించే క్రమంలో బలపడి తీవ్ర వాయుగుండంగా మారి వాయుగుండంగా మారి ఆంధ్రప్రదేశ్ తీరం దిశగా పయనమవుతుందని వాతావరణశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో రాయలసీమతో పాటు రాష్ట్రంలోని పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఆదివారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు పల్నాడు, బాపట్ల, నంద్యాల కర్నూల్, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని అధికారుల ప్రకటించారు. మిగిలిన చోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. అదే విధంగా సోమవారం, మంగళవారాల్లో పార్వతీపురం మన్య, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరి జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్నారు. వర్షాల నేపథ్యంలో కృష్ణా, పెన్నా నదులు వరద ప్రవహించే అవకాశం ఉన్నందున నదీ పరీవాహక ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
62.95 కోట్లు
మరణాలు-65.70 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు -2421
మరణాలు - 8

**తెలంగాణలో**

తాజా కేసులు- 78
మృతులు -0

## వారం - వర్జ్యం

16-10-2022 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, శర్ చిత్త
సప్తమి పూర్తి; ఆరుద్ర రా.01-15
వర్జ్యం ఉ.08-04 ల 09-49
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వారఫలం

**మేషం:** శుభ వార్తలు వింటారు. సాహస నిర్ణయాలు అమలు చేస్తారు. గృహ ప్రాప్తి.

**వృషభం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృధా ఖర్చులుంటాయి.

**మిథునం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు. సమన్వయం పాటించండి.

**కర్కాటకం:** వ్యాపారాభివృద్ధితో అన్ని పనులు పూర్తి చేస్తారు. నూతన వాహన యోగం.

**సింహం:** అన్ని వ్యవహారాల్లో మీదే పైచేయి. మొండి బాకీలు వసూలవుతాయి.

**కన్య:** వ్యవసాయదారులకు బాగుంటుంది. కుటుంబంలో కలతలు ఉన్నాయి.

**తుల:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. కళాకారులకు సన్మాన యోగం.

**వృశ్చికం:** మొండి బాకీలు వసూలు. విద్యార్థులకు శ్రమ అధికం.

**ధనుస్సు:** శక్తి సామర్థ్యాలకు తగిన గుర్తింపు లభిస్తుంది. క్రీడాకారులకు బాగుంటుంది.

**మకరం:** చోర భయం పొంచి వుంది. ఉద్యోగులకు స్థాన చలనం/పదోన్నతి.

**కుంభం:** అదనపు ఆదాయ మార్గాలు లభిస్తాయి. ఆలోచనలు ఫలిస్తాయి.

**మీనం:** పెట్టుబడులు లాభిస్తాయి. నూతన విషయాలు తెలుసుకుంటారు. గృహ యోగం.

- పొలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



# భక్తులు పెరిగితే
## శ్రీవారి లడ్డూ ప్రసాదం కొరతే!
## - అదనపు లడ్డూల్లో కోత

**తిరుమల,అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా వేంకటరమణా గోవిందా అంటూ భక్తితో తిరుమలకు చేరుకుని ఇష్టదైవమ్ శ్రీనివాసుడి దర్శనం చేసుకున్న భక్తులు అంతే విశ్వాసంతో,పవిత్రంగా దేవుని లడ్డూప్రసాదం భావిస్తారు. తిరుమలకు వచ్చిన ప్రతి భక్తుడు ఇష్టంగా కోరినన్ని లడ్డూలను కొనుగోలుచేసి తమ వెంట తీసుకెళ్ళడానికి ఆసక్తిచూపుతుంటారు. అలాంటిది గత రెండు నెలలుగా గోవిందుని తదర్శనార్థం వస్తున్న సామాన్యభక్తుల సంఖ్య రోజువారీగా లక్షమంది వరకు ఉంది. గత మే,జూన్‌నెల నుంచి దేశవిదేశాల నుంచి కొండకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. పెరిగిన భక్తులకు అనుగుణంగా లడ్డూప్రసాదాల తయారీ జరగడం లేదు. ఇటీవల ముగిసిన వెంకన్న సాలకట్ల బ్రహ్మోత్సవాలకు బఫర్‌స్టాక్‌గా 9లక్షల వరకు లడ్డూలు తయారుచేసి నిల్వవుంచారు. ఈ లడ్డూలు కూడా భక్తులు కొనుగోలుచేశారు. సెప్టెంబర్ 27నుంచి అక్టోబర్ 5వరకు జరిగిన శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో తొమ్మిదిరోజులు 5.69లక్షలమంది భక్తులకు మూలవిరాట్టు దర్శనం చేయించగా, 24.89లక్షల లడ్డూలు విక్రయించారు. ప్రస్తుతం భక్తుల రద్దీ మరింతగా పెరిగింది. సాధారణరోజుల్లోనూ సరాసరి 90వేలమంది వరకు భక్తులు వెంకన్నను దర్శించుకుంటున్నారు. దీంతో ఒక్కో భక్తుడు కనీసం 5లడ్డూలు (50రూపాయలవి) కొనుగోలుచేసినా రోజుకు 4లక్షల లడ్డూలు వరకు అవసరం. అయితే ఇప్పుడు ఇందుకు భిన్నంగా మారింది. రోజువారీగా తిరుమలలో సరాసరి 50వేలమంది భక్తులు పెరిగితేనే ఒక్కో భక్తునికి 2నుంచి 4లడ్డూల వరకు పరిమితం చేస్తున్నారు. ఆపై భక్తులు అదనపు లడ్డూలు అడిగినా కౌంటర్లలో సిబ్బంది నిరాకరిస్తున్నారు. ఒక కుటుంబంలో నలుగురు ఐదుగురు సభ్యులు ఉంటే పరవాలేదుగానీ దంపతులు వచ్చి 10లడ్డూలు కోరినా ఇవ్వలేకపోతున్నారు. ఇందుకు భక్తుల రద్దీ పెరిగితే లడ్డూల కోత విధిస్తున్నారు. గత పదిరోజుల పరిస్థితి గమనిస్తే శనివారం సాయంత్రం వరకు 51వేలమంది భక్తులు వెంకన్నను దర్శనం చేసుకున్నారు. ప్రతి భక్తుడు కనీసం 5లడ్డూలు తీసుకున్నా 3లక్షల వరకు లడ్డూలు విక్రయాలు జరుగుతుంది. అయితే రోజువారీగా శ్రీవారి పోటులో 3.50లక్షల వరకు లడ్డూలు తయారీచేస్తున్నారు. శుక్రవారం రాత్రివరకు 69వేలమంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. గురువారం 13వతేదీ 73వేలమంది భక్తులు, 12వతేదీ 80 వేలమంది, 11న 78వేలమంది, 10వతేదీ 84వేలమంది, 9వతేదీ 81వేలమంది, 8వతేదీ 70వేలమంది భక్తులు ఇలా సరాసరి 80వేలమంది వరకు రోజువారీగా వెంకన్నను దర్శనం చేసుకున్నారు. భక్తులకు తగినన్ని లడ్డూలు ఇవ్వడంలేదు. ప్రస్తుతం ఉన్న విధానంలో వైకుంఠమ్ క్యూలైన్లలోనికి ప్రవేశించిన ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ విధానం అమలవుతోంది. ఉచిత లడ్డూ తప్ప అదనపు లడ్డూలు 50రూపాయలు ఒక్కో లడ్డుకు చెల్లించి కొనుగోలుచేయాల్సిందే. భక్తుల సంఖ్య విపరీతంగా పెరిగితే ఒక్కో భక్తునికి 4లడ్డులకే కోత విధిస్తున్నారు.

# ఎపికి అన్ని ప్రాధాన్యతా రంగాల్లో సహకారం అందిస్తాం

## బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్



సీఎం జగన్‌తో బేటీ అయిన బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనర్ గారెత్ విన్ ఓవెన్ సహబృందం

**విజయవాడ,అక్టోబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** విద్య,వైద్యరంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తోన్న కృషి,అనుసరిస్తున్న విధానాలు అద్భుతంగా ఉన్నాయని బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనర్ గారెత్ విన్ ఓవెన్ వ్యాఖ్యానించారు.రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు తాము సిద్దంగా ఉన్నామని వెల్లడించారు.సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనర్ గారెత్ విన్ ఓవెన్ కలుసుకున్నారు.ఆయనతో సమావేశమై పలు అంశాలపై సీఎం జగన్‌తో ఆయన చర్చించారు.విద్యా,వైద్యం,వ్యవసాయరంగాల్లో ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గురించి సీఎం జగన్ బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనర్ గారెత్ విన్ ఓవెన్‌కు వివరించారు.నాడు,నేడు ద్వారా విద్యా,వైద్యరంగాల్లో తీసుకుని వస్తున్న మార్పులు,సంస్కరణలను వివరించారు.కీలకంగా నైపుణ్య, విద్యా,ఉపాది.ఐటి రంగాల్లో అభ్యున్నతికి చేస్తున్న కృషిని వివరించారు.ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు,అలా ముందుకు వచ్చే వారికి తమ ప్రభుత్వం సహకరిస్తుందని వివరించారు,ఐటి రంగంలో తాము తీసుకుని వచ్చిన సంస్కరణలను వివరించారు.విద్యారంగంలో డిజిలైటేషన్,అంతర్జాల వ్యవస్థలకు సంబంధించి ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనర్ గారెత్ విన్ ఓవెన్ వ్యాఖ్యానిస్తూ యూకెలో అమలవుతున్న ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ఇక్కడ కుడా అమలు చేయాలన్న ప్రణాళిక చాలా బావుందని ప్రశంసించారు.తాము ఆ విషయంలో సహకారం అందిస్తామన్నారు.ఏపీ ప్రభుత్వానికి ఐటి రంగంలోగాని,పారిశ్రామిక పెట్టుబడులు,ఇతర రంగాల్లోను తాము సహకారం అందిస్తామని వివరించారు.ఈ సమావేశంలో బ్రిటీష్ కమిషన్ ట్రేడ్,ఇన్వెస్టిమెంట్ హెడ్ వరుణ్‌మాలి,పొలిటికల్ ఎకానమీ అడ్వైజర్ నళిని రఘురామన్,సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హైదరాబాద్-యశ్వంతపూర్‌ల మధ్య పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 15 ప్రభాతవార్త** రానున్న దీపావళి పండుగను పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే తెలుగు రాష్ట్రాల మీదుగా హైదరాబాద్-యశ్వంతపూర్-హైదరాబాద్‌ల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుంచి యశ్వంతపూర్‌కు వెళ్లే నెంబర్ 07265 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు, ఈ నెల 18, 25 తేదీల్లో ప్రతి మంగళవారాల్లో రాత్రి 9:05 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి సికింద్రాబాద్ 9:35/45, కాచిగూడ 10:10/15, ఉందానగర్ 10:45/47, షాద్‌నగర్ 11:02/04, జడ్చర్ల 11:34/35, మహబూబ్ నగర్ అర్థరాత్రి 12:03/05, వనపర్తిరోడ్ 12:35/36, గద్వాల 01:19/20, కర్నూలు 02:48/50, ద్రోణాచలం (డోఎస్), తెల్లవారుజామున 04:05/10, అనంతపురం 6:15/17, ధర్మవరం 07:18/20, హిందూపురం 8:20/22, యలహంక 10:04/05, యశ్వంతపూర్‌కు బుధవారం ఉదయం 10:50గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07266ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 19, 26 తేదీల్లో ప్రతి బుధవారంమధ్యాహ్నం 3:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, యలహంక సాయంత్రం 6:06/08, హిందూపురం 05:20/21, ధర్మవరం 6:20/25, అనంతపురం 7:05/07, ద్రోణాలచం (డోన్) రాత్రి 9:15/20, కర్నూలు 10:08/10, గద్వాల 11:39/40, వనపర్తి రోడ్ అర్థరాత్రి 12:11/12, మహబూబ్ నగర్ 12:58/1:00, జడ్చర్ల 1:20/22, షాద్‌నగర్ 02:00/01, ఉందానగర్ 02:45/ 47, కాచిగూడ 03:15/ 20, సికింద్రాబాద్ 4:15/20, హైదరాబాద్‌కు గురు వారం తెల్లవారుజామున 05:45గంటలకు చేరుకుంటుంది. తిరుపతి సికింద్రాబాద్-తిరుపతిల మధ్య మరో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు : ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతి- సికింద్రాబాద్-తిరుపతిల మధ్య కూడా ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్07481 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 16న, ఆదివారం రాత్రి 9:10 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి రేణిగుంట 09:25/27, కడప 10:58, 11:00, ఎర్రగుంట్ల 11:28/30, తాడిపత్రి అర్థరాత్రి 12:28/30, గుంతకల్లు 02:00/05, మంత్రాలయం 03:18/20, రాయచూర్ 03:48/50, తాండూరు 06:40/42, వికారాబాద్ 7:10/12, లింగంపల్లి 7:45/47, బేగంపేట 8:05/07, సికింద్రాబాద్‌కు సోమవారం ఉదయం 9:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07482 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 17న సోమవారం సాయంత్రం 6:10 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి బేగంపేట 6:30/31, లింగంప్లి 6:40/42, వికారాబాద్ 07:13/15, తాండూర్ రాత్రి 7:50/51, రాయచూర్ 10:43/44, మంత్రాలయం 11:10/11, గుంతకల్లు అర్థరాత్రి 12:40/45, తాడిపత్రి 02:15/17, ఎర్రగుంట్ల 03:10/12, కడప 3:42/44, రేణిగుంట 05:20/22తిరుపతికి మంగళవారం ఉదయం 6:40 గంటలకు చేరుకుంటుంది.

# హఠాత్తు నిర్ణయంతో భక్తుల అసంతృప్తి
## గంటల్లోనే నిర్ణయం మార్పు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 15 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో రోజుకొక నిర్ణయంతో భక్తులు తీవ్ర అసంతృప్తికి గురౌతున్నారు. దేవస్థానం తీసుకునే నిర్ణయం ముందుగా ప్రకటించకుండా హఠాత్తుగా నిర్ణయాలు అమలు చేయటంతో భక్తులు తీవ్ర సమస్యలకు గురౌతున్నారు.ఈ నేపథ్యంలో శనివారం ఉదయం హఠాత్తుగా ' అంతరాలయ దర్శనానికి' కేవలం పంచెలు ధరించిన వారినే అనుమతిస్తామనటంతో ఆలయానికి వచ్చిన భక్తులు గందరగోళానికి గురయ్యారు.ఈ నేపథ్యంలో శనివారం దర్శనానికి వచ్చిన ఓ మాజీ ధర్మకర్తల సభ్యుడు దేవస్థానం అధికారుల నిర్ణయాలపై సిబ్బందితో ఘర్షణ పడ్డారు.రాత్రికి రాత్రే నిర్ణయం ఉదయం అమలు చేయటం వల్ల భక్తులు ఇబ్బందులకు గురౌతున్నారని నిలదీసారు.ఏదేనా నిర్ణయం తీసుకునే ముందు ధర్మకర్తల మండలిలో చర్చించారు. ధర్మకర్తల మండలి దృష్టికి అధికారులు తెచ్చారు. సాధ్యాసాధ్యాలను పరిగణలోకి తీసుకున్నారా? తాము తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలకు మీడియా ద్వారా భక్తులకు ముందుగా తెలిపారా? అని నిలదీసినట్లు సమాచారం.

హఠాత్తు నిర్ణయం:గంటల్లోనే ఉపసంహారణం: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం ఉదయం హఠాత్తుగా అంతరాలయానికి' పంచెలు ధరించిన' వారినే అనుమతించాలని అధికారులు ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను సిబ్బంది తూచ తప్పక ఆచరించారు. ఎవ్వరిని అంతరాలయంలోనికి అనుమతించలేదు. అయితే



ఓ కీలక నిర్ణయం తీసుకున్నపుడు అధికారులు కనీసం మీడియాకు అయినా చెప్పకనే అమలు చేసే సంప్రదాయం శ్రీకాళహస్తీశ్వరాలయంలో చోటు చేసుకుంది. ఇలాంటి నిర్ణయం కాణిపాకంలో తీసుకున్న ఇఓ ఇంటి ముఖం పట్టారు. అంతరాలయంలోనికి 'విఐపిల'సుమాత్రమే అనుమతిస్తారు. వారిని బోర్డు సభ్యులు వారి అనుచరులు, దళారులు మాత్రమే తీసుకెళతారు.ఇక ప్రోటోకాల్ అధికారులు ఇక్కడ దర్శనానికి వస్తారు. అలాంటి వారికి ఈ నిబంధన ప్రతిబంధకంగా మారింది.ఇక్కడి ఆలయంలో పూర్వ కాలం నుంచి అభిషేకాల్లో పాల్గొనే భక్తులు తప్పని సరిగా పంచెధరించాలని నిర్ణయించారు.ఈ మేరకు ఏ విఐపి వచ్చినా ఆలయంలోనికి ప్రవేశించే ముందే అభిషేకం అయితే ఇలా పాల్గొనాలని సూచిస్తారు. ఇక తమిళనాడులోని ఆలయాల్లో ఈ నిబంధన అమలులో ఉంది. కానీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంస్కరణలను చేపట్టడం అభినందనీయమే. అయితే ఆ నిర్ణయాన్ని ముందుగానే ప్రకటించి భక్తులకు తెలియజేసి ఆచరిస్తే మంచిదే.కానీ ఎవ్వరికి తెలియజేయక రాత్రికి రాత్రి నిర్ణయం తీసుకొని ఉదయం అమలు చేయటంతో విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరుని భక్తి భావంతో దర్శించుకోవటానికి వచ్చే భక్తులకు నిబంధనలు విధించటం అభినందనీయమే. అయితే ఇక్కడ పని చేసే ఉద్యోగులకు డ్రెస్ కోడ్ వర్తించదా? అమలుకు సంబంధించి అధికారులు ఎందుకు పెదవి విప్పటం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ ఎవరు దేవస్థానం ఉద్యోగో? ఎవరు దళారినో? ఎవ్వరికి అంతుపట్టడం లేదు. శనివారం ఆలయంలో అంతరాలయంలోనికి పంచెలతో ప్రవేశం గంటల్లోనే అధికారులు విరమించుకున్నారు. మరి ఇలాంటి వివాదాస్పద నిర్ణయాలు ఎందుకు తీసుకుంటారో అని చర్చించుకుంటున్నారు.

# ఇపిడిసిఎల్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్‌గా ఎవివి సూర్యప్రతాప్

**విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబర్ 15, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ప్రాజెక్ట్స్ డైరెక్టర్‌గా ఏవివి సూర్యప్రతాప్‌ను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ఇంధనశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఏవివి సూర్యప్రతాప్ ఏపిఈపీడిసిఎల్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి రెండేళ్ళపాటు ఈ పదవిలో కొనసాగుతారు. సూర్యప్రతాప్ ప్రస్తుతం ఈపిడిసిఎల్ హెచ్‌ఆర్‌డి సిజిఎంగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సిఎండి కె.సంతోషరావును మర్యాదపూర్వకంగా కలిశారు. డైరెక్టర్‌గా నియమితులైన సూర్యప్రతాప్‌కు సంస్థ డైరెక్టర్లు బి.రమేష్‌ప్రసాద్, డి.చంద్రం, సిజిఎంలు, ఇతర అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.



ఎసిబి అధికారులు రిమాండుకు పంపిన సిఐ,ఎస్ఐలు

# సిఐ,ఎస్ఐలను అరెస్ట్ చేసిన ఎసిబి అధికారులు

**- రిమాండుకు తరలింపు**

**- కృష్ణాజిల్లా పమిడిముక్కల సిఐ , తోట్లవల్లూరు ఎస్ఐలపై లంచం తీసుకున్నట్లు అభియోగాలు**

**విజయవాడ క్రైం, అక్టోబరు 15,ప్రభాతవార్త:** కృష్ణాజిల్లా పమిడిముక్కల సిఐ ముక్తేశ్వరరావు,తోట్లవల్లూరు ఎస్ఐ అర్జున్‌లను ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు. ఓ హత్య కేసుకు సంబంధించి సిఐ,ఎస్ఐలపై ఆరోపణలు రావడంతో జిల్లా ఎస్పి జాషువా విచారణ జరిపించారు. ఆరోపణలు రుజువుకావడంతో వీరిద్దరిని వీఆర్‌కు పిలిపించారు. ఒక హత్య కేసుకు సంబంధించిన నిందితుడు వేరే హత్య కేసుకు సంబంధించి సిఐ ముక్తేశ్వరరావుకు,ఎస్ఐ అర్జున్‌కు లక్షల్లో లంచం ఇచ్చానని తన వాంగ్మూలంలో పేర్కొనడంతో జిల్లా పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. దాంతో సమాచారాన్ని ఎసిబి అధికారులకు చేరవేశారు. విచారణ అనంతరం వీరిద్దరూ లంచం తీసుకున్నట్లుగా నేరం రుజువుకావడంతో ఎసిబి అధికారులు వీరిని ఎసిబి కోర్టులో హాజరుపర్చారు. అనంతరం ఎసిబి న్యాయమూర్తి ఆదేశాల మేరకు వీరిద్దరిని రిమాండుకు తరలించారు.





# తిరుమలలో బంగారుతాపడం పనులు మొదలెట్టేదెన్నడో

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాక్షాత్తు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల ఆలయంలోపల ఆనందనిలయంలోని గోపురం, బంగారువాకిలితోబాటు ఆలయ మహద్వారం బంగారు తాపడం చేయాల్సిన పనులు ఎప్పుడు మొదలవుతాయోనని టిటిడి వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ పనులు ఇటీవల ముగిసిన సాలకట్ల బ్రహ్మోత్సవాల లోపు చేపట్టాలని మూడునెలల క్రిందటే నిర్ణయించారు. అయితే అందుకు సంబంధించి కనీసం ఊసేలేదు. దీనికితోడు మూడునెలల క్రిందట జరిగిన పాలకమండలి సమావేశంలోనూ తిరుమలలో శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న బేడి ఆంజనేయస్వామి మూలవిరాట్టుకు బంగారుతాపడం చేయాలని చర్చించారు. ఇందుకు అవసరమైన నిధులు విడుదల పై కూడా పాలకమండలి ఆమోదించింది. అయితే ఈ రెండు పనులు ఇప్పటికీ తిరుమలలో మొదలుకాలేదు. ఓ వైపు రోజురోజుకూ రెట్టింపవుతున్న వెంకన్న భక్తులు,మరోవైపు అటు ఇష్టదైవం ఏడుకొండలవాడిని ఆ తరువాత బేడి ఆంజనేయస్వామినికి దర్శించుకునే వారి సంఖ్య పెరిగింది. సహజంగానే ఈ పాటికి ఈ బంగారూతాపడం పనులు మొదలు కావలసి ఉంది.అయితే ఎందుకు జాప్యం జరుగుతున్నాయనేది టిటిడి ఆలయ వర్గాలు కూడా నోరుమెదపడంలేదు. శ్రీవారి ఆలయంలో మహద్వారం నుంచి బంగారువాకిలి, గోపురం బంగారుతాపడం చేయాలని గత మార్చిలోనే టిటిడి పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఈ పనులు వైఖానస ఆగమోక్తంగానే చేపడతామని కూడా ప్రకటించారు. తిరుమలలో ప్రధానమైన శ్రీవారి ఆలయం మహద్వారం ప్రవేశం నుంచి వెండివాకిలి, బంగారువాకిలి, ఆలయ గోపురాలు ముఖ్యమైనవి, ఇందులో మహద్వారం గడపలకు, తలుపులు ఎప్పుడో కొన్ని దశాబ్దాల క్రిందట బంగారుతాపడం చేశారు. కొన్నేళ్ళ క్రిందట తాపడం పనులు చేయడంతోఇప్పుడు ఇవి చూడటానికి కొంత పేలవంగా కనిపిస్తున్నాయి. అలాగే మూలవిరాట్టు శ్రీవారు కొలువైఉన్న బంగారువాకిలిని కూడా స్వర్ణమయం చేయాలని సంకల్పించారు. కానీ ఈ పనులు ఇప్పటికీ మొదలుకాలేదు. ఈ దశలో తిరుమలకొండపై వెలసిన బేడిఆంజనేయస్వామి మూలవిరాట్టుకు బంగారుతాపడం చేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం గత జులైలో నిర్ణయించింది. ఇందుకు అవసరమైన సుమారు 18.75లక్షలు రూపాయలు నిధులను మంజూరుచేయడానికి పాలకమండలి ఆమోదించింది. ఈ పనులు వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలయ్యేనాటికి పూర్తిచేయాలని భావించినా అవి ఆచరణలోకి రాలేదు. ప్రస్తుతం బేడిఆంజనేయస్వామి మూలవిరాట్టుకు రాగితోతయారుచేయబడిన కవచాలును అమర్చిఉన్నారు. వీటిపై బంగారుతాపడం చేయాలని భక్తుల కోరిక మేరకు టిటిడి ఈ తాపడం పనులు చేసేందుకు సిద్దమైంది.తిరుమలలో ఏదేని శుభకార్యాలు, పట్టువస్త్రాలు సమర్పణ, మఠాధిపతులు, పీఠాధిపతులుకు తొలుత స్వాగతం పలికేముందు, బ్రహ్మోత్సవాల్లో గొడుగులు వంటి వాటిని తొలుత బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దకు తీసుకువచ్చి ఇక్కడ ఉంచి ప్రత్యేక పూజలు చేయడం సంప్రదాయం. దీంతో బేడి ఆంజనేయస్వామికి మరింత విశిష్టత సంతరించుకుంది. ఈ పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయనేది తెలియడంలేదు.

# వారాంతంలో భారీగా పెరిగిన భక్తులు
## సర్వ దర్శనానికి 24 గంటలు

**తిరుమల,అక్టోబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** పెరటాసి మాసం నాల్గవశనివారం...వారాంతం శని,ఆదివారాలు కలసి రావడంతో ఉదయానికి తిరుమ ల భక్తజనసంద్రంగా మారింది. వెంకన్న దర్శనానికి శనివారం ఉదయానికి భక్తులు భారీగా చేరారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల మూడుకిలోమీటర్లు క్యూలైన్లలో బారులుతీరారు. స్వామివారి సర్వదర్శనానికి ఉదయం 7గంటలకు 18గంటలు సమయం పడుతుండగా సాయంత్రానికి మరింతగా భక్తులు పెరిగారు. 24గంటలు పైగానే సర్వదర్శనానికి భక్తులు నిరీక్షిస్తున్నారు. శనివారం సాయంత్రం 5గంటలకు 52వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా స్టేడియం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి : డిసిపి విశాల్ గున్ని



**విజయవాడ క్రైం, అక్టోబరు 15,ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 21న ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేయంలో జరుగబోతున్న పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా స్టేడియం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని డిసిపి విశాల్ గున్ని అ ధికారులను ఆదేశించారు.శనివారం ఆయన ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వివిఐపిలు,విఐపిలు స్టేడియంకు వస్తారని పేర్కొన్నారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి అడ్మిన్ డిసిపి పి.వెంకటరత్నం,సెంట్రల్ ఏసిపి ఖాదర్ భాషా,సిఎస్‌డబ్ల్యూ ఏసిపి విఎస్ వాసన్,హెడ్ క్వార్టర్ ఏసిపి చెంచిరెడ్డి,ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# అంతరిక్ష పరిశోధనలతోనే వివిధ రంగాల అభివృద్ధి : షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్



షార్‌లో ఎన్‌సీసీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న డైరెక్టర్ రాజరాజన్, బ్రహ్మ ప్రకాష్ హాలులో హాజరైన ఎన్‌సీసీ విద్యార్థులు

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 15 ప్రభాతవార్త** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అంతరిక్ష పరిశోధనలు అన్ని రంగాల అభివృద్ధికి కారణమవుతున్నాయని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. శనివారం ఆయన శ్రీహరికోటలోని బ్రహ్మప్రకాష్ హాలులో ఎన్‌సీసీ విద్యార్థుల బృందాన్ని ఉద్దేశించి మాట్లాడారు. బెంగళూరు, గోవా ప్రాంతాల నుంచి 367 మంది ఎన్‌సీసీ విద్యార్థులు శనివారం శ్రీహరికోటను చేరుకొని ఇక్కడ వివిధ ప్రదేశాల్లో పర్యటించారు. అనంతరం షార్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ, దేశ వ్యాప్తంగా జరుగుతున్న అంతరిక్ష ప్రయోగాల గురించి వివరించారు. అందులో శ్రీహరికోటలోని సతీష్‌థవన్ స్పేస్ సెంటర్‌కు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. ఇక్కడ జరుగుతున్న పరిశోధనల గురించి ఆయన స్పష్టంగా చెప్పారు. ఎంఎస్‌ఏ గ్రూప్ డైరెక్టర్ గోపీకృష్ణ, సీనియర్ శాస్త్రవేత్తలు, షార్ అధికారులు పాల్గొన్నారు. ఈ ఎన్‌సీసీ బృందం షార్‌లోని ప్రయోగ వేదికలు, పరిశోధన కేంద్రాలు, మిషన్ కంట్రోల్ సెంటర్, స్పేస్ మ్యూజియంలను సందర్శించి తమ పర్యటన ఎంతో సంతృప్తి కలిగించిందని కొనియాడారు.

# చైల్డ్‌ఫోర్న్‌పై ఎపి సిఐడి చర్యలు

సోషల్ మీడియాలో పిల్లల అశ్లీల చిత్రాలపై ఏపీ సిఐడీ చర్యలు తీసుకుంది. ఫేస్‌బుక్,యూట్యూబ్,జీ మెయిల్ ద్వారా అప్‌లోడ్ చేస్తున్నట్లు సిఐడి గుర్తించింది. ఒక కేసులో 12 మంది నిందితులుండగా వారిలో ముగ్గురు మహిళలున్నారు. అశ్లీల చిత్రాలు అప్‌లోడ్ చేసిన వారు విజయవాడకు చెందిన వ్యక్తులుగా గుర్తించారు. ఏపీ సిఐడీ పంపిన సమాచారం మేరకు విజయవాడ సైబర్ క్రైం పోలీసులు రంగంలోకి దిగారు. ముగ్గురు మహిళలు సహా 12 మందిపై కేసు నమోదు చేశారు. 67బి,ఐటీఏ 2000,2008 సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు.

# శివయ్య సేవలో రష్యా వాసులు పూజలు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు దేశ నలుమూలల నుంచే కాకుండా ప్రపంచదేశాల నుంచి భక్తులు వస్తున్నారు. విదేశాల నుంచి వచ్చే భక్తులు భక్తి శ్రద్దలతో ఇక్కడ రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్నారు.ఈ నేపథ్యంలో శనివారం రష్యాకు సంబంధించిన 25 మంది భక్తులు వచ్చారు. వారు ఇక్కడి ఆలయంలోని శిల్పకళను చూసి నివ్వెర బోయారు.ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంలో ఇక్కడ రాహుకేతుదోష నివారణ పూజలను చూసి తాము కూడా చేయించుకోవాలని దీని మహిమ ఏమిటన్నది అడిగి తెలుసుకున్నారు. ఈ పూజలకు సంబంధించిన సమాచారాన్ని తీసుకున్న వారు పూజలు చేయించుకోవాలని కోరారు.దాంతో అధికారులు వారికి ఏర్పాట్లు చేసారు. పూజలు చేయించుకున్న వాంరిలో ఆంద్రివ్ కాన్‌స్టాయిన్ దంపతులు పాల్గొన్నారు.

ప్రస్తుత ఖరీఫ్ (వానాకాలం సాగు) సీజను ఆశ నిరాశల మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఖరీఫ్‌సాగు సీజను ముగియగా, దానికి సంబంధించి దిగుబడి అయిన వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా కొన్ని చోట్ల అతి భారీవర్షాలు, మరికొన్ని చోట్ల కరవు పరిస్థితుల నేపథ్యంలో ఈ ఖరీఫ్ సీజను రైతులకు పెద్ద సవాల్‌గా నిలుస్తోంది. ఈ సీజనులో ఆహారధన్యాలఉత్పత్తి తగ్గే ప్రమాదం ఏర్పడింది. సాగు విస్తీర్ణంతగ్గగా, దీనికి తగినట్లుగా కొన్నిరాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలతో వివిధ పంటలు దెబ్బతిన్నాయి. వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న తదితర పంటలు నీటి పాలయ్యాయి. ఇక వాతావరణ మార్పుల కారణంగా వివిధ పంటలపై పురుగులు దాడి చేస్తున్నాయి. తెగుళ్ల బారినపడి లక్షలాది రూపాయలు ఖర్చుచేసి ఎన్ని మందులు వాడినా ఫలితం కనిపించక పంట దెబ్బతింటోంది. దీంతో రైతులు మరింత అప్పుల పాలుకావాల్సి వచ్చింది. కాగా తుఫాన్లు, వరదలు, అకాల వర్షాలు, వడగళ్ల వానలు, సహజంగా జరిగే అగ్ని ప్రమాదాలు, తెగుళ్ల వంటి వాటి వల్ల జరిగే పంట నష్టాలకు బీమా రైతులకు తోడ్పాటునిస్తుంది. అయితే రెండేళ్లుగా బీమా పథకాన్ని అమలు చేసేందుకు తెలంగాణ వ్యవసాయ శాఖ ఆసక్తి చూపలేదు. ఆంధ్రప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, గుజరాత్, జార్ఖండ్ తదితర కొన్ని రాష్ట్రా లు కేంద్ర బీమా పతకంస్థానంలో తమ సొంత పథకాలను ప్రారంభించి అమలు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు కేవలం ఒక్క రూపాయి ప్రీమియంతోనే పంటల బీమాను అమలు చేస్తోంది. కానీ తెలంగాణలో మాత్రం కేంద్ర బీమా పథకాన్ని అమలు చేయకుండా, సొంత బీమా పథకాన్ని తీసుకురాకపోవడంతో పంటలు దెబ్బతిన్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఇటువంటి కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న అన్నదాతలకు మిగిలిన పంటలకు ఏ మేరకు మద్దతు ధర వస్తుందనేది కలవరానికి గురి చేస్తోంది.

# ఆశ నిరాశల మధ్య ఖరీఫ్

**సిహెచ్ వి వి రఘుబాబు**

ఈ ఖరీఫ్ సీజనులో వరి తదితర ఆహార ధాన్యాలను ఎక్కువగా పండించే రాష్ట్రాల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా 2022-23 ఖరీఫ్ సీజనుకు దేశవ్యాప్తంగా మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి 149.92 మిలియన్ టన్నులకు తగ్గనుంది. ఆహార ధాన్యాల్లో ప్రధానమైన వరిసాగు విస్తీర్ణం దేశంలో 6శాతం తగ్గింది. ఫలితంగా బియ్యం ఉత్పత్తి 104.99 మిలియన్ టన్నులకు పడిపోయే అవకాశం ఉంది. గత ఏడాది ఇదే ఖరీఫ్ సీజనులో 111.76 మిలియన్ టన్నులుగా ఉంది. జార్ఖండ్‌లో ఈ ఖరీఫ్ సీజనులో 23.42 లక్షల ఎకరాలలో వరిసాగు తగ్గింది. మధ్యప్రదేశ్‌లో 15.80 లక్షల ఎకరాలు, పశ్చిమబెంగాల్‌లో 9.12 లక్షల ఎకరాలు, ఉత్తరప్రదేశ్‌లో 6.20 లక్షల ఎకరాలు, బీహార్‌లో 4.92 లక్షల ఎకరాల్లో వరి సాగు తగ్గింది. అయితే ఇదే సమయంలో తెలంగాణలో వరి సాగు 154 శాతం మేర సాగు కావడం విశేషం. ఇక్కడ వరి సాధారణ విస్తీర్ణం42.04 లక్షల ఎకరాలు కాగా, 64.55 లక్షల ఎకరాల్లో సాగైంది. ఇది గత ఏడాది కంటే 2 లక్షల ఎకరాల కంటే ఎక్కువ. ఆంధ్రప్రదేశ్‌లో 36 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. దేశ వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో పప్పు ధాన్యాల ఉత్పత్తి గత ఏడాది స్థాయి అయిన 8.37 మిలియన్ టన్నులకు చేరుకుంది. కందిపప్పు, మినపప్పు ఉత్పత్తి స్వల్ప తగ్గుదల ఉంది. తృణ ధాన్యాల ఉత్పత్తి ఈ ఖరీఫ్ సీజనులో 35.91 మిలియన్ టన్నుల నుండి 36.56 మిలియన్ టన్నులకు చేరుకునే వీలుంది. ఈ కాలంలో మొక్కజొన్న ఉత్పత్తి 22.63 మిలియన్ టన్నుల నుండి రికార్డు స్థాయిలో 23.10 మిలియన్ టన్నులకు చేరుకుంది. ఇక ప్రధాన వాణిజ్య పంట పత్తి సాగు అయితే రికార్డు స్థాయిలో నమోదైంది. ప్రస్తుత 2022-23 సంవత్సరంలో పత్తి ఉత్పత్తి 34.19 మిలియన్ బేళ్లకు పెరుగుతుందని అంచనా. ఇది గత సంవత్సరం 31.20 మిలియన్ బేళ్లుగా ఉంది. అలాగే చెరుకు ఉత్పత్తి ఈ కాలంలో 431.8 మిలియన్ టన్నుల నుండి రికార్డు స్థాయిలో 465.05మిలియన్ టన్నులకు చేరుకోనుంది. తెలంగాణలో ఈ వానాకాలం సీజనులో అన్ని పంటలూ కలిపి 1.36 కోట్ల ఎకరాలు సాగయ్యాయి. ఇది గత ఏడాది కంటే 6 లక్షల ఎకరాలు ఎక్కువ. ఇందులో ఆహార ధాన్యాలు 77.78 లక్షల ఎకరాల్లో సాగు కాగా, వీటిలో ప్రధానంగా వరి రికార్డు స్థాయిలో 64.54 లక్షల ఎకరాల్లో వేశారు. కందులు, పెసర్లు, మినుములు వంటి పప్పు ధాన్యాలు 6.59 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 6.21 లక్షల ఎకరాలు, పత్తి 50 లక్షల ఎకరాలు, సోయాబీన్ 4.33 లక్షల ఎకరాల్లో సాగయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సీజనులో 1.15 కోట్ల ఎకరాల్లో వివిధ పంటల



సాగయ్యాయి. వీటిలో ఆహార ధాన్యాలు 47.50లక్షల ఎకరాలు కాగా, ఇందులో వరి ఒక్కటే 36 లక్షల ఎకరాల్లో సాగైంది. అలాగే పత్తి 15.62 లక్షల ఎకరాలు, వేరుశెనగ 12.67 లక్షల ఎకరాలు, కంది 5.87 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. కాగా అతి భారీవర్షాలు, వరదల కారణంగా తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 14 లక్షల ఎకరాల్లో పత్తి, వరి, సోయా, మిర్చి, మొక్కజొన్న తదితర పంటలుదెబ్బతిన్నాయి. మరో 2.5 లక్షల ఎకరాల్లో పంటలపై ఇసుక, బురద మేటలు వేశాయి. విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు నీటిలో నానిపోయాయి. మొలక దశలో ఉన్న సమయంలో కుండపోత వర్షాలతో పత్తి పంటలో వరద నీరు నిలిచిపోయింది. పత్తి, సోయా, మొక్కజొన్నా వంటి పైర్లు చిన్న మొక్కల దశలో ఎక్కువ రోజులు నీటిలో మునిగి ఉన్న కారణంగా అధిక తేమను తట్టుకోలేక అవి చనిపోయాయి. మొక్కజొన్న మొలక దశ నుండి మొకాళ్ల ఎత్తు దశలో ఉండగా ముంపు నీటిని తట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. చేలల్లో నీరు చేరడంతో పెసర, కంది తదితర ఆరుతడి పంటలు మురిగి పోయాయి. ఈవిధంగా వర్షాలతో దెబ్బతిన్న పంటల విలువ సుమారు 1.200 కోట్ల రూపాయల వరకూ ఉంటుందని అంచనా. దీనికి తగినట్లుగా పంటల మద్దతు ధరలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని రైతులకు గిట్టుబాటయ్యే పరిస్థితి లేకుండా పోయింది. పంటల సాగు నిమిత్తం రైతులు పెడుతున్న పెట్టుబడి వ్యయానికి, మద్దతు ధరలకు ఎక్కడా పొంతన కుదరడం లేదు. డీజిల్, ఎరువుల ధరలు కారణంగా ఒక్క ఏడాదిలోనే రైతుల పెట్టుబడి వ్యయం దాదాపు 30 శాతం పెరిగింది. కానీ పెంచిన మద్దతు ధరకేవలం 6 శాతం లోపే ఉన్నాయి. పంటల సాగు నిమిత్తం అయ్యే ఖర్చులను లెక్కలోకి తీసుకోకుండా మద్దతు ధరలను నిర్ణయిస్తుండడంతో అన్నదాతలు దగాకు గురవుతున్నారు. వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకునే వ్యాపారులు తాము కొనుగోలు చేసిన దానిపై రవాణా, శ్రమ, లాభం వంటి వాటిని పరిగణలోకి తీసుకుని వాటికి ధరలను నిర్ణయిస్తూ లాభాలను ఆర్జిస్తుండగా, వాటిని పండించితే రైతులకు మాత్రం మద్దతు ధరలు నిర్ణయించుకునే అధికారం లేకపోవడంతో వారికి కనీసం పెట్టుబడివచ్చే పరిస్థితి లేకుండాపోయింది. వరి మద్దతు ధర గత ఏడాది కంటే పెరిగింది క్వింటాలుకు కేవలం రూ.100 మాత్రమే. గత ఏడాది రూ.1,940 ఉండగా, ఇప్పుడు రూ.2,040 మద్దతు ధరగా ఉంది. మద్దతు ధర ప్రకటించిన వాటిల్లో గరిష్టంగా నువ్వులకు రూ.523 పెంచగా, కనిష్టంగా మొక్కజొన్నకు రూ.92 పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తుల వ్యయం, ధరల కమిషన్ (సిఎసిపి) ప్రతీ ఏటా పంటలకు మద్దతు ధర ఎంత ఉండాలో నివేదికను ఇస్తుంది. ఇది అసమగ్రమే అయినా దీన్ని సైతం కేంద్రం పరిగణనలోకి తీసుకోవడం లేదు. 2022 నివేదికలో క్వింటా వరిధాన్యం పండించడానికి రైతుకు అయ్యే సమగ్ర ఖర్చుకు అదనంగా 50శాతం మేర మద్దతు ధరను ప్రకటించాలని స్పష్టం చేసింది. అయితే దీన్ని పట్టించుకోకుండా కేవలం ఉత్పాదకాలకు పెట్టే ఖర్చు, దానికి రైతు కుటుంబ శ్రమను మాత్రమే పరిగణలోకి తీసుకుని మద్దతు ధరను నిర్ణయించింది. క్వింటా సాధారణ రకం వరిధాన్యాన్ని ఉత్పత్తి చేయడానికి రైతుచేసే సమగ్ర వ్యయం రూ.1,805గా పేర్కొనగా, దానికి 50 శాతం కలిపి మద్దతు ధరను నిర్ధారిస్తే క్వింటా వరి ధాన్యం మద్దతు ధర రూ.2,707.50 అవుతుంది. కానీ ఉత్పాదకాలకు పెట్టే ఖర్చు, రైతు కుటుంబ శ్రమను కలిపి రూ.1,360లనే ప్రామాణికంగా తీసుకుని క్వింటా వరికి రూ.2,040 నిర్ణయించడంతో క్వింటాలుకు 667.50 రూపాయల మేర కోత పడుతోంది. ఎకరా నికి 20 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తే రైతుకు రూ.13,350 నష్టం వస్తుంది. ఈ విధంగా ఈ ఖరీఫ్ సీజనులో ఆంధ్రప్రదేశ్‌లో వరి రైతులకు కలిగే నష్టం సుమారు రూ.5 వేలకోట్లు, తెలంగాణలో రూ.9,100 కోట్లు ఉంటుందని అంచనా. ఒక్క సోయా బీన్ మినహా మిగిలిన అన్ని పంటలదీ ఇదే పరిస్థితిగా ఉంది. పెసరలు క్వింటా సాగుకు రూ.10,217 వ్యయం అవుతుంటే మద్దతు ధర మాత్రం రూ.7,755 ఉంది. గత ఏడాదితో పోలిస్తే పెసరకు మద్దతు ధర 6.5 శాతమే పెరిగింది. అలాగే కంది క్వింటా సాగుకు రూ.12,016 ఖర్చవుతుండగా, మద్దతు ధర రూ.6,600, వేరుశెనగకు రూ.6,615 రూపాయలు వ్యయం చేస్తుండగా, 5.4 శాతం రూ.5,850, జొన్నకు రూ.12,595 ఖర్చవుతుండగా, 8.4 శాతం రూ. 2,970, పత్తికి రూ.6,500 వ్యయం చేస్తుండగా, 6.1 శాతంగా రూ.6,080, మొక్కజొన్న పంటకు రూ.2,258 పెట్టుబడి పెడుతుండగా, 4.9 శాతంగా రూ.1,962 మద్దతు ధరలు ఉన్నాయి. అయితే సోయాబీన్ సాగుకు మాత్రం ప్రాధాన్యత నిచ్చింది. సోయాబీన్‌కు రూ.3,664 ఖర్చు చేస్తుండగా, 8.8 శాతం మేర మద్దతు ధరను రూ.4,300 ఉంది. ఈవిధంగా అత్యధికంగా సాగు చేసే పంటలకు నామమాత్రంగానే మద్దతు ధర ఉండటంతో ఈ ఖరీఫ్ రైతులకు ఎంత వరకూ కలిసొస్తుందనేది అనుమానమే అవుతోంది. ●

---

మహారాష్ట్ర

# పిల్లిపోరు, పిల్లిపోరు..

**ఎ.వి.వి ప్రసాద్**

ఉద్ధవ్ థాకరే, ఏక్‌నాథ్ షిండేల మధ్య నలుగుతున్న శివసేన పార్టీని తాజాగా వచ్చిన ఉప ఎన్నికలు కొత్త మలుపు తిప్పాయి. పార్టీ నాదంటే నాదని వారిద్దరు తన్నుకొంటున్న దశలో ఉపఎన్నిక రావడంతో, ఎవరు ఏ పేరుతో పోటీకి దిగాలనేసంశయం ఏర్పడింది. మా నాన్న స్థాపించిన పార్టీ గనుక నాకే చెందాలంటూ ఉద్ధవ్ హైకోర్టుకు వెళ్లారు. వారసత్వంగాపార్టీ తనకే చెందాలన్నది ఆయన డిమాండ్. అయితే మెజారిటీ శివసైనికులు తనతో ఉన్నందున పార్టీపై హక్కు తనకే ఉన్నదని షిండే పోరాటం. ఇద్దరూ కోర్టులో తేల్చుకుందామనుకుంటుండగా ఉపఎన్నిక రావడంతో పిల్లిపోరు, పిల్లిపోరు పిట్ట తీర్చిందన్నట్లుగా ఎన్నికల కమిషన్ వారిద్దరికి కొత్తపేర్లు, కొత్త గుర్తులు కేటాయించడంతో కథ కొత్త మలుపు తిరిగింది. వారిద్దరిలో ఎవరు శివసేనాధిపతులన్నది ఇక ఓటర్లు తేల్చవలసి ఉంది. అసలు శివసేన పేరుగాని, ఆ పార్టీ ఎన్నికల గుర్తు అయిన విల్లంబులను పక్కన పెట్టి ఆ రెండు వర్గాలకు కొత్త పేర్లను, కొత్త ఎన్నికల గుర్తులను ఇసి కేటాయించడంతో వారిప్పుడు కొత్తగా ఓటర్ల వద్దకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది. కొన్ని దశాబ్దాల క్రితం బాల్‌థాకరే 1966లో శివసేన పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత మహారాష్ట్రలోనే గాక, జాతీయంగా కూడా ఆ పార్టీ పలురికార్డులనే సృష్టించింది. పార్టీ స్థాపకుడుగా బాల్‌థాకరే చక్రం తిప్పినా, ముఖ్యమంత్రి పదవి కోసం ఆయన ఏనాడూ అర్రులు చాచలేదు. అయితే ఆయన మరణాంతరం పార్టీకి అధ్యక్షుడైన ఉద్ధవ్ ముఖ్యమంత్రి పదవికూడాస్వీకరించడంతో పార్టీలో క్రమంగా పెరిగిన వ్యతిరేకత చివరికి ముక్కలయ్యే పరిస్థితి తెచ్చిపెట్టింది. ఇప్పుడు అదికూడాదాటి, పార్టీపేరును కూడా ఎవరూ ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడడంతో వారిద్దరికి ఈ ఉపఎన్నికల నుంచే కొత్త చిక్కులు మొదలయ్యాయనిపిస్తుంది. మరో రెండు వారాలలో జరిగే అంధేరీ నియోజక వర్గం ఉపఎన్నిక, తర్వాత జరిగే ముంబయి కార్పొరే షన్‌ఎన్నికలే ఇప్పుడు ఉద్ధవ్, షిండే వర్గాలకు అసలైన పరీక్షలు. పార్టీ పేరు, విల్లంబుల గుర్తు తనకే వస్తాయని భావించిన ఉద్ధవ్ తొలుత ఆ విధంగానే ప్రచారబరిలోకి దిగారు. తాను అధికారంలో ఉన్న కారణంగా ఓటర్లు తనవెంటే ఉంటారని భావించిన షిండే ఇసి కూడా తనకేమద్దతు ఇస్తుందని భావించారు. అయితే రెండు వర్గాలను సమదూరంపెట్టి ఇసి చాలా తెలివైన నిర్ణయమేతీసుకొంది. నాలుగు నెలల క్రితం ఏక్‌నాథ్‌షిండే తిరుగుబాటులో శివసేనరెండుగా చీలిపోయింది. శివసేన, బిజెపి మధ్య పెరిగిన వైష మ్యాలు గతంలోనే ఆ రెండు పార్టీల మధ్య పొత్తును విచ్ఛిన్నం చేశాయి. సిద్ధాంత రీత్యా ఆ రెండు పార్టీలు అనేక విషయాలలో ఏకోన్ముఖంగా సాగుతూంటాయి.



ఉద్ధవ్ థాకరే

తొలుత అలాగే సాగినా, ఉద్ధవ్‌తో వచ్చిన విభేదాల వల్ల బిజెపి దూరం జరిగింది. అయితే శివసేనలో చీలికకు బిజెపియే కారణమనే అభిప్రాయం కూడా ఉంది. తర్వాత దానికి తగినట్లుగానే షిండే వర్గంతోకలిసి ప్రభుత్వం ఏర్పడింది. ఎక్కువసీట్లున్న బిజెపి, తక్కువసీట్లున్న షిండేవర్గంతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసినా, సమస్యలు మాత్రం సహజీవనం చేస్తూనే ఉన్నాయి. పైకి అధికార దర్పంతో కనిపించినా, షిండేవర్గం భయపడుతూనే కాలం గడుపుతోంది. శివసేనపై అధికారం పూర్తిగా తనకు దఖలు పడితే ఆ ధైర్యంతో ఆయన కొన్ని కచ్చితమైన నిర్ణయాలు తీసుకోవచ్చు. కానీ శివసేనపార్టీ అటు ఉద్ధవ్‌కు వెళ్తుందో, లేక తనకువస్తుందో తెలియక సమతమవుతున్న షిండేకు ఇసి తీసుకొన్న తాజా నిర్ణయం కొత్త తలనొప్పిని తీసుకువచ్చినట్లుగానే కనిపిస్తోంది. ఎన్నికల కమిషన్ ఉద్ధవ్ థాకరే వర్గానికి 'శివసేన-ఉద్ధవ్ బాలా సాహెబ్ థాకరే'గా పేరు కేటాయించి, షిండేవర్గానికి, 'బాబా సాహెబంచి శివసేన'గా పేరు నిర్ధారించింది. ఉద్ధవ్ వర్గానికి కాగడా గుర్తుఇచ్చి, షిండేవర్గానికి రెండు కత్తులు, డాలు గుర్తు కేటాయించింది. వీటిలో ఉద్ధవ్‌వర్గానికి కేటాయించిన పేరు, గుర్తులు ఆకర్షణీయంగా ఉండడం, షిండే గ్రూపు పేరు, గుర్తులు కొంత ఇబ్బందికరంగా ఉండడంతో ఎన్నికల ఫలితం ఏవిధంగా ఉంటుందనే ఆలోచన మొదలైంది. అంధేరీ నియోజకవర్గం ఫలితం ఏవర్గానికి అనుకూలంగా వస్తే ఆ వర్గానికి పైచేయి అవుతుందనీ, వారిదే అసలు శివసేనగా కార్యకర్తలు భావించవచ్చనీ అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ కారణంగానే కొత్తపేరు, గుర్తుల పట్ల షిండే గ్రూపు అసంతృప్తితోఉన్నట్లు తెలుస్తోంది. అంధేరీ తూర్పునియోజకవర్గం ఉపఎన్నికలో ప్రధానంగా బలాబాలాలు తేల్చుకోనున్నవి ఈ రెండువర్గాలే. ఆ నియోజకవర్గం ఉపఎన్నిక అనడంకంటె, ఇది శివసేనరెండు వర్గాల బలపరీక్ష అనవచ్చు. విజయ దశమికి ఉద్ధవ్, షిండేవర్గాలు పోటాపోటీ ప్రదర్శనలు జరిపినప్పుడే ఉపఎన్నిక చాలారసవత్తంగా ఉంటుందనే విషయం అందరికి అర్థమైంది. ఉద్ధవ్‌వర్గానికి చెందిన ఎమ్మెల్యే మరణించడంతో ఆయన భార్యనే బరిలోకి దింపారు. అయితే ఆమె పోటీ చివరివరకు సందిగ్ధంగానే ఉంది. ఆమెపోటీలోకి దిగకుండా షిండేవర్గంఎన్ని అవరోధాలు కల్పించాలో అన్నీకల్పించినా, చివరకు హైకోర్టు జోక్యంతో లతికె పోటీ ఖాయమైంది. ఇది ఉద్ధవ్‌కుకొంత ఆశాజనకంగా కనిపించింది. ఆమె విజయం సాధిస్తే తనగ్రూపు బలోపేతమవుతుందని థాకరే ఆలోచన. ఆ సీటు తమదేఅయినా షిండేగ్రూపు విజయం సాధిస్తే లెక్కలుమారుతాయని ఆయన భావిస్తున్నారు. మరాఠా రాజకీయాలను అర్ధశతాబ్దంపైగా శాసించిన బలమైన పార్టీ ఇవాళ ఉనికిని నిరూపించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. అంధేరీలో సాధించే విజయంఏగ్రూపుకైనా, శివసేన భవిష్యత్ కార్యాచరణకు అదే దారిచూపుతుంది. అంధేరీ విజయం షిండేగ్రూపునకు మారితే శివసైనికులు మరింత ఎక్కువగా ఆవైపుచూడవచ్చు. ఏదిఏమైనా ఈ ఎన్నికల రెండువర్గాలకు తొలి బలపరీక్ష. పిల్లిపోరు, పిల్లి పోరును ఈ ఉపఎన్నిక పరిష్కరిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ●

---

రష్యా

# 'నాటో' వ్యూహాలకు పుతిన్ చెక్!

**గన్ని మోహన్**

నాటో సభ్యత్వం కోసం దరఖాస్తు చేసిందన్న ఒకే ఒక్క అక్కసుతోనే ఉక్రెయిన్‌పై దాడికి పూనుకున్న రష్యా గడచిన ఏడెనిమిది నెలలుగా విధ్వంసం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఉక్రెయిన్ నుంచి రష్యా స్వాధీనంలో ఉన్న క్రిమియాకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన అతిపొడవైన వంతెనను పేల్చివేసిందన్న కక్షతో ఇపుడు రష్యా అధ్యక్షుడు పుతిన్ తన అసలు నియంతృత్వ ధోరణిని ప్రదర్శించారు. రాజధాని నగరం క్యీవ్‌పై ఇరాన్ తయారీ డ్రోనుల, బాంబులు, క్షిపణులతో మోతమోగిస్తున్నారు. ఒకదశలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ అధ్యక్ష భవనంపైనా దాడులు జరిగాయని, ఉక్రెయిన్ అధ్యక్షుడి పరిస్థితిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్న తరుణంలో జెలెన్‌స్కీ విడుదల చేసిన విడియోతో కొంతమేర ప్రపంచానికి ఊరట లభించింది. నాటో సైనిక కూటమిపైనా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఇతర యూరోపియన్ దేశాల కూటమిపైనా రష్యా అధ్యక్షుడు ఇపుడు ఒంటికాలిపై లేస్తున్నారు. ఈ దేశాల మద్దతులేకుండా ఉక్రెయిన్‌ను ఏనాడో తన ఆధీనంలోకి తెచ్చుకునేవాడినన్న భావనలో ఉన్నారు. ఇప్పటికీ యుద్ధంలో స్వాధీనం చేసుకున్న ప్రాంతాలను మళ్లీ ఉక్రెయిన్ స్వాధీనం చేసుకుంటున్న తరుణంలో హఠాత్తుగా మొత్తం నాలుగు నగరాలను రష్యాలో విలీనం చేసుకున్నట్లు ప్రకటించిన పుతిన్ ఈ ప్రాంతాలపై దాడులకు పూనుకుంటే రష్యాతో యుద్ధం చేసినట్లే భావిస్తామని ప్రకటించి ప్రపంచాన్ని మరోసారి ఆశ్చర్యానికి గురిచేసారు. ఉక్రెయిన్‌లో ఉన్న లుహాన్స్క్, డోనెట్స్క్, ఖెర్సన్, జపోరిజ్జియా ప్రాదేశిక ప్రాంతాలను రష్యాలో విలీనం చేసేసుకున్నారు. 2014లో ఉక్రెయిన్ నుంచి సైనిక చర్యతోనే క్రిమియాను కూడా కలుపుకున్న పుతిన్ ఇపుడు ఉక్రెయిన్‌పై మొత్తం పట్టుసాధించేందుకు తన శాయాశక్తులు ఒడ్డుతున్నారు. అతిచిన్న స్వతంత్ర దేశంగా భాసిల్లుతున్న ఉక్రెయిన్‌పై ఇంత అమానుష దాడికి ఎందుకు? ఉక్రెయిన్‌పై పుతిన్‌కు ఉన్న కక్ష దేనికి? అవసరమైతే అణుయుద్ధం తప్పదన్న భావనను పాశ్చాత్యదేశాలకు పరోక్షంగా హెచ్చరికలు జారీచేయడం వెనుక ఆంతర్యం ఏమిటి అన్న అంశాలు ఇపుడు ఎవ్వరికీ అంతుబట్టకపోయినా ఉక్రెయిన్ నాటోలో సభ్యత్వం తీసుకుంటే రష్యా భౌగోళిక సార్వభౌమత్వానికి విఘాతం కలుగుతుందన్న ఏకైక భావనతోనే ఇలా వ్యవహరిస్తోంది. ఇప్పటికే నెదర్లాండ్స్, ఫిన్‌ల్యాండ్, స్వీడన్ దేశాలు సభ్యత్వం కోసం దరఖాస్తు చేసాయి. పొరుగున ఉన్న దేశాలు వ్యతిరేకించినా నాటో సభ్యత్వానికి ఈ దేశాలకు సానుకూలత లభించింది. ఇపుడు ఉక్రెయిన్ పట్ల



పుతిన్

నాటోసైతం సైనికసాయం, ఆర్థికసాయం, రక్షణసాయం అందిస్తున్నప్పటికీ సభ్యత్వం ఎందుకు అనుమతించడం లేదన్నది ఎవ్వరికీ అంతుబట్టడంలేదు. ఇక సభ్యత్వం మాట అటుంచితే చైనా తరహాలోనే మిత్రదేశంగా ఉన్న రష్యా అధ్యక్షుడికిసైతం ఇపుడు సామ్రాజ్య విస్తరణ కాంక్ష పెరిగిందా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి. పాత రష్యా కూటమిని పునరుద్ధరించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఉక్రెయిన్ తర్వాత మరే ఇతర దేశాలపై రష్యా ఫోకస్ ఉంటుందన్నదే ఇపుడు అందరినోటా నలుగుతున్న ప్రశ్న. అదే జరిగితే ప్రపంచ విపత్తుకు దారితీస్తుంది. ప్రపంచ దేశాల్లో మరింత ఆందోళన పెరుగుతుంది. ద్రవ్యోల్బణం పెరుగుదల, ఆర్థికవ్యవస్థలు కుప్పకూలడం వంటివి మనం మరోసారి చవిచూడాల్సి ఉంటుందని ఆర్థికరంగ నిపుణులు హెచ్చరికలు చేస్తున్నా పుతిన్ మాత్రం తనధోరణిని తాను వీడటంలేదు. ఇపుడు తాజాగా నాటో బలగాలు ఉక్రెయిన్‌కు మద్దతుగా యుద్ధంలో పాల్గొంటే అదిప్రపంచ విపత్తుకు దారితీస్తుందని చెప్పడంతోపాటు ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించడంలో తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేనేలేదని స్పష్టం చేయడం వంటివి చూస్తే ఉక్రెయిన్‌ను మొత్తం తన గుప్పిట్లోకి తీసుకునే లక్ష్యంతోనే ఉన్నట్లు తెలుస్తోంది. పైకి మాత్రం ఉక్రెయిన్‌ను నాశనం చేయడం రష్యా లక్ష్యం కాదని చెపుతున్న పుతిన్ నలువైపులా దాడులతో ఉక్రెయిన్‌ను ధ్వంసం చేస్తున్నారన్నది నిర్వివాదాంశం. ఉక్రెయిన్‌లోని కొన్ని భాగాలను రష్యా విలీనం చేసుకున్న తర్వాత జెలెన్‌స్కీ నాటోకోసం మళ్లీ దరఖాస్తు చేయడంతో ఖచ్చితంగా నాటోవైపు నుంచి తనకు ముప్పు ఉంటుందని భావించిన రష్యా అధ్యక్షుడు నాటో సైనిక కూటమితోపాటు పశ్చిమ దేశాలకు సైతం తీవ్రస్థాయి హెచ్చరికలు చేస్తున్నారు. ఇందులో భాగమే నాటో యుద్ధంలోకి వస్తే ప్రపంచ విపత్తు అన్న ప్రకటన. అంతేకాకుండా ఈ హెచ్చరికలతోపాటు ఇప్పటికే అగ్రరాజ్యాలకు ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు పశ్చిమ దేశాల మద్దతును ఉపసంహరించకుంటే అవసరమైతే రష్యా రక్షణకు అణుయుద్ధం అయినా తప్పదని సంకేతాలిచ్చారు. హీరోషిమా, నాగసాకి అణు విధ్వంసం మరోసారి గుర్తుకు తెస్తున్నట్లుగా పుతిన్ వైఖరి ఉంది. ఎవరు ఎలాపోయినా సరే తనపని తాను చేయాల్సిందే, తనలక్ష్యం తాను సాధించాల్సిందే అన్నట్లుగా ఉంది ప్రస్తుతం పుతిన్‌వైఖరి. ఇపుడు ఉక్రెయిన్‌పై చేస్తున్న యుద్ధం ఒకవిధంగా చెప్పాలంటే నాటోకు వ్యతిరేకంగా చేస్తున్న యుద్ధంగానే పరిగణించాల్సి వస్తోంది. అదే జరిగితే నాటో ఇక ప్రత్యక్ష కార్యాచరణకు దిగక తప్పదన్నది జగమెరిగిన సత్యం. ఏది ఎలా ఉన్నా ప్రపంచంలో ఎక్కడో ఉన్న ఒక చిన్న దేశంపై రష్యా సాగిస్తున్న యుద్ధకాండను ప్రపంచదేశాలు ముక్త కంఠంతో ఖండించడం కంటే ఉక్రెయిన్‌కు మద్దతుగా మొత్తం కదిలిరాకుంటే ఏడెనిమిదినెలలుగా సాగుతున్న ఈ యుద్ధకాండ మరికొంతకాలం కొనసాగక తప్పదు. అదే జరిగితే ఉక్రెయిన్‌ను రష్యా భూస్థాపితం చేయాలనుకుంటున్నదని ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేస్తున్న వ్యాఖ్యలకు మరింత బలం చేకూరినట్లవుతుంది. ●

---

# అంగన్‌వాడీలపై తగ్గుతున్న పర్యవేక్షణ

**డా.యం.సురేష్‌బాబు**

రాష్ట్రాలలో సుపరిపాలన అందించడానికి వినూత్న పథకాలు ప్రవేశపెడుతున్నామని చెబుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. కొన్నిరాష్ట్రాల్లో ప్రభుత్వశాఖల్లో అవినీతిని అంతం చేసేందుకు ఐఐఎం అహ్మదాబాద్ మధ్య అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. అవినీతిరహిత పాలన అందించేందుకు సూచనలు, సలహాలు ఇవ్వడానికి ఇలాంటి కన్సల్టెన్సీలకు కోట్లు ఖర్చుపెడుతున్నారు. కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు అన్నిప్రభుత్వశాఖల్లో ఎక్కడెక్కడ అవినీతి జరుగుతోంది? ఎక్కడ ఆస్కారం ఉంది? దాన్ని కంట్రోల్ చేయడానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు ఏమిటి? ఇలాంటి అంశాలపై ఎక్కడో కూర్చొని ఒక రిపోర్టు ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులు, సంక్షేమం కోసం విడుదల చేయాల్సిన నిధులలో తీవ్ర జాప్యం జరుగుతున్నా పట్టించుకునేవారు కరవయ్యారు. 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 33.23 లక్షల మంది పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని పోషక ట్రాక్‌యాప్‌లో పొందుపరచిన సమాచారం. అంతేకాకుండా గర్భస్థ శిశువుతో పాటు తల్లుల మరణాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. మూడు పూటలు పిల్లలకు సరిపడ తిండిలేక న్యూమోనియాతో బాధపడుతూ 28.9 శాతం పిల్లలు ప్రతియేటా చనిపోతున్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహార లోపంతో శరీరంలో కాల్షియం, ఐరన్ లోపం వల్లప్రసవం కాకుండా 32శాతంమంది చనిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నిరుపేదలు పిట్టల్లా రాలిపోతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు పేదలకు పూర్తిస్థాయిలో ఆదుకోవడం లేదని తెలుస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో ప్రజాపంపిణీ వ్యవస్థద్వారా మన రాష్ట్రంలో రూపాయికే కిలోబియ్యం పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల ఆకలి చావులను నివారించవచ్చునని ప్రభుత్వం చెబుతున్నది. కానీ రూపాయికి కిలో బియ్యం పంపిణీ చేసినప్పటికీ వాటికితోడు నిత్యావసర వస్తువులు అందుబాటులో లేవు. పైగా రాష్ట్రవ్యాప్తంగా 49 శాతం మంది కుటుంబాలకు మూడు పూటలతిండి దొరకడం లేదని సమాచారం. ఒకవేళ దొరికినా అన్నం కారంపొడి వేసుకొని తింటున్నారని పలు అధ్యయన నివేదికల్లో బయటపడింది. దీంతో ఆయా కుటుంబాలుపౌష్టికాహార లోపంతో బాధపడుతున్నట్లు తెలిసింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా పిల్లలకుసరైన పోషక విలువలున్నఆహారం అందించడం లేదని తేలింది. చాలావరకు అంగన్ వాడీ కేంద్రాలు పెద్దగా నడవడం లేదని, ఈ కేంద్రాలకు సరఫరా చేసే ఆహారంలో నాణ్యత లేదని పలువురు ఆరోపించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు మితిమీరిన అవినీతిఉండటంవల్ల గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహారం అందక మృత్యువాత పడుతున్నారని తెలిసింది. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనేది అక్షరసత్యం. ఆరోగ్యవంతమైన ప్రజలు ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం, రాష్ట్రం, దేశం ఉంటుంది. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారమే ప్రధానపాత్ర పోషిస్తోంది. పోషకాహారం, ఆహారం ఈ రెండూ కవల పిల్లల వంటివి. శరీరం విధులు నిర్వహించేందుకు కావాల్సినశక్తిని అందిస్తూ ఎదుగుదలకు, ఆరోగ్యంగా ఉండటానికి, రోగాలతో పోరాడటానికి అవసరమైన శక్తినిఅందించేనిజమైన పోషకాహారం. ఎదిగే వయసులో తగినంత పోషకాహారం లభించకపోతే ఆ ప్రభావం జీవితాంతం ఉంటుంది. పిల్లలకు శరీర పెరుగుదల చాలా ఎక్కువగా ఉంటుంది. కనుక వారి ఆహారం పట్ల ప్రధానశ్రద్ధపెట్టాలి. పోషకాహార లోపంగల పిల్లలకు రెట్టింపు ఆహారం ఇవ్వాలి. మన పిల్లలు పోషకాహారలోపం లేకుండా ఉన్నప్పుడే మనదేశం మంచి ఆరోగ్యకరమైన దేశంగా అభివృద్ధి చెందుతుంది. బడికివెళ్లే వయసు కంటే ముందున్న శైశవ దశలో పిల్లలు ఎక్కువగా పోషకాహార లోపం, అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఉంటాయి. వీరిలో పోషకాహారలేమి, అంటువ్యాధులను ఆకర్షిస్తాయి. పోషకాహారలోపం ఉన్నప్పుడు అంటురోగాల తీవ్రత ఎక్కువగా ఉంటాయి. పోషకాహార లోపం వల్ల పల్లెల్లో ఎక్కువగా డయేరియా, శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయి. అంతేగాక పోషకాహార లోపం వల్ల రక్తహీనత, పొంగు, ఆటలమ్మ మొదలైన అంటువ్యాధుల బారిన పిల్లలు పడతారు. శరీరానికి కావాల్సినపోషకాలు, పిండిపదార్థాలు, మాంసకృతులు, కొవ్వు, విటమిన్లు, ఖనిజ లవణాలు, వీటితోపాటు శరీరానికి నీరు కూడా ఎంతోఅవసరం. అంగన్‌వాడీ కేంద్రాలకు సప్లయ్ చేస్తున్న బాలామృతం, అటుకులు, జొన్నపిండి, రాగిపిండి, చిక్కీ, బెల్లం ఖర్జురాలు, పాలు, గుడ్లు అన్నీ సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్మెంట్ ద్వారా



ఆరునెలల క్రింద సేకరించి వీటిని ప్రాసెస్ చేసి ప్యాకెట్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. వీటి షెల్ఫ్‌టైమ్ చాలా తక్కువ. మారుమూల గ్రామాలకు చేరేలోపు ఇవి ఎక్స్పయిర్ అవుతున్నాయి. అంగన్‌వాడీ టీచర్లకు 2017నుండి ఇప్పటిదాకా ట్రావెలింగ్ అలవెన్సులు ఇవ్వలేదు. ఇక వంట చేయడానికి ప్రతి పిల్లవాడికి రూపాయి, గర్భిణీ స్త్రీలకు రెండు రూపాయల పావలా ఇస్తున్నామని చెప్పి సంవత్సరాలు దాటినా ఇంతవరకు ఒక్క రూపాయి విడుదల చేయలేదు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 35వేల568 అంగన్‌వాడీల్లో 12824 అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. 2021 ఏప్రిల్ నుంచి సుమారు 33 కోట్ల రూపాయల అద్దె బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో సంబంధిత యజమానులు తమ భవనాలు ఖాళీచేయాలని ఒత్తిడి చేస్తున్నారు. ఇదే విషయం అధికారులకు చెబితే క్రమశిక్షణ అతిక్రమణ, విధుల్లో నిర్లక్ష్యం పేరిట మెమోలు జారీచేస్తామని హెచ్చరించడంతో వెనక్కు తగ్గుతున్నారు. రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దెకష్టాలు ఎదురవుతున్నాయి. నెలలతరబడి అద్దె నిధులు రాకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాలు కొనసాగుతున్న భవనయజమానులు ఖాళీ చేయాలని ఒత్తిడిచేస్తున్నారు. బాలింతలు, గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారానికి ఆటంకం కలగకుండా కొంత మంది అంగన్‌వాడీసిబ్బంది తమ వేతనాల నుంచి అద్దెలు చెల్లిస్తున్నారు. అంగన్‌వాడీకేంద్రాల నిర్వహణకు అదనపు నిధులు ఇవ్వాలంటూ ఇప్పటికే ఆర్థికశాఖకు ప్రతిపాదనలు పంపినా నేటికీ ఆమోదం లభించలేదు. అంగన్‌వాడీలను దగ్గర్లోని ప్రభుత్వ, పరిషత్ పాఠశాలలకు మార్చాలని ఇటీవల ప్రభుత్వం నిర్ణయించింది. అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు బదలీల్లో తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ఇటీవల మంత్రి ఆధ్వర్యంలోని ఉన్నతస్థాయి కమిటీ సూచించింది. పాఠశాలలోనే ఒక గదిని అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించాలని తెలిపింది. ఒకే గదిలోవంట, పిల్లలకు ఆటపాటలు సాధ్యంకాదని, బాలింతలు, గర్భిణులు దూరంగా ఉన్న పాఠశాలలకు రాలేరని అంగన్‌వాడీ సిబ్బంది పేర్కొంటున్నారు. కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించి, ఆధునిక హంగులతో పిల్లలకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. ఐసిడిఎస్ అక్రమార్కులకు కల్పతరువుగా మారింది. పథకాలలో అంతులేని అవినీతి కొనసాగుతోంది. తొలి నుంచి ఈ పథకాలను కొందరు ఆదాయ వనరులుగా మార్చుకొని దోపిడీ చేస్తున్నారు. నాసిరకం పౌష్టికాహారం సరఫరా చేయడంతోపాటు కుళ్లినగుడ్లు, కాలంచెల్లిన పాలు పంపిణీ చేసి కాసులు దండుకుంటున్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. చివరకు ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు సైతం వంతపాడుతుండడంతో అక్రమార్కులు మరింత బరితెగించి దోపిడీ సాగిస్తున్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించి ఆరోగ్యంగా ఉంచాలని ప్రభుత్వం ఐసిడిఎస్ ద్వారా ఈ పథకాలు తీసుకొచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇందుకోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో పాల సరఫరాకే యేటా రూ.82కోట్లకుపైగా వ్యయం చేస్తున్నారంటే ఏస్థాయిలో అంగన్‌వాడీపథకాలకు ప్రాధాన్యత ఉందో తెలుస్తుంది. పౌష్టికాహారం కింద ప్రస్తుతం పోషకాహార కిట్లు పంపిణీ చేస్తున్నారు. ఒక కేజీ అటుకులు, ఒక కేజీ రాగిపిండి, ఒక కేజీ జొన్నిపిండి, పావుకిలో బెల్లం, పావుకిలో కర్జూరం, వేరుశనగ బర్ఫీలు అందచేస్తున్నారు. ఈసరుకులను కాంట్రాక్ట్ ఏజెన్సీ సరఫరాచేస్తోంది. అయితే నాసిరకం సరకులు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటుకులు దుర్వాసనవస్తున్నాయని, తినలేకపోతున్నామని పిల్లలు గర్భిణీలు అంగన్‌వాడీ వర్కర్ల వద్ద వాపోతున్నారు. అయినా వాటిని ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ఆ నాసిరకం సరుకులనే లబ్ధిదారులు తీసుకొని తినాల్సివస్తుంది. కొందరైతే కొన్ని సరుకులు తినలేక పశువులకు వేస్తున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. చాలా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు కాలం చెల్లిన బాలామృతం చెత్తకుండీలలో పడేయడం జరుగుతోంది. కోడిగుడ్లు, పాల సరఫరాలోను అనేక అక్రమాలు, అవినీతి జరుగుతున్నాయని తెలుస్తోంది. ఒక్కో లీటర్ రూ.37తో కొనుగోలుచేసి సరఫరా చేస్తున్నారు. అనేక కేంద్రాలలో కాలంచెల్లిన పాలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు అందచేస్తున్నారు. పర్యవేక్షణ అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తుండడంపై తీవ్రవిమర్శలు వ్యక్తంఅవుతున్నాయి. కేవలం అంగన్‌వాడీ సిబ్బందిని బలిపశువులని చేసి కాంట్రాక్టర్‌లను వదిలేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఉన్నతాధికారులు సైతం ఈ అక్రమ వ్యవహారాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించకపోవడం వల్ల అంగన్‌వాడీ పథకాలలో అంతులేని అవినీతి యధేచ్ఛగా సాగుతోందన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ●

# నేరాల నియంత్రణపై దృష్టిసారించాలి

**- ఎస్పీ అరిఫ్ హాఫీజ్**

**గుంటూరు క్రైం, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తమ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ అరిఫ్ హాఫీజ్ సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం జిల్లా అధికారులతో నేరసమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హత్య కేసులు, వ్యక్తుల అదృశ్యం కేసులు, రోడ్డు ప్రమాదాలు, ఆస్తి కేసులు, రేప్ కేసులుపై సమీక్ష జరిపారు. కేసుల్లో ముద్దాయిలకు శిక్ష పడేలా చూడాలన్నారు.



నేరాల నివారణ, నేరస్తులను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయనివెల్లడించారు. ముఖ్య కూడళ్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో భాగంగావివిధ కేసుల్లో ప్రతిభ కనబరచిన అధికారులు, సిబ్బందికి , బందోబస్తులు సమర్ధవంతంగా నిర్వహించిన వారికి ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఏఎస్పీ సుప్రజ, ఏవో వరలక్ష్మి, క్రైమ్ ఏఎస్పీ శ్రీనివాసరావు, సెబ్ ఏఎస్పీ మహేష్, డీఎస్పీలు సీతారామయ్య, పోతురాజు, ప్రశాంతి, ప్రకాష్‌బాబు, విజయ్‌శేఖర్‌చ, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు నిజాయితీగా వ్యవహరించాలి

**- జిల్లా ఎస్పీ అరిఫ్ హాఫీజ్**



**గుంటూరు క్రైం, అక్టోబరు 15, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో పోలీసులు నిజాయితీగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ అరిఫ్ హాఫీజ్ సూచించారు. శనివారం ఆయన జిల్లాపోలీసు యంత్రాంగం, ఎస్‌బీ సిబ్బందితో మాట్లాడారు. అవినీతికి పాల్పడితే శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. ముఖ్యంగా పాస్‌పోర్ట్ వెరిఫకేషన్, ఉద్యోగుల సర్టిఫికెట్ వెరిఫికేషన్, సమయంలో నిజాయితీగా వ్యవహరించాలన్నారు. ప్రజల నుంచి ఎలాంటి తాయిలాలు తీసుకోవద్దని ఆదేశించారు. ఎవరైనా లంచం అడిగితే తన ఫోన్ నెంబరు 8688831300, ఎస్‌బీ సీఐ నరసింహారావు 868831391 ఫోన్‌లకు వివరాలు అందించాని చెప్పారు. వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ వివరించారు.

# బాధ్యతలు స్వీకరించిన నూతన కోఆర్డినేటర్‌లు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు15, ప్రభాతవార్త:** వర్సిటీలో నూతనంగా పదవులు పొందిన కోఆర్డినేటర్‌లు శనివారం బాధ్యతలు చేపట్టారు. బాలికల వసతిగృహాల ఛీఫ్ వార్డెన్‌గా ప్రొఫెసర్ వి.వెంకటరత్నమ్మ, డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ సంధ్యాకోల్, రీసెర్చ్‌సెల్ కోఆర్డినేటర్‌గా డా॥పి.కిరణ్మయిలు బాధ్యతలు చేపట్టారు. వీరు తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు విధులు నిర్వహించనున్నారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. వీరికి వర్సిటీ అధ్యాపకులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆహారం లేనిదే మనుగడలేదు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు15, ప్రభాతవార్త:** జీవి మనుగడకు ఆహారమే కీలకమని ఆహారం లేనిదే మనుగడ లేదని వర్సిటీలోని ఫుడ్ అండ్ న్యూట్రీషనల్ సైన్సెస్ విభాగాధిపతి, ఉమెన్స్ స్టడీస్ డైరెక్టర్ డా॥కె.వి.శాంతిశ్రీ అన్నారు. నేడు ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమారం లభ్యతపై శాంతిశ్రీ మాట్లాడారు. ఆహారమే ఆరోగ్యానికి హేతువుగా పేర్కొన్నారు. మన జీవన శైలి, ఆహారపు అలవాట్లు ఆరోగ్యాన్ని, ఆయుష్షును నియంత్రిస్తాయన్నారు. మితాహారమే ముదావాహమని అతి సర్వత్రా వ్యర్థమేనన్నారు. ప్రస్తుతం కరోనా ఉపద్రవం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని, సహజ జీవనశైలికి అలవాటుపడుతున్నామని వివరించారు. మరోవైపు వాతావరణ కాలుష్యం వలన పెరుగుతున్న రోగాలను నియంత్రించి వాటిని అధిగమించాలని సూచించారు. కొత్తకొత్తగా పుట్టుకొస్తున్న వైరస్‌లు ఎబోలా, జికా, మంకీఫాక్స్‌లతో మనం చాలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తినే ఆహారం, త్రాగే నీరు పురుగుమందులతో కలుషితం అవుతున్నాయని, ఎన్నడూ లేని విధంగా క్యాన్సర్ ముప్పువాటిల్లుతుండటం ప్రతీ ఒక్కరు గమనించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో వీటన్నింటిని అధిగమించవచ్చునని పేర్కొన్నారు. వాతావరణ కాలుష్యం, ప్రకృతి కాలుష్యాలను నిరోదించేందుకు ప్రతీ ఒక్కరు బాధ్యత వహించాలని శాంతిశ్రీ పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరు ఒత్తిడిని అధిగమించాలని, కనీసం 8గంటల నిద్ర ఉండాలని వాటిని పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు.

# శివారు ప్రాంతాలు జలమయం

**గుంటూరు రూరల్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** గుంటూరు నగరంతో పాటుగా శివారు ప్రాంతాలు జలమయం అయినాయి. అల్పపీడత ద్రోణి వల్ల శనివారం ఉదయంభారీ వర్షం నమోదైనది. ఈ సందర్భంగా గుంటూరు నగరంతో పాటుగా పలు ప్రాంతాలు నీటమునిగాయి. రెడ్డిపాలెం మదర్‌థెరిస్సా కాలనీ, గోరంట్ల, స్వర్ణభారతినగర్, వెంగళాయపాలెం, పెదపలకలూరు, లాలుపురం, ఏటుకూరు, బుడంపాడు ఎస్సీ కాలనీ, ఇన్నయ్యనగర్ తదితర గ్రామాల్లోని శివారు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరింది. గొర్లవారిపాలెం వద్ద నల్లవాగు పొంగడంతో రహదారిపైగా నీరు ప్రవహించింది. ఫలితంగా గ్రామానికి రాకపోకలు నిలిచాయి. అత్యవసర సమయంలో ట్రాక్టర్లకు ఏర్పాటుచేసినరోప్ ద్వారా గ్రామస్థులు రాకపోకలు సాగించారు. పంట పొలాల్లో నీరు చేరడంతో రైతులు కలవరపాటుకు గురయ్యారు. లాలుపురంలో ప్రధాన రహదారిపై సైడు కాలువలు సక్రమంగా లోతు లేకపోవడంతో వర్షపు నీరు ప్రధాన రహదారిపైగా ప్రవహించింది. ఫలితంగా రహదారి మొత్తం వాగును తలపించింది. దీని వల్ల గ్రామస్థులు రాకపోకలకు ఇబ్బంది పడ్డారు.



# సెయింట్ లారెల్స్ హైస్కూల్ విద్యార్ధి ప్రతిభ

**గుంటూరు విద్య, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం(షార్) ఆధ్వర్యంలో ఇటీవల చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన అంతరిక్ష వారోత్సవ పోటీల్లో తమ విద్యార్థి అనంత శ్రీహర్ష ప్రతిభ చూపినట్లు సెయింట్ లారెల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ మేకల రవీంద్ర బాబు తెలిపారు. ఆర్టీసీ కాలనీలోని పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతరిక్ష పోటీ పరీక్షలో 8వ తరగతి కేటగిరిలో శ్రీహర్ష ప్రథమ బహుమతి కైవశం చేసుకున్నట్లు తెలిపారు. షార్ శాస్త్రవేత్తలు, జిల్లా విద్యాశాఖాధికారుల నుండి బహుమతిని అందుకోవడం పాఠశాలకు గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా శ్రీహర్షను రవీంద్రబాబుతో పాటు పాఠశాల డైరెక్టర్లు మేకల శేషకుమారి, సాయిశ్రీకర్, హెచ్‌ఎం మీనాక్షి, ఉపాధ్యాయులు అభినందించారు.



# మందుల తయారీలో అత్యున్నత నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** గాంబియాలో 69మంది పిల్లల మరణానికి భారత్‌లో తయారైన దగ్గుసిరప్‌లు కారణమని తేలడం మనదేశ ప్రతిష్టకు మాయనిమచ్చ అని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది. భారత, హర్యానా ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యానికి ముక్కుపచ్చలారని పసివారు బలికావడం అత్యంత విషాదకరమని అవగాహన సంస్థ విమర్శిస్తుంది. ప్రాణాలు నిలబెట్టాల్సిన మందులను కేవలం లాభాల కోసం ప్రజల ప్రాణాలు తీసేలా తయారు చేయడం రాక్షసత్వమేనని అవగాహన సంస్థ ఖండిస్తుంది. పిల్లలమృతికి ఆ దగ్గుమందే కారణమని ప్రపంచ ఆరోగ్యసంస్థ నిగ్గుతేల్చాకే భారత ప్రభుత్వం, హర్యానా సర్కారు హడావిడి చేశారు తప్ప మందుల నాణ్యత, ఫార్మా కంపెనీల్లో ప్రమాణాలు పాటింపు విషయమై ఇప్పటికీ చురుగ్గా కదలటం లేదని అవగాహన సంస్థ విమర్శిస్తుంది. ఇప్పటికైనా మందుల తయారీలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించేలా కేంద్రం, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు సకల చర్యలు చేపట్టాలని చట్టాలు, నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని అవగాహన సంస్థ డిమాండ్ చేస్తుంది.

# గుంటూరు వార్త



# అట్టహాసంగా టిడ్కో గృహప్రవేశాలు

**మంగళగిరి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**

సొంతింటి కలను సాకారం చేసుకునే రోజు ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తూన్న పట్టణ ప్రాంత పేద, మధ్య తరగతి ప్రజల కలలను నిజం చే. సేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న జనగన్న నగర్ (టిడ్కో ఇళ్ళు) గృహసముదాయాలను కుల, మత ప్రాంత, పార్టీలకు అతీతంగా అందించాలనే ఆశయంతో స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆలోచనా విధానాలను అమలు చేసే పేదింటి వారి సొంతింటి కలను సాకారం చేసిని సీఎం జగన్మోహనరెడ్డికి ధన్యవాదలు తెలుపుతున్నానని రాష్ట్ర పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేఫ్ పేర్కొన్నారు. శనివారం మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రధానమంత్రి ఆవాస యోజన వైఎస్సార్ జగనన్న నగర్‌లో గృహ సముదాయాల గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమంలో 1728టిడ్కో ఇళ్ళను రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ చిత్తూరి శ్రీధర్, టిడ్కో చైర్మర్ ప్రసన్నకుమార్, కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్, మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ జి.రాజకుమారిలతో కలిసి లబ్దిదారులకు సేల్ డీడ్స్ పంపిణీ చేసి ఇళ్ళలోని సామూహిక గృహప్రవేశాలు చేయించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ రాజకుమారి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ మంగళగిరిలో 15ఎకరాల ప్రభుత్వ స్థలంలో అన్ని సదుపాయాలతో రూ.1.40కోట్ల వ్యయంతో జిప్లస్ 3ప్లాట్లను 1728యూనిట్ల నిర్మాణాలు పూర్తిచేసి లబ్దిదారుల పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి, సామూహిక గృహప్రవేశాలు చేయిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ 2009స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రాజీవ్ గృహకల్ప కేటాయించిన 25ఎకరాల స్థలంలో పది ఎకరాల్లో 520రాజీవ్ గృహకల్ప ఇళ్ళు నిర్మించడం జరిగిందని, మిగిలిన 15ఎకరాల్లో 1728జగనన్న నగర్ లో అన్ని మౌళిక సదుపాయాలు పూర్తిచేసి సామూహిక గృహప్రవేశాలు చేయించడం జరిగిందన్నారు. కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మంగళగిరిలో 14.72ఎకరాల విలువైన భూమిలో జగనన్న కాలనీలు ఏర్పాటుచేసి లబ్దిదారులచే సామూహిక గృహప్రవేశాలు చేయించడం జరిగిందన్నారు. 300చఅ ఇంటిని ఒక్క రూపాయికే రిజిస్టర్ చేసి అందిస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం జగన్మోహనరెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అడిగిన వెంటనే టిడ్కో ఇళ్ళను మంజూరు చేసిన టిడ్కో యండి శ్రీధర్‌కు, పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ త్వరతగతిన ఇళ్ళను లబ్దిదారులకు అందించడానికి సహాయపడిన మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రత్యేక శ్రద్ద పెట్టి నాణ్యంగా పనులు పూర్తిచేసిన ఏజెన్సీకి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అంటే సంక్షేమ ప్రభుత్వమని, దేశంలో ఎక్కడా లేని విధంగా 30లక్షలకు పైగా ఇళ్ళ స్థలాలను పేదలకు పంపిణీ చేసి ఇళ్ళు నిర్మిస్తున్నదన్నారు. మంగళగిరిలో జగనన్న నగర్‌కాలనీ లో 1728ఇళ్ళను అన్ని వసతులతో నిర్మించి లబ్దిదారులకు ఈ రోజు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మంగళగిరిలో ప్రారంభించిన జగనన్న నగర్ ఇళ్ళ సముదాయం రాష్ట్రంలో 15వ దని, ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొట్టమొదటిదన్నారు. గెటెడ్ కమ్యూనిటి వలెనె జగనన్న నగర్‌లో పార్కు, స్కూల్, ఆస్పత్రి ఏర్పాటు చేయడం జరుగుతుందని, మురుగునీటి పారుదలకు డ్రైనేజీ, నాణ్యమైన విద్యుత్ సబ్ స్టేషన్స్ ఏర్పాటు, ఏపిఐఐసి ద్వారా 24గంటలు మంచినీటి సరఫరా అందించడం జరుగుతుందన్నారు. స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కన్న కలలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నెరవేర్చారన్నారు. సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జగనన్న నగర్ గృహనిర్మాణాలు పూర్తి అయ్యేలా మౌలిక సదుపాయాలైన రోడ్లు, తాగునీరు, డ్రైన్లు, విద్యుత్ ఏర్పాటును దగ్గరుండి పర్యవేక్షించి పనులను నాణ్యతగా చేయించి మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డికి పనులను విజయవంతంగా పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, అధికారులకు, నేడు గృహ సముదాయాలను ప్రారంభించిన మంత్రి ఆదిమూలపు సురేష్‌లకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. కార్యక్రమంలో టిడ్కో డైరెక్టర్ నాగేశ్వరమ్మ, తెనాలి సబ్ క లెక్టర్ గీతాంజలి శర్మ, మంగళగిరి=-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శారదాదేవి, హౌసింగ్, మున్సిపల్ శాఖాధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.



# ఉద్యోగులకు రావాల్సిన 11వ పిఆర్సీ బకాయిలు ఇప్పించాలి

**గుంటూరు విద్య, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**

గత మూడు సంవత్సరాలుగా ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, పెండింగ్‌లో ఉన్న డిఏలు ఇప్పుడు రెండు కొత్త డిఏలు పిఆర్సీ ఏరియర్స్ తక్షణమే చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు ఆమేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మకు వినతి పత్రం అందజేశారు. స్థానికంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్లకు రావల్సిన పాత డిఏలకు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ నేటికి వాటి చెల్లింపులు జరగలేదన్నారు. కొత్తగా 2022జనవరి జూన్ డిఏలపై నేటికి ఉత్తర్వులు ఇవ్వలేదని అలాగే పిఆర్సి బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదని పేర్కొన్నారు. ఓపిఎస్ ఉద్యోగులకు వారివారి జిపిఎఫ్ అకౌంట్లకు డబ్బులు జమ చేయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండు కొత్త డీఏలకు బకాయిలతో సహా చెల్లించే ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఎన్‌క్యాష్‌మెంట్ ఎరన్డ్ లీవ్ డిఫరెన్స్ అమౌంట్ వెంటనే చెల్లించాలని, జిపిఎఫ్ డబ్బుబలు ఉద్యోగుల ఖాతాలో ఇంతవరకు జమకాలేదని, వెంటనే వాటిని ఇప్పించాలని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌కు చొరవ చూపాలని తెలిపారు. అలాగే అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతభత్యాల సమస్యలు తీర్చే విధంగా మా విజ్ఞప్తిని పరిగణనలోనికి తీసుకొని తగిన ఉత్తర్వులు మంజూరు చేసి ఉద్యోగులకు న్యాయం చేయగలరని పేర్కొన్నారు. 11వ పిఆర్సీ అశుతోష్ మిశ్రా కమిటీ ఇచ్చిన రిపోర్టు లేకుండానే 12సార్లు ప్రభుత్వంతో చర్చలకు వెళ్ళి సాధించింది ఏంటో కూడా నేటికి చెప్పలేక ఉద్యోగుల ఆగ్రహజ్వాలల నుండి తప్పించుకోవడానికి పోలీసుల పహారాలో గడిపారని ఇప్పుడు కేవలం నాయకత్వాలను నిలుపుకోవడం కోసం రాబోయే 12వ పిఆర్సీలో ప్రాతినిధ్యం కోసం ఎత్తుగడలు వేస్తుంటారని పేర్కొన్నారు. నాయకుల తీరు అందరికీ అర్థం అయిందని, ఇప్పుడు కేవలం సాధారణ ఉద్యోగులను పరిగణనలోనికి తీసుకొని ఉద్యోగులకు రావల్సిన రాయితీలు ఇప్పించుటకు చొరవ చూపాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మకి విజ్ఞప్తి చేయడం జరిగిందని రాజారావు తెలిపారు.



## నేడు మండల గ్రామ మరియు అనుబంధ కమిటీలు ప్రమాణస్వీకారం


**పెదకాకాని, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** పెదకాకాని సెంటర్లో గల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం 4గంటలకు విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వలివేటి మురళీ మాట్లాడుతూ పెదకాకాని మండలంలో రాష్ట్ర పార్లమెంటరీ



నియోజకవర్గం వర్గ మండల గ్రామ కమిటీలు మరియు వాటి అనుబంధ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కమిటీల్లో పెదకాకాని మండలం నుంచి 275 మందిని వివిధ కమిటీల్లో తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆదివారం సాయంత్రం 4గంటలకు పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కమిటీలో తీసుకున్న సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించే కార్యక్రమం ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ శాసనసభ్యులు దులిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని రాష్ట్ర పార్లమెంటరీ నియోజకవర్గ మండల గ్రామ కమిటీలు మరియు అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పొన్నూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధికారి ప్రతినిధి ఆత్మకూరు వెంకటేశ్వరరావు. తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తాళ్ళ శ్రీనివాసరావు, మండల కార్యాలయ కార్యదర్శి షేక్ అజిత్, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు కుక్కల మల్లికార్జునరావు, గ్రామ ప్రధాన కార్యదర్శి బోయపాటి రామ్మోహన్, వార్డునెంబర్ ఆలపాటి ఉమామహేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాగోలు రాము చిట్టిబాబు, లాజరు తదితరులు పాల్గొన్నారు.

# దర్గా కూల్చిన అసాంఘీక శక్తులపై కఠినచర్యలు తీసుకోవాలి

**గుంటూరు అర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** హజరత్ మాబు సుభాని గౌసే పాక్ జెండా చెట్టు మరియు నాగుల్‌మీరా పుట్టను కూల్చిన అసాంఘీక శక్తులపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవాలని భాజపా మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బాజీ పేర్కొన్నారు. శనివారం స్థానిక సంగడిగుంటలో బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో బాజీ బాబా నిషాని భక్తబృందంతో కలసి అర్బన్ ఎస్పీని కలిసి ఫిర్యాదు




ఎస్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న భాజపా మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బాజీ తదితరులు

చేశారు. ఈ సందర్భంగా బాజీ మాట్లాడుతూ బాజీ బాబా నిషాని దర్గా మీద జరిగిన దాడి మతమౌఢ్యుల దాడి అన్నారు. గతంలో గుంటూరు నగరంలో జరిగిన అనేకమైన మూకదాడుల మాదిరిగానే ఈ దర్గా నిషానిపై కూల్చివేత కూడా జరిగిందని ఆరోపించారు. మతాల పట్ల సమానభావం ఉన్న ఆలోచనని చూపించాలని, లేకపోతే ఈ దర్గా కూలిచ్చవేత కుట్రలో కూల్చిన సమాజ వ్యతిరేక శక్తులకు మద్దతిచ్చినవారు అవుతారని తెలియజేశారు. ఈ విషయాన్ని ఇప్పటికే కేంద్ర మైనార్టీ కమీషన్‌లో ఫిర్యాలు చేయడం జరిగిందని త్వరలో గవర్నర్‌ను కలసి ఈ విషయమై ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జోనల్ ఇన్‌చార్జ్ షేక్ నాగుల్‌మీరా, ఖుద్దూస్, బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు భాషా, కుమార్ గౌడ్, వెలగలేటి గంగాధర్, ఈదర శ్రీనివాసరెడ్డి, నాగరాజు యాదవ్, భక్తులు పార్వతి, షహీన, బాజీ, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
RACPC-II, డోర్ నెం.59-13-4, ఘంటశాలవారి వీధి,
గాయత్రి నగర్, విజయవాడ-520008, ఫోన్ నెం.: 0866-2469118

**(APPENDIX-IV) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క నెం.54) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, R.A.C.P.C-II (SAR WING),** గాయత్రినగర్, విజయవాడ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ లక్కంరాజు వినయ కుమార్ రాజు,** తండ్రి: సత్యనారాయణ రాజు, డోర్ నెం.48-3-28, ఫ్లాట్ నెం.502, సాయి శోభన అపార్ట్‌మెంట్స్, ఆయుష్ హాస్పటల్ వెనుక, శ్రీ రామచంద్ర నగర్, విజయవాడ-520008. **(హౌసింగ్ లోన్ అకౌంట్ నెం.39676405885)** వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 75,70,799/- (అక్షరాల డెబ్బై ఐదు లక్షల డెబ్బై వేల ఏడు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది:17-05-2022** నుండి భవిష్య వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.17-05-2022న** డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. సదరు నోటీసు ఋణగ్రహీతలకు బట్వాడా కానందున/ధృవీకరించబడలేనందున **తేది:29-05-2022న** నోటీసు వార్త మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో ప్రచురించడమైనది.

ఋణగ్రహీత/హామీదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.11-10-2022న స్వాధీనం** చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **రూ.75,70,799/- + తేది:17-05-2022** నుండి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఋణగ్రహీత ఏమైన మొత్తమును చెల్లించినచో సర్దుబాటుచేయబడును).

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

గుంటూరు, అశోక్ నగర్, మున్సిపల్ వార్డు నెం.28, బ్లాక్ నెం.18, టియస్ నెం.1984, గుంటూరు గ్రామ డి.నెం.10, 4వ లైన్, 4వ క్రాస్, పాత అస్సెస్మెంట్ నెం.6000/72/ఎ, కొత్త అస్సెస్మెంట్ నెం.18415, ప్రస్తుత అస్సెస్మెంట్ నెం.1021018415తోగల 109.0 చ॥గ॥లు లేదా 91.13 చ॥మీ॥లలో డోర్ నెం.5-60-2/37/5/1తోగల నివాస స్థలం శ్రీ లక్కంరాజు వినయ కుమార్ రాజు, తండ్రి: యల్.సత్యనారాయణ రాజు గారికి చెందినది. **(రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.5713/2020, తేది.24-09-2020, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ ప్రకారం). హద్దులు: తూర్పు:** తోకల వెంకటేశ్వర్లు గారి సరిహద్దు గోడ-49.0 అ॥లు, **దక్షిణం:** యస్.జి.రెసిడెన్సీ అపార్ట్‌మెంట్స్-20.0 అ॥లు, **పడమర:** యస్.జి.రెసిడెన్సి కొంతమేర మరియు యస్.జి.రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ కొంతమేర రోడ్డుకు వదిలినది-49.0 అ॥లు, **ఉత్తరం:** 8.3 అ॥ల వెడల్పు దారి-20.0 అ॥లు.

తేది : 11-10-2022 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# సమస్యలు పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త:** సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. నిడుబ్రోలులోని ముస్లీం స్మశానవాటిక చిన్నపాటి వర్షానికే వర్షపునీరు నిలిచి ఇబ్బంది కరంగా మారుతుంది. ఈ విషయాన్ని ముస్లీం నాయకులు ఎమ్మెల్యే కిలారి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే కిలారి స్మశాన వాటికను పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట అంజుమన్ కమిటి ఛైర్మన్ షేక్ మహమ్మద్(మాము),దాసరి నారాయణరావు, దేవరకొండ గోపి పలువురు ముస్లీం నాయకులు పాల్గొన్నారు.



ముస్లీం స్మశానవాటికను పరిశీలించి అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య నాయకులు

# విద్యార్థులకు అబ్దుల్ కలామ్ ఆదర్శనీయులు

**పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త:** విద్యార్థులకు మాజీ రా ష్ట్రపతి, శాస్త్రవేత్త ఎపిజె అబ్దుల్ కలామ్ ఆదర్శనీయులని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సూచించారు. మండల పరిధిలోని చింతలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలను భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఉమాదేవి, పలువురు ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలామ్ ఆశయసాధనకు కృషి చేయాలి

**పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త:** భారత మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఎపిజె అబ్దుల్ కలామ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని అబ్దుల్ కలామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అతి సామాన్యస్థాయి వ్యక్తులు కూడా ఉన్నత పదవులు నిర్వర్తించేందుకు అర్హులేనని నిరూపించిన ఘనత అబ్దుల్ కలామ్‌కే దక్కుతుందన్నారు. అబ్దుల్ కలామ్ మార్గం ప్రతి ఒక్కరికి అనుసరణీయమన్నారు. తొలుత అబ్దుల్ కలామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకటేశ్వరరావు, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), దాసరి నారాయణరావు, మోపర్తి ప్రమీల, అమిరినేని సాంబశివరావు, అంబటి వెంకటేశ్వరరావు, గేరా సంజీవ్, బొద్దులూరి రంగారావు తదితరులు పాల్గొన్నారు.



అబ్దుల్ కలామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిలారి నాయకులు

# దేశానికి ఎంటర్ ప్రెన్యూర్స్ కావాలి

**పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త:** ప్రస్తుతం దేశానికి ఎంటర్ ప్రెన్యూర్స్ కావాలని సైమ్ ఆటోమేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్ ఇన్నోవేషన్ ఎగ్జిక్యూటివ్, ఎండీ శ్రీనివాస్ చమర్తి అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం ఎంట్రపెన్యూర్ సెల్ ఆధ్వర్యంలో నేషనల్ ఇన్నోవేషన్ డే, భారతరత్న డాక్టర్ ఎపీజె అబ్దుల్ కలాం జన్మదినాన్ని పురస్కరించుకొని ఇగ్నిషన్-2కే22ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఇన్నోవేషన్ ఎండి శ్రీనివాస్ చమర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఎంటర్ ప్రెన్యూర్స్‌గా ఎదగాలంటే రీజనింగ్, అనాలసిస్, థింకింగ్, ఎవాల్యూయేషన్, రేషనల్ డెసిషన్ మేకింగ్ వంటి లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులు నిరంతరం తెలుసుకోవడం, ప్రయోగాలు చేయడం, లాజికల్ థింకింగ్ వంటివి చేయడం వలన లెర్నింగ్ పెరుగుతుందన్నారు. విద్యార్థులు దేశాన్ని అభివృద్ధి పథంలో నడపాలంటే సైన్స్ అండ్ టెక్నాలజీ, సోషల్ గ్రోత్, ఇంటెలెక్చువల్ గ్రోత్, ఎకనామిక్ గ్రోత్‌లో ముందంజలో ఉండేలా చూసుకోవాలన్నారు. విద్యార్థులు వారి వద్ద ఉన్న ఇన్వెన్షన్, ఇన్నోవేషన్ ఐడియాలను అమలుపరిస్తేనే అభివృద్ధి చెందగలమన్నారు. అనంతరం ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఎంటర్‌ప్రెన్యూర్ సెల్ డైరెక్టర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





# పేదలందరికీ పథకాల ఫలాలు దక్కాలి

**పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త:** పేదలందరికీ సంక్షేమ ఫలాలు దక్కాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పట్టణంలోని 15వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోశయ్య మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన అన్ని వాగ్దానాలను నెరవేర్చి జగన్మోహనరెడ్డి మాట తప్పని నేతగా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించారన్నారు. సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందుతున్నాయా..?లేదా..? అనే విషయాలను తెలుసుకొని అర్హులుంటే వారికి కూడా ఫలాలను ఇవ్వాలన్న ఉద్దేశంతోనే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా గడప గడపకు తిరిగి ఆయా కుటుంబాలకు జరిగిన ప్రయోజనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ, మునిసిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యక్కటి హనుమాన్ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ టివిఎస్‌ఎన్ ప్రసాద్, నాయకులు దాసరి నారాయణరావు, ఆకుల వెంకటేశ్వరరావు, యందేటి వెంకట సుబ్బయ్య, దేవరకొండ గోపి, యర్రంశెట్టి రామకృష్ణ, వట్టిప్రోలు రంగారావు, షేక్ సైఫుల్లా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తదితర నాయకులు, అధికారులు

# అబ్దుల్ కలామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- వైకాపా నాయకుడు నన్నపనేని అంకినీడు చౌదరి

**పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త:** అబ్దుల్ కలామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైకాపా నాయకుడు నన్నపనేని అంకినీడు చౌదరి అన్నారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని అబ్దుల్ కలామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా అబ్దుల్ కలామ్ ఈ దేశానికి చేసిన సేవలను ప్రజలు మరువలేరన్నారు. కృషి, పట్టుదలతో శ్రమిస్తే లక్ష్యాన్నిచేరుకోవచ్చని సూచించాం న్నారు. కలలు కనండి వాటిని సాకారం అయ్యేవరకు విశ్రమించవద్దని విద్యార్థులకు సూచించి స్ఫూర్తి నింపిన నాయకుడు అబ్దుల్ కలామ్ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా ముస్లీం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ వాహిదుల్లా, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు మొల్లా కరీమ్, ముస్లీం యూత్ నాయకుడు షేక్ నాజర్, నాగళ్ళ శ్రీనివాస్, మహేష్‌పాల్, బివిఎస్‌కృష్ణ, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# అతివేగంతో వాహనాలను నడిపి రోడ్డు ప్రమాదాలకు బలికావద్దు

**బాపట్ల, అక్టోబర్15, ప్రభాతవార్త:** అతివేగంతో వాహనాలను నడిపి రోడ్డు ప్రమాదాలకు బలికావద్దని అదే విధంగా ఇతరులను బలిచేయవద్దని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మనిషి ప్రాణం ఎంతో విలువైనదన్నారు. రోడ్డు ప్రమాదంలో ఎవరైనా మరణిస్తే అ వ్యక్తి పై అదారపడి జీవిస్తున్న కుటుంబం చిన్నా బిన్నం అవుతుందన్నారు. వివిధ సంఘటనల వలన సంబవించే మరణాల కంటే రోడ్డు ప్రమాదాల వలన మరణించే సంఖ్య అదికంగా ఉందన్నారు. అందువలన జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడం పై ప్రత్యేక దృష్టి సారించటం వలన మంచి సత్ఫలితాలు వచ్చాయన్నారు. జిల్లా వ్యాప్తంగా బ్లాక్ స్పాట్, యాక్సిడెంట్ ఏరియాలను గుర్తించి 74 ప్రదేశాల్లో పోలీసు అదికారులు ప్రతి శనివారం నో యాక్సిడెండ్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో బాగంగా రోడ్డు భద్రత నియమాలు పాటించని వాహన దారులకు చలానాలు విదిస్తున్నామన్నారు. నిబంధనలుపాటించని వారికి భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇటివల రోడ్డు ప్రమాదలు జరిగిన ప్రదేశాలను గుర్తించి అ ప్రదేశాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా వాహనాల వేగాన్ని నివారించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అతివేగంగా వాహనాలను నడిపి రోడ్డు ప్రమాదాలకు బలి కావద్దని మీ కోసం ఎదరుచూస్తున్న మీ కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని పరమిత వేగంతో ప్రయాణించాలన్నారు. ద్విచక్రవాహనం పై ప్రయాణించే వారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు.



జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

# ప్రజల రాష్ట్రపతి అబ్దుల్ కలాం

**బాపట్లరూరల్, , అక్టోబర్15:ప్రభాతవార్త:** క్షిపణి రంగంలో భారత దేశాన్ని పాశ్చాత్య దేశాల సరసన నిలబెట్టిన ఘనత ఎపిజె అబ్దుల్ కలాం కే దక్కుతుందని ఫోరంఫర్‌బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. అబ్దుల్ కలాం 91వ జయంతిని పురస్కరించుకుని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న కలాం విగ్రహానికి శనివారం ఫోంఫర్ బెటర్ అద్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిసి సాయిబుబు మాట్లాడుతూ మన దేశ రక్షణ సార్వభౌమత్వాన్ని సుస్థిరం చేయడంలో అబ్దుల్ కలాం ది అద్వితీయమైన పాత్ర అని అన్నారు. రాష్ట్రపతి పదవి చేపట్టినా సామాన్యుడిగా జీవితం గడిపిన కలాం అందరికి అదర్శప్రాయు డన్నారు. ఉన్నత విలువలకు ప్రతీక కలాం నిజాయితీ, నిరాడం బరత, నిస్వార్థం, నిష్కపటం అయన అభరణాలు అన్నారు. పేపర్ బాయ్‌గా జీవితాన్ని ప్రారంబించి అత్యున్నత భారత రాష్ట్ర పతిగా ఎదిగిన ఆయనప్రస్థానం స్ఫూర్తిదాయకం అని అన్నారు. ప్రజల రా ష్ట్ర పతిగా పనిచేసి పలువురి మన్నలను పొందారన్నారు. దేశంలోపేదరికం నిర్మూలన జరగాలని ఆయన అకాంక్షించారన్నారు. అవివాహితుడిగా అహర్నిసలు దేశం కోసం తన శక్తి యుక్తులను దారపోసిన ధన్యజీవి కలాం అన్నారు. అందుకే ఆయన జయంతిని అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించిందన్నారు. 2020 నాటికి భారత దేశాన్ని పేదరికం లేని ఒక అబివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి కలాం ఎన్నో ప్రణాళికలు రూపొందిం చారన్నారు. అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని అందుకున్న కలాం నిత్య కృషీవలుడన్నారు. పలుదేశ, విదేశవిశ్వవిద్యాలయాలు కలాంకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరంఫర్‌బెటర్ వేలులుగ ఏపిఎం బి.సురేష్, ఏ.రత్నరాజు, కిషోర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు..



అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఫోరంఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు

# దేశ ప్రగతికి బాటలు వేసిన మహా మనిషి అబ్దుల్‌కలాం

**కర్లపాలెం, , అక్టోబర్15, ప్రభాతవార్త:** దేశ ప్రగతికి బాటలు వేసిన మహా మనిషి అబ్దుల్‌కలాం అని హైవెండ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏసేబు అన్నారు. శనివారం అబ్దుల్ కలాం జయతి సందర్భంగా పాఠశాలలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలువేసి గణ నివాలులు అర్పించారు. ఈసందర్భంగా యేసేబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు దేశ సంపదని అవిద్యార్థులకు అబ్దుల్ కలాం ఆశయసాధనం అని కోనియాడారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు క్విజ్ కార్యక్రమం నిర్వహించి గెలుపొందిన వారికి పాఠశాల డైరెక్టర్ పెదమల్లు ఉదయచంద్రరావు విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపి, అనిత, లత, బాషా, రమణ, తదితరులు పాల్గొన్నారు.



# సజ్జానందు భవానికి హారిబాబు ఆర్ధిక వితరణ

**బాపట్లరూరల్, , అక్టోబర్15, ప్రభాతవార్త:** చదువులో అత్యంత ప్రతిభ కనపరుస్తూ అత్యుత్తమ ర్యాంకులు సాదిస్తున్న సజ్జా నందుభవాణి కి ఆర్ధిక నేపద్యంలో విద్యకు అటంకం కల్గకూడదనే ఉద్దేశ్యంతో తన వంతు సహాయంగా ఆర్ధిక సహాయాన్ని అందిచానని ఎన్టీఆర్ క్లబ్ సభ్యులు, బిఈసి ఉద్యోగి వంకాయలపాటి హారిబాబు అన్నారు. స్థానిక బీఈసీ కళాశాల ప్రాంగణంలో శనివారం ఇంటర్ విద్యలో 981 మార్కులు సాధించి, ఎపి ఎసెట్‌లో 3701 ర్యాంకు సాధించిన బవాణిని అయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా హారిబాబు మాట్లాడుతూ రేపల్లె మండలం ఇసుకపల్లి గ్రామానికి చెందిన బవాని పదవతరగతిలో 10కి 10 జిపిఏ, ఇంటర్‌లో 981 మార్కులు, ఎంసెట్‌లో 3701 రా ంక్యు సాధించిందన్నారు. బవాని బీమవరంలోని శ్రీవిష్ణు కళాశాల్లో కంప్యూటర్ సైన్సు అడి మ్షన్ పొందిందన్నారు. ఉన్నత చదువుకు అటంకం కల్గకూడదని బవానికి ప్రతి ఏటా పుస్తకాల కోసం ప్రతి ఏటా నాల్గు సంవత్సరాలు రూ. 5వేల రూపాయాలను అందిస్తున్నానన్నారు.

# ఉన్నత విలువలకు ప్రతీక అబ్దుల్ కలాం

**బాపట్ల, అక్టోబర్15:ప్రభాతవార్త:** క్షిపణి రంగంలో భారత దేశాన్ని పాశ్చాత్య దేశాల సరసన నిలబెట్టిన ఘనత ఎపిజె అబ్దుల్ కలాం కే దక్కుతుందని బిసి జాయింట్ యాక్షన్ కమిటి అద్యక్షులు గొర్ల శ్రీనివాసరావు అన్నారు. అబ్దుల్ కలాం 91వ జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయం వద్దగల కలాం విగ్రహానికి శనివారం బిసి జాయింట్ యాక్షన్ కమిటి అద్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ మన దేశ రక్షణ సార్వభౌమత్వాన్ని సుస్థిరం చేయడంలో కలాంది అద్వితీయమైన పాత్ర అని అన్నారు. రాష్ట్రపతి పదవి చేపట్టినా సామాన్యుడిగా జీవితం గడిపిన కలాం అందరికి అదర్శప్రాయుడన్నారు. ఉన్నత విలువలకు ప్రతీక కలాం నిజాయితీ, నిరాడంబరత, నిస్వార్థం, నిష్కపటం అయన అభరణాలు అన్నారు. అవివాహితుడిగా అహర్నిసలు దేశం కోసం తన శక్తి యుక్తులను దారపోసిన ధన్యజీవి కలాం అన్నారు. అందుకే ఆయన జయంతిని అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించిందన్నారు. 2020 నాటికి భారతదేశాన్ని పేదరికం లేని ఒక అబివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి కలాం ఎన్నో ప్రణాళికలు రూపొందించారన్నారు. అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని అందుకున్న కలాం నిత్య కృషీవలుడన్నారు. పలుదేశ, విదేశవిశ్వవిద్యాలయాలు కలాంకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు చేజర్ల సతీష్, సిద్దయ్య, చీమకుర్తి కృష్ణ ,వెంకట బాస్కరరావు, వెంకట ఫణికుమార్, వెంకటేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త:** పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మునిసిపల్ కార్మికులకు శనివారం కార్మికులకు ప్రతి సంవత్సరం ఇచ్చే సరుకులు, బట్టలు తదితరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ కోవిడ్ నేపథ్యంలో ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా పనిచేసిన కార్మికుల రుణం ఏమి ఇచ్చినా తీర్చుకోలేమన్నారు. ప్రతి పేదవాడి జీవన శైలిలో మార్పురావాలనే ఉద్దేశంతోనే సీఎం జగన్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులదే కీలకమన్నారు. అలాంటి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. కార్మికుల అవసరాలను తీర్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. మునిసిపల్ అధికారులు, కార్మికులు అందరూ ఐకమత్యంతో ముందుకు సాగితే పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దవచ్చనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యక్కటి హనుమాన్ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ టివిఎస్‌ఎన్ ప్రసాద్, నాయకులు దాసరి నారాయణరావు, ఆకుల వెంకటేశ్వరావు, బొద్దులూరి రంగారావు, మోపర్తి ప్రమీల, మల్లల రాజు, గేరా సంజీవ్, గోపి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సేవా గుణాన్ని అలవరచుకోవాలి

**పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతోపాటు సేవా గుణాన్ని కూడా అలవరచుకోవాలని నారాయణస్కూల్ ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్ సూచించారు. స్థానిక నారాయణస్కూల్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని శాంతోమ్ కరుణాలయంలోని పిల్లలకు, వృద్ధులకు వారికి అవసరమైన దుస్తులు, నిత్యావసరవస్తువులు అందజేశారు. ఈ సందర్భంతగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులే స్వయంగా నగదును సేకరించి, సేకరించిన ధనంతో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు, చిన్నారులకు ఆహారం, పండ్లు, బ్రెడ్స్, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ ఉపాధ్యాయులు సునీత, షేక్ రేష్మా, తేజస్వి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# మంత్రులపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

- వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య

**పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త:** జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు విశాఖ ఎయిర్‌పోర్టులో వైకాపా మంత్రులు జోగి రమేష్ ,ఆర్కే రోజా, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తదితరులపై జరిపిన దాడిని ఖండిస్తున్నామని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనసేన కార్యకర్తలు పార్టీ జెండాలతో వచ్చి, ఆ కర్రలతో మంత్రులు, నాయకులు, కార్యకర్తలపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. వైకాపా క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు శాంతి కాముకులని, జనసేన పార్టీ కార్యకర్తలు రెచ్చగొట్టినప్పటికీ తమ కార్యకర్తలు ఎక్కడా రెచ్చిపోకుండా సంయమనం పాటించారన్నారు. ఇలాంటి ఘటనలు జరగడం చాలా బాధాకరమన్నారు. విశాఖ ఎయిర్‌పోర్టులో జరిగిన దాడికి పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ కార్యకర్తలను అదుపులో పెట్టే విధంగా ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం సరైన విధానం కాదన్న విషయాన్ని పవన్ కళ్యాణ్ గుర్తెరగాలన్నారు.

# దంతాల పరిశుభ్రతపై అవగాహన అవసరం

- డాక్టర్ జోతిర్మయి

**పొన్నూరు, అక్టోబరు 15,ప్రభాతవార్త:** విద్యార్థులు దంతాల పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ ఎం.జోతిర్మయి సూచించారు. స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం హెల్దీలైవ్స్-హెల్దీ మైండ్స్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జోతిర్మయి మాట్లాడుతూ విద్యార్థులు రెండు పూటలా బ్రెష్ చేసుకోవాలన్నారు. తీపి పదార్థాలు తిన్నప్పుడు నోటిని శుభ్రంగా కడుక్కోవాలన్నారు. భోజనం చేసే ముందుకు పరిశుభ్రంగా చేతులు కడుక్కోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్ఎఫ్ఎన్ బాషా, డాక్టర్ అమృత, డాక్టర్ గాయత్రి స్పందన, డీన్ షేక్ జాని, శాంతి, శేఖర్ పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ ఆధర్శయూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు

**బాపట్లరూరల్, అక్టోబర్15, ప్రభాతవార్త:** ప్రెండ్స్ అధర్శ యూత్ అర్గనైజేషన్ అధ్వర్యంలో ముప్పవరపు మురళీ తండ్రి ముప్పవరకు చలపతిరావు ప్రదమ వర్ధంతి సందర్భంగా మురళీ అర్ధిక సహాయంతో బదిరులు పాఠశాల విద్యార్థులకు బోజనాలు ఏర్పాటు చేసినట్లు ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షులు షేక్ మహాబూబ్ సుభాని తెలిపారు. స్థానిక బదిరులు పాఠశాల్లో శనివారం విద్యార్థులకు భోజన ఏర్పాట్లు కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పవరపు చలపతి రావు ప్రదమ వర్ధంతి సందర్భంగా భధిరుల అశ్రమ పాఠశాలోని 150మంది విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేయడంజరిగిందన్నారు. విద్యార్థులకు మురళీ అర్ధిక సహాయంతో ఆర్గనైజేషన్ సహాకారంతో భోజనాలుఅ ందిచటం ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరావు, పాఠశాల ప్రిన్సిపల్ బి.ఆరుణ, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్బారావు, కార్యదర్శి బత్తుల సురేష్, ట్రెజరర్ సువర్ణరాజు, కిషోర్, శ్రీనివాసరావు, జంగందాసు, వేణుబాబు, చల్లా శ్రీకాంత్, దీపక్, నాగరాజు, చామర్తిసుబ్బారావు, నర్రాగోపి, తన్నీరు గోపి తదితరులు పాల్గొన్నారు.

# చేతులను ఎల్లపుడూ శుభ్రంగా ఉంచుకోవాలి

**నిజాంపట్నం, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ తమ చేతులను ఎల్లపుడూ శుభ్రంగా ఉంచుకోవటం వల్ల అనేక వ్యాధుల బారిన పడకుండా చూసుకోవచ్చని ఎంపిడిఓ నాగలక్ష్మి అన్నారు.



చేతుల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా మండలంలోని ఆముదాలపల్లి ఎంపియుపి పాఠశాల విద్యార్థులకు చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేతులను శుభ్రపరుచుకోకుండా ఆహారం భుజించరాదన్నారు. చేతులు శుభ్రంగా చేసుకోకపోతే చేతులద్వారా అనేక సూక్ష్మ జీవులు శరీరంలోకి చేరి అనారోగ్యాన్ని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం పందరబోయిన వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, సచివాలయ, మెడికల్ , హెల్త్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**కొల్లూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త:** పశు శాఖాపరమైన పథకాలను వినియోగించుకోవాలని పశు పోషకులకు బాపట్ల జిల్లా పశుసంవర్ధకశాఖ జిల్లా పాలనాధికారి ఎం హనుమంతరావు అన్నారు. శనివారం ఈపూరు రైతు భరోసా కేంద్రంలో నిర్వహించిన పశువిజ్ఞానబడి కార్యక్రమంలో ఆయన రైతు మిత్రులకు, పశుపోషకులకు పలు సూచనలు చేశారు. క్రాప పశువైద్యాశాలలో తనిఖీలు నిర్వహించి మాట్లాడుతూ వరదల వల్ల లంక గ్రామాలలోని పశువులకు, జీవాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, ఇబ్బంది కలిగినచో వెంటనే తగు చికిత్స చేయాలని సిబ్బందికి సూచించారు.



# సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది

## ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



**వినుకొండ, అక్టోబర్15, ప్రభాతవార్త:** గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 1వ వార్డు సచివాలయ పరిధిలో రెండవ రోజు శనివారం ఎమ్మెల్యే బొల్లా పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇప్పటి వరకు అందించిన లబ్ధి వివరాలు తెలియజేశారు. సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అన్ని హంగులతో వినుకొండ పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ వైకాపా నాయకులు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# కృషి, పట్టుదల ఉంటే ఎంతటి లక్ష్యాన్నైనా చేరుకోవచ్చు

**వినుకొండ, అక్టోబర్15, ప్రభాతవార్త:** విద్యార్థులు, యువత ఎప్పటికప్పుడు తమలోని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలను త్వరితగతిన అందిపుచ్చుకునే వీలుంటుందని తద్వారా మంచి భవిష్యత్ నిర్మించుకోవచ్చని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నందు స్కిల్ డెవలప్‌మెంట్ హబ్ కార్యక్రమం ప్రారంభానికి ఎమ్మెల్యే బొల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడే గుణం, కృషి, పట్టుదల ఉంటే ఎంతటి లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని చెప్పారు. స్కిల్ హబ్ కార్యక్రమంలో భాగంగా ఎంపికైన అభ్యర్థులకు వివిధ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ అందించి నేరుగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని వినుకొండ ప్రాంత నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డిఐసి జీఎం పి. వెంకటేశ్వర్లు, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బాజీబాబు, నవోదయ నోడల్ ఆఫీసర్ కె. సంజీవరావు, వైకాపా నాయకులు కౌన్సిలర్ చిన్నబ్బాయి, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు స్వెనోమ్ తదితరులు పాల్గొన్నారు.



# చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి




**వినుకొండ, అక్టోబర్15, ప్రభాతవార్త:** ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో స్థానిక వాసవి స్కూల్ నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. చేతులను భోజనానికి ముందు 20 సెకండ్ల పాటు చేతి మణికట్టు వరకు సబ్బుతో కానీ హ్యాండ్ వాష్ లిక్విడ్‌లతో కానీ పరిశుభ్రంగా కడగాలన్నారు. అపరిశుభ్రమైన చేతులతో ఆహార పదార్థాలు తింటే అనారోగ్యం పాలవుతామని తెలియజేశారు. సాధ్యమైనంత వరకు శానిటైజర్లు వాడాలని సూచించారు. కార్యక్రమంలో సీఓ స్రవంతి, ఆర్పి జయంతి, సౌభాగ్యలక్ష్మి, హెచ్‌ఆర్‌పి కృష్ణవేణి, జి. బుజ్జి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జెజవాడ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**వినుకొండ, అక్టోబర్15, ప్రభాతవార్త:** బెజవాడ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, ఆంగ్ల ఉపాధ్యాయులు బి.వి నాగేశ్వరరావు జిల్లా విద్యాశాఖాధికారి మేకతోటి వెంకటప్పయ్యను మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు డిఈవో అభినందించారు. కార్యక్రమంలో శావల్యాపురం జెడ్పి స్కూల్ హెచ్‌ఎం పులిపాటి శ్రీనివాసరావు, ట్రస్ట్ కో ఆర్డినేటర్ గువ్వల జోజయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా కలాం జయంతి వేడుకలు

**వినుకొండ, అక్టోబర్15, ప్రభాతవార్త:** మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాస్త్రవేత్తగా దేశానికి కలాం చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులు, యువతకు కలాం ఆదర్శనీయులని నిస్వార్థ, నిరాడంబర జీవితం గడిపిన గొప్ప వ్యక్తి కలాం అని పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షులు పి.వి సురేష్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి షమీం, లీగల్ సభ్యులు రామకోటేశ్వరరావు, బీసీ సెల్ అధికారి ప్రతినిధి సైదారావు, తెలుగు రైతు అధికార ప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు గన్నమనేని వెంకయ్య, పెసల వెంకటనారాయణ, యూత్ జానీ, కాళంగి శ్రీను, సుంకర శ్రీనివాసరావు, సౌదాగర్‌జానీ, న్యాయవాది సిద్దయ్య, మురికిపూడి నాసరయ్య, పువ్వాడ కృష్ణ, సోమేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# రక్షణ పరిశోధన రంగంలో అబ్దుల్ కలాం చేసిన కృషి ఎనలేనిది

**అమరావతి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** రక్షణ, పరిశోధనా రంగంలో అబ్దుల్ కలాం చేసిన కృషి ఎనలేనిదని జన చైతన్యసమితి కోఆర్డినేటర్ వెలితోటి అనీల్‌కుమార్ అన్నారు. అమరావతిలోని జనచైతన్య సమితి నైపుణ్య శిక్షణ కేంద్రంలో సంస్థ ఆధ్వర్యంలో శనివారం భారత పదకొండవ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఏపీజే అబ్దుల్ కలాం 91వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అనీల్‌కుమార్ మాట్లాడుతూ అను వైజ్ఞానిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి భారత క్షిపణుల పరిజ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అబ్దుల్ కలాం అని అన్నారు. జననం సాధారణంగా కావచ్చు కానీ మరణం ఒక చరిత్ర సృష్టించాలనే నినాదముతో అబ్దుల్ కలాం ముందుకు వెళ్ళేవారన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య సమితి ప్రతినిధులు ధారా నాగరాజు, ప్రసన్న, శ్రావణి, హాసిని, దయానా తదితరులు ఉన్నారు. ముందుగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అనీల్‌కుమార్, నాగరాజు

# పంట పొలాలకు వ్యవసాయ అధికారి సూచనలు

**పెదకూరపాడు, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** ఉరకెత్తిన పొలాల్లో మొక్కలు వెంటనే తేరుకోవడానికి లీటరు నీటికి 10 గ్రాముల యూరియా, 10 గ్రాములు పంచదార కలిపిన ద్రావణాన్ని వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని హెచ్‌ఓ శ్రీనిత్య అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ మొక్కలు వడబడి, తలలు వాల్చినట్లయితే లీటరు నీటికి ఐదు గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ కలిపిన ద్రావణం పిచికారి చేయాలని ఇనుప ధాతు లోపంతో మొక్కలు పాలిపోయినట్లు కనబడితే 10 లీటర్ల నీటికి 50 గ్రాములు అన్నభేదితో పాటు ఒక నిమ్మ చెక్కరసం కలిపి పిచికారి చేయాలన్నారు. కాపుతో ఉండి, వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదళ్ళ చుట్టూ మట్టిని ఎగదోయాలన్నారు. నేల అదునుకు వచ్చిన వెంటనే గొర్రు వేసి అంతరకృషి చేసినట్లయితే వెంటనే ఆరుతుందని, పై పాటుగా ఎకరానికి అదనంగా 30 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్, 200 కిలోల వేప పిండి వేయాలని హెచ్‌ఓ శ్రీనిత్య రైతులకు తెలియజేశారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం

**నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** ఏపిజె అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలాం విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ



అబ్దుల్ కలాం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి, మైనార్టీ నాయకులు

బహుముఖ ప్రజ్ఞాశీలి కలాం అని అన్నారు. ఆయన రచయితగా, గొప్ప శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా అందించిన సేవలు ప్రపంచానికే ఆదర్శమన్నారు. చిన్నారుల అత్యంత ఇష్టమైన వ్యక్తిగా కలాం ఉండేవారని తెలిపారు. ఎప్పుడు విద్యార్థుల వద్దకు వెళ్ళినా కలాం వారిని ప్రోత్సహించి ఉన్నత స్థానాలకు ఎదిగే విధంగా సందేశాలు ఇచ్చేవారని తెలిపారు. ప్రపంచ దేశాలు ఆయన పుట్టిన రోజును ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా నిర్వహిస్తున్నారన్నారు. పేపర్ బాయ్ నుండి రాష్ట్రపతిగా ఎదిగిన ఆయన ప్రయాణం ఎంతో గొప్పదని వివరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్.ఖాజావలి, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# గోనెపూడి, చింతలపాలెం గ్రామ మంచినీటి సమస్యకు పరిష్కారం

**నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** మండలంలోని గోనెపూడి, చింతలపాలెం గ్రామస్తులు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యకు శాశ్వతంగా సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పరిష్కరించిందని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గోనెపూడి గ్రామంలో పర్యటించిన ఆయన మంచినీటి పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా గోనెపూడి గ్రామానికి గురవాయపాలెం వద్ద నుండి మూడు నాలుగు కిలో మీటర్ల మేర వేసిన పైపులైన్ దెబ్బతిందన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా సిఎం వై.ఎస్.జగన్ ఆదేశాల మేరకు పైపులైన్ మరమ్మత్తులు, గ్రామంలో క్లోజ్డ్ ఫిల్టర్ బెడ్స్‌తో శుద్ధి చేసిన మంచినీటిని ఇంటింటికి పైపులైన్లు ఏర్పాటు చేసి అందిస్తున్నామన్నారు. గ్రామంలో 1600 మంది ఓటర్లు ఉంటే రూ.8 కోట్ల 50 లక్షలు వివిధ సంక్షేమ పథకాల ద్వారా అందించడం జరిగిందన్నారు. రూ.60 లక్షల వ్యయంతో చింతలపాలెం గ్రామానికి త్రాగునీటిని అందించేందుకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

# వైఎస్సార్‌సీపీ గర్జన ప్రజల కోసం కాదు

**నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త :**

వైఎస్సార్‌సీపీ వికేంద్రీకరణకు నిర్వహించిన గర్జన కార్యక్రమం ప్రజల కోసం కాదని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. ప్రజలు కోరుకుంది మూడు రాజధానులు కాదన్నారు. శనివారం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. జిల్లాలను మార్చి సాధించేది ఏమిటన్నారు. ప్రభుత్వ పాలన సక్రమంగా లేదని, పంచాయితీ నిధులను దారి మళ్ళించి సర్పంచ్‌లను రోడ్లు ఎక్కించారని తెలిపారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడం తెలుగుదేశం చేసిందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడం టిడిపి మాత్రమే చేయగల్గిందన్నారు. ప్రజల హక్కులపై కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారని స్పష్టమైందన్నారు. రాష్ట్రంలో సహజవనరులను వైకాపా ప్రజా ప్రతినిధులు దోచుకుంటున్నారని పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు.



మాట్లాడుతున్న జి.వి.ఆంజనేయులు

# పట్టణంలో మినీమహానాడు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ

**నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** పట్టణంలో ఈ నెల 19న నిర్వహించే మినీమహానాడును పురస్కరించుకొని శనివారం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నాయకత్వంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా కొనసాగి మినీమహానాడు ప్రాంగణం వరకు కొనసాగింది. ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ద్విచక్ర వాహనాలు, ఫోర్‌వీలర్స్‌తో పార్టీ పతాకాలను ఆవిష్కరించుకొని పాల్గొన్నారు. అరవింద్‌బాబు నాయకత్వం వర్ధిల్లాలని జిందాబాద్ తెలుగుదేశంపార్టీ అంటూ నినాదాలు చేశారు. మినీమహానాడును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబుతో పాటు పార్టీ నాయకులు వేములపల్లి వెంకటనరసయ్య, కొల్లి బ్రహ్మయ్య, కడియాల రమేష్, వాసిరెడ్డి రవి, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, మైనార్టీ, బిసి, ఇతర విభాగాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ ద్విచక్ర వాహన ర్యాలీని విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు అభినందనలు తెలిపారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ర్యాలీలో వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో యువకులు పాల్గొన్నారని తెలిపారు. పలు ప్రాంతాలలో మహిళలు హారతులు పట్టి ర్యాలీకి స్వాగతం పలికారని తెలిపారు. మినీమహానాడుకు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు హాజరౌతున్న నేపథ్యంలో పార్టీ నాయకత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని విజయవంతం చేసేందుకు ఉత్సాహంగా ముందుకు వెళ్తున్నారని తెలిపారు. ఇప్పటికే అన్ని గ్రామాలలో, వార్డులలో మినీమహానాడును విజయవంతం చేసేందుకు జరుగుతున్న ఏర్పాట్లకు సంబంధించి ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకుంటూ పార్టీ నాయకత్వం ముందుకుపోతుందని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.



# అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక హైటెక్ బస్సులు

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** ఏపిఎస్ ఆర్టీసీ నరసరావుపేట డిపో నుండి కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరి ప్రదక్షిణకు ప్రత్యేక హైటెక్ బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి శనివారం తెలిపారు. ప్రత్యేక బస్సు సర్వీస్ ఈ నెల 5వతేదీ రాత్రి 10 గంటలకు బయలుదేరుతుందన్నారు. శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురం, గోల్డెన్ టెంపుల్ దర్శించుకొని అరుణాచలం వెళ్తుందన్నారు. నరసరావుపేటకు 8వతేదీ ఉదయం 4 గంటలకు చేరుతుందన్నారు. సూపర్ లగ్జరీ బస్సుకు రూ.2750లు, అల్ట్రా డీలక్స్ బస్సుకు రూ.2650లు టిక్కెట్ ధరగా నిర్ణయించామన్నారు. ఇతర వివరాలకు : 7382896041 అనే నెంబర్‌ను సంప్రదించాలని డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి కోరారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి



**పెదకూరపాడు, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** మండల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలని సర్వసభ్య సమావేశంలో ఎంపిపి మీరయ్య అన్నారు. అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని లేనపక్షంలో ఉపేక్షించేది లేదన్నారు. ఈ సమావేశంలో ఎంపిటిసిలు, పలుశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణమ్మకు జలకళ

**అమరావతి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** అమరావతి లో కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతోంది. గత వారం రోజులుగా భారీ వర్షాల కారణంగా కురుస్తున్న భారీ వరద నీరుతో పవిత్ర పుణ్యక్షేత్రమైన అమరావతి కృష్ణ వేణమ్మ వరద నీరుతో జలకల సంతరించుకుంది. ఎగువ ప్రాంతమైన పులిచింతల ప్రాజెక్ట్‌కు భారీగా అధికారులు 16 గేట్లను ఎత్తివేసి నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేయటంతో అమరావతికి కృష్ణానది వరద నీటితో పరవళ్ళు తొక్కుతుంది. నీటి ప్రవాహాన్ని చూసేందుకు జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల నుండి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివచ్చి పొంగిపొర్లుతున్న కృష్ణవేణమ్మ స్వయగాలను వీక్షించి ఆనంద పర్వశ లవుతున్నారు. కృష్ణానదికి అధిక ప్రవాహం కారణంగా నది పరివాహ ప్రాంతంలోని లంక గ్రామాల ప్రజలను, పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.



# ఏపిజె అబ్దుల్ కలాం జయంతి

**అచ్చంపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** భారతరత్న అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని మాదిపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం నిర్వహించారు. కలాం 91వ జయంతిని పురస్కరించుకొని పాఠశాల ఛైర్మన్ షేక్.లాలు, హెచ్‌ఎం ఎం.వి.సుధారాణిలు పాల్గొని మాట్లాడారు. భారతజాతి గర్వించదగిన వ్యక్తి అబ్దుల్ కలాం అని తెలిపారు. సిఎం వై.ఎస్.జగన్ నాయకత్వంలోని ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను, పౌష్టికాహారాన్ని, వసతులు కల్పిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తెమ్మతల్లి దేవస్థానం డైరెక్టర్ మూడావత్ భద్రియా నాయక్, మాజీ ఎంపిటిసి తుమాటి సత్తయ్య, జిల్లా బిసి విభాగం జనరల్ సెక్రటరీ మునగాల శేషగిరిరావు, జిల్లా ఎస్.సి.విభాగం సెక్రటరీ చిట్యాల, దావీదు, జిల్లా మైనార్టీ విభాగం సెక్రటరీ షేక్.కరీం, మండల వైకాపా యూత్ విభాగం కొరివి నరేష్, తుమాటి లక్ష్మణ్, గ్రామ మాజీ వైకాపా అధ్యక్షుడు కంభాల ఏడుకొండలు, ఉమ్మడి గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి దేవరశెట్టి శ్రీనివాసరావు పాల్గొని భారతరత్న అబ్దుల్ కలాంకు ఘనంగా నివాళులర్పించారు.



# సిపిఐ జాతీయ మహాసభలకు రూ.లక్ష విరాళం

**నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** సిపిఐ జాతీయ మహాసభల సందర్భంగా మద్దుకూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మద్దుకూరి అశోక్ రూ.లక్ష విరాళాన్ని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణకు అందించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, మారుతీవరప్రసాద్, అజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు. మద్దుకూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైంటిస్ట్‌ల విగ్రహాలను పాఠశాలలకు అందజేస్తూ విజ్ఞాన అభివృద్ధికి కృషి చేస్తున్న అశోక్‌ను సిపిఐ నాయకులు ఈ సందర్భంగా అభినందించారు.

# చిన్నారులకు దుస్తులు, దుప్పట్ల పంపిణీ

**నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు గ్రామంలోని నీడ్స్ ఎన్‌జిఓ బాలికల హాస్టల్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి.పార్థసారధి, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాలడుగు వెంకటేశ్వర్లు, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ ఒట్టిజొన్నల బ్రహ్మరెడ్డిలు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. మంచి ఉద్యోగాలు సాధించి సమాజానికి ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్.ఐ.భక్తవత్సలరెడ్డి, కాకుమాను పేరిరెడ్డి, నంద్యాల సత్యనారాయణ, అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యాసంస్థల్లో అబ్దుల్ కలాం జయంతి

**నరసరావుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త :**

**కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో...** కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. కలలు కని వాటిని సాకారం చేసుకోవాలని విద్యార్థులకు వక్తలు పిలుపునిచ్చారు. ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లుతో పాటు వైస్ ప్రిన్సిపాల్ సతీష్‌బాబు, కృష్ణమోహన్, డి.సుమలత, నాగేశ్వరరావు, బాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

**ఈశ్వర్ కళాశాలలో...** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీవేరి లక్ష్మికాంత్ ముఖ్యఅతిథిగా కలాం జయంతి వేడుకలను నిర్వహించారు. ఛైర్మన్ షేక్.మీరావలి, కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్, ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిరుపేద కుటుంబం నుండి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన కలాం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. విద్యార్థులకు ఆయన ఒక స్ఫూర్తి అని పేర్కొన్నారు.

**శంకరభారతీపురం పాఠశాలలో...** శంకరభారతీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం బివిఎల్ వరప్రసాద్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు జరిగాయి. ఆయన జీవిత విశేషాలను ఈ సందర్భంగా హెచ్‌ఎం వివరించారు. అదే విధంగా ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంఇఓ జ్యోతికిరణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, నవీన్‌కుమార్, కోటేశ్వరరావు, బాబురావు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

**తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో...** తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పోస్టర్ ప్రజంటేషన్‌లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, మనోజ్‌కుమార్, జగదీష్ పాల్గొన్నారు.

**ఎన్ఇసి కళాశాలలో...**

నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కలాం జయంతి వేడుకల్లో ఎంఎస్ఎంఇ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకట్రావు నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసకుమార్‌తో పాటు కళాశాల ఛైర్మన్ ఎం.వి.కోటేశ్వరరావు, కార్యదర్శి మిట్టపల్లి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు నగదు పురస్కారాలను, ప్రశంసాపత్రాలను అందజేశారు.

# ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలాం జయంతి

**నకరికల్లు, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్, పీడిఎం, సమాచార హక్కు చట్టం ప్రచార వేదిక సంఘాల ఆధ్వర్యంలో కలాం జయంతి నకరికల్లులో శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు జాన్ అహ్మద్, గిరి , నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సైదా, షేక్.సైదా తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

**అమృతలూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పనిచేయాలని ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్ సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ షేక్ సుభానీ అధ్యక్షతన అమృతలూరు



పంచాయితీలో అధికారులు సిబ్బంది పనితీరు గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల అదేశాలు, ప్రజాప్రతినిధుల సూచనలు పాటిస్తూ వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డి మరియాదేవి, ఎఓ వి లోకేశ్వరి, సర్పంచ్ డి రాము, పంచాయితీ కార్యదర్శి బి అనిల్‌కుమార్, సచివాలయ కార్యదర్శి కె భాస్కరరావు, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సత్యనారాయణ మృతి పార్టీకి తీరనిలోటు

**కొల్లూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొరిపర్తి సత్యనారాయణ మృతి తీరనిలోటని మండల టిడిపి అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ అన్నారు. శనివారం కృష్ణనగర్‌లో సత్యనారాయణ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆయన కొనియాడారు. మృతుని కుటుంబానికి ఎల్లప్పుడు టిడిపి అండగా ఉంటుందని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న వరద ఉధృతి

**కొల్లూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త:** వరద ఉధృతిపెరుగుతున్న కారణంగా కొల్లూరు మండలంలోని అధికారులతో సమీక్షా సమావేశంను తహాశీల్ధార్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ సత్యనారాయణ రావులు నిర్వహించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో తహాశీల్ధార్ అధికారులతో మాట్లాడుతూ వరద ఉధృతి పెరుగుతున్నందున అధికారులు లంక



గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని, చేపల వేటకు వెళ్ళనీయరాదని అధికారులకు సూచించారు. వరదల కారణంగా ఎవరూ సెలవులు పెట్టటానికి వీల్లేదని ఆదివారం అందరు అధికారులు రావాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఐ శామ్యూల్ రాజీవ్‌కుమార్, ఆర్ఐ త్రివేణి తదితరులున్నారు.

## పరిశుభ్రత అందరూ పాటించాలి

**కొల్లూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త:**
చేతుల పరిశుభ్రత గురించి అంగన్‌వాడీ కేంద్రాలలో అవగాహన కల్పించామని కొల్లూరు సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి అన్నారు. శనివారం కొల్లూరులో అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు, తల్లిదండ్రులకు చేతుల పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. పోషక విలువలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

**తాడేపల్లి, అక్టోబరు 15, ప్రభాతవార్త :** భారత మాజీ రా ష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాంను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. శనివారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా తాడేపల్లి వైకాపా కేంద్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలాం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో



పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్, పలు కార్పోరేషన్ల ఛైర్మన్లు , నాయకులు, పాల్గొన్నారు.

## ప్రకాశం బ్యారేజికి పెరుగుతున్న వరద ఉధృతి

**తాడేపల్లి, అక్టోబరు 15, ప్రభాతవార్త :** ఎగువ ప్రాంతాల నుంచి కృష్ణానదికి భారీగా వరద నీరు చేరుతున్నందున దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ ఎండి డా.బిఆర్ అంబేద్కర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజికి ఎగువ ప్రాంతాల నుంచి 4.53లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా అంతే మొత్తంగా 70 గేట్లను ఎత్తి దిగువకు



నీటిని విడుదల చేస్తున్నామన్నారు. ప్రకాశం బ్యారేజి వద్ద 13 అడుగుల నీరు ఉందన్నారు. కృష్ణానది దిగువ ప్రాంతాల ప్రజలకు 1వ నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశామన్నారు. కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమ్తంగా ఉండాలని, వాగులు, వంకలు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని ఆయన సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ముంపుకు గురయ్యే ప్రాంతాలల్లో ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.

## రోటరీక్లబ్ ద్వారా కోటిరెడ్డి చేసిన సేవలు మరువలేనివి

### : ఎపిఎస్‌ఎమ్ఐడిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ చల్లా అనురాధ

**చిలకలూరిపేట, అక్టోబరు15,ప్రభాతవార్త:** రోటరీక్లబ్ ద్వారా కోటిరెడ్డి చేసిన సేవలు మరువలేనివి అని ఎపిఎస్‌ఎమ్ఐడిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ చల్లా అనురాధ అన్నారు. శనివారం స్దానిక రోటరీహాల్‌లో జరిగిన తియ్యగూర కోటిరెడ్డి ప్రథమ వర్ధంతి సభలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ సేవ చేయడంద్వారా ప్రజల హృదయాలలో చిరస్దాయిగా నిలిచిపోయిన వ్యక్తి కోటిరెడ్డి అని అన్నారు. ఈ సందర్బంగా సభకు అధ్యక్షత




వహించిన తాళ్ల అంజిరెడ్డి, మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, తేళ్ల సుబ్బారావు, తోటకూర వెంకటనారాయణ, రోటరీ జిల్లా అసిస్టెంట్ గవర్నర్ గల్లా సాంబశివరావు, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరక్టర్ వై రాధాకృష్ణరెడ్డిలు కోటిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని వ్యక్తంచేసారు. సభలో కోటిరెడ్డి చేసిన సేవలను గుర్తుతెచ్చుకొని కొనియాడారు. అనంతరం ఏడుగురు చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను కోటిరెడ్డి జ్ఞాపకార్ధం అందచేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి హరిదాసుల శ్రీనివాసరావు,ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మీ, కార్యదర్శి జయలక్ష్మీ, కందిమళ్ల అంజిబాబు, యశ్వంత్‌రెడ్డి, ఆలేటి ప్రసాద్, దండా లక్ష్మీనారాయణ, కాపు వెంకట్రావు, టి వెంకటేశ్వరరావు, ముత్తినేని వెంకటేశ్వర్లు, చిలుకూరి శ్రీనివాసరావు, వేమనరెడ్డి, మహేష్, రమణారెడ్డి, కరుణాకరరెడ్డి , కక్కెర నాగేశ్వరరావు, రోటరీక్లబ్ ఆఫ్ చిలకలూరిపేట, ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు,తియ్యగూర కోటిరెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

## కృష్ణానదికి వరద పెరుగుతోంది.. లంకవాసులు అప్రమత్తంగా ఉండాలి

**కొల్లిపర,అక్టోబరు 15 ప్రభాతవార్త:** కృష్ణానదికి వరద పెరుగుతోంది..అధికారులు అప్రమత్తమయ్యారు,4 లక్షల 17 వేల క్యూసెక్కుల నీటిని ప్రకాశం బ్యారేజి నుంచి దిగువకు విడుదల చేసారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహాశీల్ధార్ నాంచారయ్య విఆర్‌ఓలతో శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేసారు.కృష్ణానదిలో వరద ఉధృతి పెరుగుతుందని ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.ప్రతి ఒక్క విఆర్‌ఓ కృష్ణానది వరద ఉధృతి తగ్గేవరకు రేవుల్లో డ్యూటి చేయాలన్నారు.



తదనంతరం ఎస్ఐ రవీంద్రరెడ్డితో కలసి తహాశీల్ధార్ నాంచారయ్య మండలంలోని అన్నవరం,బొమ్మువానిపాలెం,కొల్లిపర,పిడపర్తిపాలెం,మున్నంగి వల్లభాపురం,అత్తలూరివారిపాలెం గ్రామాల పరిధిలోని రేవులను సందర్శించారు.వరద ఉధృతిని పరిశీలించారు.ఆ గ్రామాల్లో దండోరా వేయించి కృష్ణానది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసారు.పడవ నడిపే జాలర్లు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేసారు.

## కౌలు రైతుల సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**కొల్లిపర,అక్టోబరు 15 ప్రభాతవార్త:** తెనాలిలో నవంబరు 9 న జరిగే కౌలు రైతుల సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి పేర్కొన్నారు .శనివారం మండల పరిధిలోని వల్లభాపురం జగజ్జీవన్‌రామ్ విగ్రహం సెంటర్ వద్ద అత్తోట వీరయ్య అధ్యక్షతన కౌలు రైతులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ



ఆహార పంటలు పండిస్తూ వ్యవసాయ రంగంలో కీలక భూమిక పోషిస్తున్న వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు..రుణాలు అందకపోవటంతో తీరని అన్యాయం జరుగుతుందన్నారు.ప్రభుత్వ సాయం తగినంత అందక గత రెండు సంవత్సరాలలో మండలంలో వల్లభాపురం,కుంచవరం,పిడపర్తిపాలెం గ్రామాల్లో కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నాగానీ వారికి నష్ట పరిహారం ఇవ్వక పోవటం అన్యాయం అన్నారు.సమావేశంలో కౌలు రైతు సంఘం నాయకులు అత్తోట వీరయ్య,దోనేపూడి కస్సాపారీ,వల్లభాపురం సూర్యం,పరిమి ప్రకాశరావు,వల్లభాపురం చంద్రం,వల్లభాపురం మరియదాసు,జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ప్రత్యేకహోదా తేవడానికి గుర్తుకురాని గర్జన ఇప్పుడు ఎందుకు?

**మంగళగిరి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్రానికి ప్రత్యేకహోదా తేవడానికి,స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రకటన వెలువరించినప్పుడు గుర్తుకురాని గర్జన ఇప్పుడు ఎందుకు గుర్తుకు వచ్చిందని తెదేపా నాయకులు పోతినేని శ్రీనివాసరావు విమర్శించారు.మంగళగిరి టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు




మాట్లాడుతూ...విశాఖలో ఉత్తరాంధ్ర ప్రజలను రెచ్చగొట్టే విధంగా వైసీపీ శ్రేణులు విశాఖ గర్జన పేరిట సభ నిర్వహించడంపై మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు.అమరావతి ఆంధ్ర రాజధానిగా ఉండాలని దానిపై వెనుతిరిగే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని హైకోర్టు కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొన్నా,రాజ్యాంగ,న్యాయతలకు వ్యతిరేకంగా మూడు రాజధానులు ఎలా స్థాపించాలని యోచిస్తున్నారో జగన్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలి.ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి,గుంటూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు,తోట పార్ధసారధి,రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య,రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్,వేమూరి బాబు కళ్ళం రాజశేఖర్‌రెడ్డి,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,ఇట్టా భాస్కర్,యర్రగుంట్ల భాగ్యారావు,బైరబోయిన శ్రీనివాసరావు,తోట సాంబయ్య,తదితరులు ఉన్నారు.

## వేద పాఠశాలలో వెజిటబుల్ దినోత్సవం

**చిలకలూరిపేట టౌన్,అక్టోబరు15,ప్రభాతవార్త:** పట్టణంలోని వేద పాఠశాలలో శనివారం అంతర్జాతీయ వెజిటబుల్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్ శ్రీగిరి పెర్సిస్వరూప మాట్లాడుతూ మనం తినే ఆహారంలో ఎక్కువగా కూరలు చేర్చడం ద్వారా పోషకాలు అధికంగా ఉంటాయని, సంపూర్ణ ఆరోగ్యప్రధాయని కూరగాయలుఅని, సాత్విక ఆహారం అని తెలియచేశారు. పాఠశాల అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి మాట్లాడుతూ కూరగాయలు అనేవి ప్రకృతి



ప్రసాదిత ఔషదాలుఅని, అవే జీవితానికి ఔషదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్ధిని, విద్యార్ధులు కూరగాయల ప్రాముఖ్యత గురించి ముచ్చటైన ముద్దు ముద్ద మాటలతో చక్కగా వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి వాణి, వైస్ ప్రిన్సిపల్ షేక్ గౌస్, కోఆర్డినేటర్ అరుణ, ఇన్‌చార్జి టి నాగూర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు లోక్‌సత్తా పార్టీ 16వ వార్షికోత్సవం

### - హాజరుకానున్న జయప్రకాష్ నారాయణ

**చిలకలూరిపేట,అక్టోబరు15,ప్రభాతవార్త:**
లోక్‌సత్తాపార్టీ 16వ వార్షికోత్సవ వేడుకలు విజయవాడలో నేడు గుణదల మేరిమాత దేవాలయం వద్దనున్న రోటరీక్లబ్ హాల్‌నందు జరుగుతాయని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసు బానుప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా లోక్‌సత్తాపార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తు అనేక విజయాలు సాధించిందని అన్నారు. అవినీతిమయమైన రాజకీయాలను ప్రక్షాళన చేయుటకు యువత నీతివంతమైన భాద్యత తీసుకోవాలని కోరారు. ఈ వార్షికోత్సవ వేడుకలలో లోక్‌సత్తా పార్టీ జాతీయ అద్యక్షుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ హాజరవుతారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో సమస్యలు పరిష్కరించాలి

**చిలకలూరిపేట, అక్టోబరు15,ప్రభాతవార్త:**
పట్టణంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షానికి జాతీయ రహదారి మార్గంలో ఉన్న ఆర్‌టిసి బస్టాండ్ జలమయం అయినది. కొద్దిపాటి వర్షాలకే బస్టాండ్ జలమయమవ్వడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారు. ఆర్‌టిసి బస్టాండ్ లో ఉన్న రోడ్లన్ని గుంతల మయం కావడంతో ఎక్కడ గుంట ఉన్నదో, రోడ్డు ఉన్నదో అర్ధం కాని పరిస్దితి ఉన్నది. దానికి తోడు బస్సులు ఆగే ప్రాంతాలలో బురద కూడా ఉండటంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురవతున్నారు. ఆర్‌టిసి డియం ఈ సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించవలసినదిగా ప్రయాణికులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా వైకాపా పథకాలు

**మాచర్ల టౌన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సచివాలయాలను సీఎం జగన్ ఏర్పాటు చేసి అర్హులైన ప్రజలందరికీ అవినీతి రహితంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని సుద్దగుంతలలో గడపగపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకు వెళ్ళి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదాని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సీఎం జగన్ వెంట



ఉన్నారన్నారు. రాష్ట్రంలో కుల, మత, రాజకీయాలు చూడకుండా కేవలం అర్హతను బట్టి చిన్న, పెద్ద ప్రజలకు నేరుగా వారి ఖాతాలలో నగదు పడేలా చేస్తున్న సీఎం జగన్ అన్నారు. ఆయన అందిస్తున్న మంచి పథకాలను చూసి రాబోయే ఎన్నికలలో వైసిపిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుర్రి సాయి మార్కొండారెడ్డి, పోలూరి నరసింహరావు, కౌన్సిలర్లు పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం సేవలు మరువలేనివి.. పిఆర్కే

**మాచర్ల టౌన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**
డా॥ ఎపిజె అబ్దుల్ కలాం సేవలు మరువలేనివని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం డా॥ ఎపిజె అబ్దుల్ కలాం 92వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పిఆర్కే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డా॥ ఎపిజె అబ్దుల్ కలాం పేద కుటుంబంలో జన్మించినా, చదువు పై ఉన్న శ్రద్ధతో ఉన్నత చదువులు చదివి శాస్త్రవేత్తగా ఎదిగారన్నారు. దేశానికి ఎంతో సేవ చేసినందుకు అనేక పురస్కారాలు సాధించారన్నారు. రాష్ట్రపతిగా పదవి దక్కినా సామాన్యుని వలె, ఆడంబరాలు లేకుండా జీవించారన్నారు. ఈ కార్యక్రమంలో డా॥ ఎపిజె అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షులు షేక్



పాషావలి, జలీల్, మేడం నాగేశ్వరరావు, విడేల శ్రీనివాసరావు, శెట్టిపల్లి యలమంద తదితరులున్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొనటంతో ఆవులు మృతి

**మాచర్ల టౌన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**
పట్టణంలో గత కొంతకాలంగా ఆవులు విచ్చలవిడిగా రోడ్డు నడుస్తుంటాయి. పలు చోట్ల పడుకొని రోడ్డు కు అడ్డంగా ఉంటున్నాయి. వీటి వలన స్థానిక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అయినా కొందరు పట్టించుకోలేదు. శనివారం తెల్లవారుఝామున లారీ గుద్ది ఉండవచ్చునని పలువురు పేర్కొంటున్నారు. వాహనం గుద్దటంతో రెండు ఆవులు మృతి చెందినట్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు పట్టించుకొని ఆవులను గోశాలలో అప్పజెప్పాలని కోరుతున్నారు. అదే విధంగా ఆవులను రోడ్ల పైకి వదిలిన వారి పై జరిమానాలు, కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇటువంటివి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూరగాయల మార్కెట్ వద్ద ఎక్కువగా ఉంటున్నాయి.

## విజయపురిసౌత్‌లో పిఆర్కే ఆదేశాలతో ప్రారంభమైన కోతుల పట్టివేత

**విజయపురిసౌత్, అక్టోబర్ 15 ప్రభాతవార్త :**
ఎట్టకేలకు కోతుల పీడ విరగడ అయ్యింది. కొన్ని సంవత్సరాలుగా సంచి తీసుకొని బజారుకు వెళ్ళాలన్నా, ఒంటరిగా రావాలన్నా పిల్లలు, విద్యార్ధులు, పాఠశాల నుండి రావాలన్నా ఒకటే భయం. దెయ్యమో, భూతమో ఉంటదని కాదు కోతులు ఉంటాయని, అవును మీరు వినేది నిజమే కోతులు బాబోయ్ కోతులు. ఎక్కడ ఏ వీధి, ఏ ఇల్లు, ఏ వాకిలి చెప్పుకుంటూ పోతే ఇలా చాలానే ఉన్నాయి. అయితే ఎట్టకేలకు విజయపురిసౌత్ గ్రామస్తులకు ఒక శుభవార్త గత కొంతకాలంగా గ్రామంలో ప్రజలను ఇబ్బంది పెడుతున్న కోతుల సమస్యను గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రధాన సమస్యగా ప్రజలు చెప్పటంతో పాటు పలు మార్లు ప్రజలను గాయపరచడం జరిగిందని ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించిన ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ సహకారంతో నేడు గ్రామంలో కోతులు పట్టే కార్యక్రమం మొదలైంది. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కమ్యూనికేషన్ టవర్‌ను పరిశీలించిన ఎస్పీ

**దుర్గి, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** దుర్గి పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఉన్న కమ్యూనికేషన్ టవర్‌ను ఉమ్మడి గుంటూరు జిల్లా కమ్యూనికేషన్ ఎస్పీ రాజేశ్వరి శనివారం పరిశీలించారు.టవర్ పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. 2007లో పల్నాడు ప్రాంతంలో నక్సల్స్ ప్రాబల్యం ఎక్కువగా ఉన్న సమయంలో పోలీస్ వ్యవస్థకు సమాచారం కొరకు ఈ టవర్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. టవర్ నిర్మాణ సమయంలో లోపం కారణంగా టవర్ నుండి సమాచార వ్యవస్థ పనిచేయలేదు. తిరిగి టవర్‌ను పనిచేసేందుకు



మరమ్మత్తులు చేపట్టాలని ఉద్దేశంతోనే జిల్లాలో ఉన్న కమ్యూనికేషన్ టవర్లను పరిశీలించటం జరుగుతుందని ఎస్పీ రాజేశ్వరి తెలిపారు. టవర్‌కు చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని సూచించగా దానిని కూడా పరిశీలిస్తామన్నారు. ఆమె వెంట కమ్యూనికేషన్ డిఎస్పీ స్వామిబాబు, సి.ఐ సుజాత, కారంపూడి రూరల్ సి.ఐ జయకుమార్, సిబ్బంది ఉన్నారు.

## మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా పీపుల్స్ ప్రెసిడెంట్ ఏపిజే అబ్దుల్ కలాం

**విజయపురిసౌత్, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** మువ్వన్నెల జెండా పట్టుకొని మిస్సైల్ మెన్ అని నినాదాలు చేస్తూ స్థానిక అంబేద్కర్ కూడలి నందు డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం



చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా పీపుల్స్ ప్రెసిడెంట్ అని భారత ప్రజలు ఆరాధించబడుతున్న వ్యక్తి చదువుకొనే రోజులలో తన కుటుంబం చాలా ఆర్ధికంగా కృంగిపోయిందన్నారు. పోషణ కోసం సంవత్సరాలు పేపర్ బాయ్ లాగా చేస్తూ చదువు కొనసాగించారని, ఒకప్పుడు భారతదేశాన్ని హేళన చేసిన దేశాలే ఇప్పుడు భారతదేశాన్ని ప్రశంసిస్తున్నాయన్నారు. వీటన్నింటికి కారణం సతీష్ ధావన్, ఏపిజే కలాం ల కృషి అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ బాషా, వెంకటేష్, చిన్న, మురళి, జగీశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎయంజి వద్ద రోడ్డుపై ఉన్న చెత్త తొలగింపు కార్యక్రమం

**చిలకలూరిపేట, అక్టోబరు15,ప్రభాతవార్త:**
పట్టణంలో జాతీయ రహదారి మార్గంలో ఉన్న ఎయంజి వద్ద రోడ్డుపై చెత్త, మరియు నీరు పేరుకుపోయాయి. మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు ఆదేశాల మేరకు పారిశుధ్య సిబ్బంది శనివారం జెసిబి సాయంతో రోడ్డుపై ఉన్న చెత్తను, నీటిని తొలగించారు. ఈ కార్యక్రమంను డిఈఈ తోట వెంకటరమణ, శానిటరి ఇన్‌స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు.

# పుట్టిన వెంటనే ఇకపై ఆధార్, బర్త్‌సర్టిఫికెట్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** ఆధార్‌వ్యవస్థను మరింత విస్తృతం చేసేపనిలో భాగంగా యుఐడిఎ సంస్థ ఇక పుట్టిన వెంటనే ఆధార్ నమోదు, ధృవపత్రం జారీచేసేందుకు సిద్ధం అవుతోంది. ఆధార్‌కార్డు అంటే ఈరోజు మన సాధారణ గుర్తింపు, బ్యాంకింగ్ అవసరాల నుంచి ప్రభుత్వ పథకాల దాకా దేనికైనా ఆధార్ కావాల్సిందే.




దేశ వ్యాప్తంగా ఆధార్‌నమోదును విస్తృతంగా చేపట్టిన కేంద్ర ప్రభుత్వం అటు కొత్తగా సంస్కరణలు తీసుకువచ్చింది. కొత్తగా జన్మించే శిశువులకు ఆధార్ నమోదు విష యంలో ఇబ్బందులు పడకుండా బర్త్ సర్టి ఫికేట్లతోపాటే ఆధార్ నమోదుచేసేలా చర్యలు చేపట్టింది. ఇప్పటికే 16 రాష్ట్రాల్లో పిల్లలకు బర్త్‌సర్టిఫికేట్‌తోపాటే ఆధార్ నమోదుచేసి ఇచ్చేందుకు ఏడాదికింద తొలుత పైలట్‌ప్రాజెక్టును చేపట్టిన కేంద్ర ప్రభుత్వం తర్వాత వివిధ రాష్ట్రాలకు విస్తరించుకుంటూ వచ్చింది. ఇప్పటివరకూ సుమారు 16 రాష్ట్రాల్లో ఈవిధానం అమలుచేస్తుంటే త్వరలోనే మొత్తంగా దేశంలోని అన్ని రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో పూర్తిస్థాయిలో అమలుచేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈమేరకు విశిష్ట గుర్తింపుప్రాధికారసంస్థయుఐడిఎఐ ఏర్పాట్లుచేసింది. ప్రస్తుతం ఐదేళ్లలోపు వయసు ఉన్న పిల్లలకు ఆధార్‌నమోదుకోసం ఎలాంటి బయోమెట్రిక్ తీసుకోవడంలేదు. తల్లితండ్రుల ఆధార్‌నంబర్లు, చిరునామాలు పిల్లల ఫోటోనుమాత్రమే తీసుకుంటున్నారు. శిశువులకు ఆధార్‌విషయంలోనూ ఇదేవిధానాన్ని అనుసరించనున్నారు. బర్త్‌సర్టిఫికేట్ ఇచ్చే సమయంలోనే తల్లితండ్రుల ఆధార్‌తీసుకుని ఆ వివరాలు ఆధారంగా చిన్నారులకు ఆధార్‌జారీ చేయనున్నారు. పిల్లలు ఐదేళ్ల వయసుకు వచ్చాక బయోమెట్రిక్ నమోదుచేయించాల్సి ఉంటుంది. మళ్లీ 15 ఏళ్లు వచ్చాక బయోమెట్రిక్ వివరాలను విధిగా అప్‌డేట్‌చేసుకోవాలి.

# మూడోసారి అధ్యక్ష పదవి కోసం జిన్‌పింగ్ తహతహ



## నేడు చైనా కమ్యూనిస్టు పార్టీ సర్వ ప్రతినిధుల సభ

**బీజింగ్, అక్టోబరు 15:** చైనా కమ్యూనిస్టుపార్టీ సమావేశాలనుంచే ప్రస్తుత అధ్యక్షుడు జిన్‌పింగ్ మూడోసారి ఎన్నికయ్యేందుకు సన్నాహకాలు అన్నీ పూర్తి అయ్యాయి. ఐదేళ్లకోసారి జరిగే చైనా కమ్యూనిస్టుపార్టీ (సిపిసి) 20వ విడత సమావేశంలో ఆదివారంనుంచి ప్రారంభం అవుతున్నాయి. ఇప్పటికే ఈనెల 12వ తేదీ 400 మంది ప్రతినిదులతో జరిగిన అంతర్గత సమావేశంలోనే జిన్‌పింగ్‌మూడోసారి అధ్యక్షుడయ్యేందుకు అవసరమైన అన్ని ప్రామాణికాలపైనా చర్చలుజరిపారు. 2012నుంచి అధికారపగ్గాలు చేపట్టిన జిన్‌పింగ్ తనకు అనుకూలంగా రాజ్యాంగసవరణలు కూడా చేసేసారు. 2018లో పార్టీలో రెండుపర్యాయాలకంటే అధ్యక్షపదవి ఏ ఒక్కరూ చేయకూడదన్న నిబంధనను సవరించుకుని తనకు అనుకూలంగా మార్చుకున్నారు. చైనాలో అవినీతిపై ఉక్కుపాదం పేరిట జిన్‌పింగ్‌చేపట్టిన అవినీతి వ్యతిరేక జాతా అనేక మంది రాజకీయ ప్రత్యర్థులను అణిచివేసేందుకు జిన్‌పింగ్ ఉపయోగించారు. ఈ దశాబ్దకాలంలో సుమారు 48 లక్షలమంది అధికారులు సిబ్బందిపై చర్యలు తీసుకున్నారు. ఉన్నతస్థానాల్లో తనకు అనుకూలమైనావారిని నియమించుకోవడం, తనకు ప్రతికూలంగా ఉన్నవారిని అవినీతివిచారణ కేసులతో జైళ్లపాలు చేసారన్న ఆరోపణలు జిన్‌పింగ్ ఎదుర్కొన్నారు. ప్రపంచదేశాల్లో తిరుగులేని నేతగా జిన్‌పింగ్ కొనసాగుతున్నా స్వదేశంలో మాత్రం నిరసనలు ఎదుర్కొంటున్నారు. జీరో కొవిడ్‌పాలసీ వల్ల దేశంలో ఆర్థికవ్యవస్థ మందగించిందని, నిరుద్యోగం 19శాతానికిపెరిగిందన్న విమర్శలు వెల్లువెత్తాయి. భావప్రకటనా స్వేచ్ఛను అణిచి వేయడం, మీడియాను కూడా తన అధీనంలోకి తెచ్చుకోవడం వంటి చర్యలతో జిన్‌పింగ్ చైనాలో అత్యంత క్రూరంగా వ్యవహరించారని పరిశీలకుల అంచనా. ప్రస్తుతం 69 ఏళ్ల జిన్‌పింగ్‌తోపాటు ఇప్పటి వరకూ కొనసాగిన అందరు ఉన్నత స్థాయి నాయకులను కొనసాగిస్తారని అంచనా. ఆయనతోపాటు నెంబర్‌టూగా ఉన్న లి కెకియాంగ్‌కూడా మళ్లీ అధికారంలోకి వస్తారు. విదేశాంగమంత్రి వాంగ్‌యీని మాత్రం మారుస్తారన్న ప్రచారంజరుగుతోంది. చైనా రాజధానికి వాయవ్యంవైపున ఉన్న వంతెన మార్గాల్లో జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా బ్యానర్లను వేలాడదీసారు. కొవిడ్‌పాలసీపైనా, మరికొన్ని అంశాలపై జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలురాసారు. హైదియన్ జిల్లాలోని వంతెనపై ఈ బ్యానర్లు దర్శనమిచ్చాయి. యూనివర్సిటీలకు కేంద్రంగా ఉన్న ఈ జిల్లాలో ఆహారం, కొవిడ్‌పరీక్షలే కాదని, సంస్కరణలు ఎంతమాత్రం సాంస్కృతిక విప్లవం కాదని, స్వేఛ్ఛ అణచివేయడం కాదని, లాక్‌డౌన్లు స్వతంత్రతపై ఉక్కుపాదానికి నిదర్శనమని అనానరు. ఒక నాయకుడికి హుందాతనం కల్లబొల్లి హామీలు, అవాస్తవాలు కాదని, పౌరులు బానిసలు కాదన్న పేరిట నినాదాలురాసిన బ్యానర్లు లెక్కకుమించి వేలాడదీసారు. జీరోకొవిడ్‌పాలసీకి వ్యతిరేకంగాను, జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న బ్యాటరీ ఆధారిత లౌడ్‌స్పీకర్లు అనేకచోట్ల కనిపించాయి. ఈ సంఘటనలతో బీజింగ్‌లో భద్రతా చర్యలను మరింతపెంచారు. బీజింగ్‌లోని కొన్ని ప్రాంతాలను ఒకవిధంగా షట్‌డౌన్‌చేసారు. అనేక ఓవర్‌పాస్‌లవద్ద లెక్కకుమించిన పోలీసులు మొహరించారు. అవినీతినిర్మూలన కార్యాచరణకింద ఈ దశాబ్దంలో లక్షలాదిమందిపై చర్యలు తీసుకున్న జిన్‌పింగ్ ఆరుగురు సీనియర్ సెక్యూరిటీ అధికారులకు మరణ శిక్షను కూడా విధించారు. వారిలో ఒక మాజీ న్యాయశాఖమంత్రికూడా ఉన్నారు. దీనికితోడు ఇపుడు చైనాపై అమెరికాతోపాటు యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా గుర్రుగా ఉన్నాయి. భారత్, జపాన్‌తోపాటు ఈ దేశాలనుంచి కూడా ఎదురవుతున్న నిరసన ఇపుడు చైనా సార్వభౌమత్వానికిసైతం మచ్చతెచ్చేదిగా ఉందని కొందరిలో భావన కలుగుతోంది. రాజ్యాంగసవరణల ద్వారా జిన్‌పింగ్ అవసరమైతే శాశ్వత అధ్యక్షుడిగా కొనసాగే వెసులుబాటు ఇపుడు కలుగుతోంది. ముచ్చటగా ఇపుడు మూడోసారి జిన్‌పింగ్ అధ్యక్షపదవిని ఆశిస్తున్నారు. ఐదేళ్లకోపర్యాయజరిగే ఈ కమ్యూనిస్టుసమావేశాల్లోనే మిలిటరీ అధ్యక్షబాధ్యతలు, మొత్తం రక్షణరంగ బాధ్యతలను కూడా అధ్యక్షుడిగా నిర్ణయం జరిగాక జిన్‌పింగ్‌కు మళ్లీ సంక్రమిస్తాయి. ఇప్పటికే తనకు ప్రతికూలంగా వ్యవహరించిన మిలిటరీ అధికారులనుసైతం జిన్‌పింగ్ అత్యంత నిరంకుశంగా అణిచివేసిన సంగతి తెలిసిందే. మొత్తంగాచూస్తే జిన్‌పింగ్ మరోసారి చైనా అధ్యక్షుడుగా కొనసాగేందుకు శక్తివంచలేకుండా వ్యూహాలను అమలుచేస్తున్నారు. ఆదివారంనాటి సమావేశాల్లోనే చైనాపరంగా ఒకనిర్ణయం వెలువడుతుందని అంచనా. ఇపుడు ప్రపంచదేశాలన్నీ ఈ కమ్యూనిస్టుపార్టీఆఫ్‌చైనా ఐదేళ్లకోసారి జరిగే సమావేశాల తీర్మానాలకోసమే ఎక్కువ ఉత్కంఠతో ఎదురుచూస్తున్నాయి.



## ఎపి విభజనకు వైసిపి కూడా మద్దతు కాంగ్రెస్ సీనియర్‌నేత జైరామ్ రమేష్

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** ఆంధ్రప్రదేశ్ విభజనకు కాంగ్రెస్‌పార్టీయే కారణమని, ఎపిని కాంగ్రెస్ పార్టీ విభజించిందన్న వైసిపి రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు కేంద్రమాజీ మంత్రి జైరామ్ రమేష్ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర ఎపిలోప్రవేశిస్తున్న నేపథ్యంలో ట్విట్టర్‌ద్వారా విజయసాయి విమర్శలు చేసారు. ఎనిమిదేళ్లక్రితం ఎపిని కాంగ్రెస్ విభజించిన విషయాన్ని రాహుల్‌కు రాష్ట్రప్రజలు గుర్తుచేయాలని అన్నారు. ఎపిలో కాంగ్రెస్‌కు మిగిలింది ఏమీలేదని ఎద్దేవాచేసారు. విజయ సాయి వ్యాఖ్యలకు జైరామ్ రమేస్ కౌంటర్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ విభజనకు అనుకూలంగా అప్పటి కేంద్రహోం మంత్రి సుశీల్‌కుమార్‌షిండేకు వైసిపి లేఖరాసిందని చెప్పారు. 2012 డిసెంబరులో వైసిపి తరపున మీ సీనియర్‌సహచరులు లేఖరాసారని తెలిపారు. మీ పార్టీ అధినేత జగన్ ఆమోదంతోనే ఈ లేఖరాసారని వివరించారు. ఆవిషయం మీకు గుర్తులేదా అని ప్రశ్నించారు. మైసూరారెడ్డి, కెకెమహేంద్రర్‌రెడ్డిల సంతకాలతో ఉన్న లేఖను జైరామమ్‌రమేష్ ట్విట్టర్‌లోషేర్ చేసారు. అంతేకాదు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి మద్దతు తెలిపిన జగన్ అంటూ ఎకనమిక్ టైమ్స్‌లో వచ్చిన వార్తను కూడా జైరామ్ పోస్టుచేసారు. ఇపుడు వీటిపై ఏం చెపుతారు విజయసాయిజీ అంటూ ఎద్దేవాచేసారు.

## ప్రపంచదేశాల్లో 62.95 కోట్లకు పెరిగిన కేసులు 65.70 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 15:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు 63 కోట్లకు చేరుకుంటున్నాయి. శనివారం నాటికి 62.95 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 65.70 లక్షలమంది చనిపోయారు. మరో 41,688 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 60.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.12 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 19.30 లక్షలమంది చనిపోయారు. మరో 10,046 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.36 కోట్లకు పైగా నమోదుకాగా మరో 57.47 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడు తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.72 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 7873 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.12కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.64 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తంకేసులు 19.16 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 14.83 లక్షలమంది చని పోయారు. మరో 12, 485 మందిపరిస్థితి ఆందోళన కరంగా మారింది. రికవరీలు 18.57 కోట్లకు పైగా నమోదు కాగా మరో 45.14 లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.42కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.31 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లో చేరి సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 2,57,736 మందిచనిపోయారు. రికవరీలు 1. 20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.04,047 మంది ఇప్పటికీ మృత్యువుకు చేరు వగా ఉన్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.25 కోట్లమందికిపైగా క రోనా బాధిత లుంటే వారిలో 21,282 మంది చని పోయారు. రికవరీలు 1.23 కోట్లకు పైగా నమోదుకాగా మరో 1, 62, 128 మంది ఆసుపత్రుల్లో ఐసి యుల్లో కొనసాగుతున్నట్లు ఆదేశాలు ప్రకటించాయి.



## పన్నులకోత నిర్ణయం తప్పే బ్రిటన్ కొత్త ఆర్థిక మంత్రి జెరేమీ హంట్

**లండన్, అక్టోబరు 15:** బ్రిటన్‌కొత్తప్రధాని లిజ్‌ట్రస్ ప్రభుత్వం వివాదాస్పద పన్నులకోట ప్రణాళికలు ప్రకటించి తప్పుచేసిందని బ్రిటన్ కొత్త ఆర్థిక మంత్రి జెరెమీహంట్ పేర్కొన్నారు. దీనివల్లనే ఆర్థిక మార్కెట్లలో పతనం పెరిగిందని, అందువల్లనే తనకంటే ముందుపనిచేసిన ఆర్థికమంత్రి క్వాసి క్వార్టెంగ్‌ను తొలగించాల్సి వచ్చిందన్నారు. పన్నులపరంగా నిర్ణయాలు తీసుకునేముందు విస్తృత స్థాయిలో చర్చలుజరగాలని, సంపన్నులు పన్నుల చెల్లించగలిగే స్థితిలో ఉన్నపుడు వారికి పన్నురేటు కోత విధించడం పెద్ద తప్పిదమేనని హంట్ మీడియాకు వెల్లడించారు. ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన మొదటిరోజు విధులకు హాజరయ్యారు. గుడ్డిగా పన్నులకోత విధించడం ఆర్థిక వ్యవస్థకు మంచిది కాదన్నారు. కొన్ని పన్నులు పెరుగుతాయని, ప్రభుత్వ వ్యయం కూడా పెరుగుతున్నందున గతంలో తీసుకున్న సమస్యాత్మక నిర్ణయాలపై పునఃపరిశీలనచేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా బ్రిటన్ ఆర్థికవ్యవస్థను పూర్తిస్థాయిలోమెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటామన్నారు. అన్ని శాఖల్లోను ప్రభుత్వ వ్యయం పెరగదని, ప్రభుత్వశాఖలు వాటి సామర్థ్యం మేరకు నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కొన్ని పన్నులను ఎట్టిపరిస్థితుల్లోను తగ్గించలేమని, ప్రజలు కోరుకున్నంత సత్వరమే తగ్గించడం సాధ్యం కాదన్నారు. కొన్ని పన్నులు పెంచక తప్పదన్నారు. రానున్న రోజుల్లో కొంత కష్టతరమైన వాతావరణం ఎదుర్కొనక తప్పదని జెరేమీ హంట్ స్పష్టంచేసారు.

## మన బాహుబలి రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి అగ్రరాజ్యం ఉపగ్రహాలు

### ప్రయోగ వేదికకు క్షేమంగా చేరిన జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్ - 23 తెల్లవారుజామున ప్రయోగం - యూకేకు చెందిన 36 ఉపగ్రహాలు నింగిలోకి

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 15 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు బ్రిటన్‌కు చెందిన ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. ఒకప్పుడు అగ్రరాజ్యాలపై ఆధారపడిన మన అంతరిక్ష విజ్ఞానం ప్రస్తుతం ఆ దేశాల ఉపగ్రహాలను వారి అవసరాల కోసం ప్రయోగించగలుగుతున్నాం. పూర్తి వాణిజ్య ప్రయోజనం కోసం ఒకేసారి 36 యూకే ఉపగ్రహాలను మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి ఈ నెల 23న తెల్లవారుజామున ప్రయోగిస్తున్నారు. యూకేకు చెందిన గ్లోబల్ కమ్యూనికేషన్స్ నెట్‌వర్క్ వన్ వెబ్ సంస్థ ఇదివరకే మన ఇస్రోతో ఒప్పందం కుదుర్చుకొని ఉంది. ఒక్కోసారి 36 ఉపగ్రహాల చొప్పున మూడుసార్లు మూడు జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్ల ద్వారా ఈ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నాం. శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్‌పై ప్రస్తుతం యూకే ఉపగ్రహాల శ్రేణిని శీర్షభాగాన ఉంచుకొని మన బాహుబలి రాకెట్ జీఎస్ఎల్‌వీ మార్క్3 నింగికి నిచ్చెన వేయడానికి సిద్ధంగా ఉంది. శనివారం ఉదయం ఈ రాకెట్ ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ నుంచి లాంచ్ ప్యాడ్‌కు క్షేమంగా చేరుకుంది. షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్‌తో పాటు ఇతర శాస్త్రవేత్తలు, ఇస్రో అధికారుల సమక్షంలో రాకెట్‌ను లాంచ్‌ప్యాడ్‌కు తరలించారు. లియో బ్రాడ్‌బ్యాండ్ కమ్యూనికేషన్ శాటిలైట్లు వన్‌వెబ్ సంస్థ రూపొందిస్తోంది. గతంలో యూకేకు చెందిన ఉపగ్రహాలను ఫ్రెంచి గయానా నుంచి ప్రయోగించే వారు. అయితే ఈ వాణిజ్య మార్కెట్ మనకు దగ్గరైంది. భూమికి 550 కిలోమీటర్ల దూరంలోని వృత్తాకార కక్ష్యలో ఈ ఉపగ్రహాల శ్రేణిని విడిచిపెడితే దగ్గర దూరం నుంచి ఎక్కువ వేగం కలిగిన ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. గతంలో పెద్ద రాకెట్ల ద్వారా భూమికి 36వేల కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో కమ్యూనికేషన్ ఉపగ్రహాలను విడిచిపెట్టేవారు. అయితే ఇప్పుడూ దగ్గర దూరం కావడంతో సిగ్నల్స్ బాగా వస్తాయని వీటిని రూపొందించే వారు అంచనా వేస్తున్నారు. యూకే దేశ సమయాన్ని బట్టి మన కాలమానం అర్ధరాత్రి 12.07 గంటలకు ఈ రాకెట్ ప్రయోగం నిర్వహిస్తున్నారు. కేవలం 22 నిమిషాల వ్యవధిలో 36 ఉపగ్రహాలను ఒక్కొక్కటిగా అంతరిక్షంలో విడిచిపెట్టి ప్రయోగాన్ని పూర్తి చేసేలా ప్రణాళికలు రచించారు. ఈ ప్రయోగం విజయవంతమైన తర్వాత మరో రెండు జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్లను సిద్ధం చేసుకొని మిగిలిన 72 యూకే ఉపగ్రహాలను ప్రయోగించనున్నారు. ఇప్పటికే ఉపగ్రహాలను మోసుకెళ్లడానికి ఎస్ఎల్‌వీ, ఎఎస్ఎల్‌వీ, పీఎస్ఎల్‌వీ, జిఎస్ఎల్‌వి, జిఎస్ఎల్‌వి మార్క్3, ఎస్ఎల్ఎల్‌వి తరహా రాకెట్లను రూపొందించిన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ న్యూ జనరేషన్ లాంచ్ వెహికల్ నిర్మాణానికి శ్రీకారంచుట్టనుంది. పీఎస్ఎల్‌వీ రాకెట్ల తరహాలో ఈ సరికొత్త రాకెట్‌లో చిన్నదైన క్రయోమోటారును అమర్చి ప్రయోగించే అవకాశముంది. రాకెట్‌లోని కొన్ని దశలను తిరిగి పునఃప్రయోగం చేసుకునేలా దీన్ని రూపొందిస్తున్నారు. దీనివల్ల ఖర్చు, సమయం కలిసొస్తాయని, మన దేశీయ ఉపగ్రహాలతో పాటు వివిధ దేశాలకు చెందిన ఉపగ్రహాలను పదే పదే ప్రయోగించి వాణిజ్య లాభాలను ఆర్జించవచ్చని అంచనా వేస్తున్నారు. ఈలోగా ప్రైవేటు వారికి అప్పగించిన ఐదు పీఎస్ఎల్‌వీ రాకెట్ల నిర్మాణం కూడా పూర్తయి శ్రీహరికోట నుంచి వివిధ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రయోగించనున్నారు. హెచ్ఎఎల్, ఎల్అండ్‌టీ సంస్థలకు ఈ ప్రైవేటు రాకెట్ల తయారీని ఇస్రో, ఎన్ఎస్ఐఎల్‌లు అప్పగించి ఉన్నారు.



## టర్కీ బొగ్గుగనుల్లో పేలుడు, 40 మంది కార్మికుల మృతి

**అంకారా, అక్టోబరు 15:** ఉత్తర టర్కీలోని ఒక బొగ్గుగనిలో చోటుచేసుకున్న పేలుడులో మృతులసంఖ్య 40కి పెరిగింది. బొగ్గువెలికితీసేక్రమంలో మొత్తం 110 మంది కార్మికులు గనుల్లో పనిచేస్తున్నారు. టర్కీలోని అమస్రా పట్టణంలోని ప్రభుత్వపరిధిలో ఉన్న టిటికె అమస్రా మ్యూస్సీ ముదుర్లుగు మైన్ సంస్థలో ఈప్రమాదంచోటుచేసుకుంది. నల్లసముద్రంతీర ప్రాదేశిక ప్రాంతంలో ఈ పట్టణం ఉంది. బార్టిన్‌ప్రావిన్స్‌లోని




ఈ ప్రమాదంజరగడంతో కుటుంబాలన్ని వణుకుతున్న చలిలో తమ వారికోసం అలాగే వేచి ఉన్నాయి. అంతర్గత వ్యవహారాలమంత్రి సులేమాన్ సోయిలు మాట్లాడుతూ సుమారు 40 మంది చనిపోయినట్లు ధృవీకరణజరిగిందని, మరో 11 మంది తీవ్రంగా గాయపడితే వారిని ఆసుపత్రులకు తరలించామన్నారు. 58 మంది కార్మికులను అతికష్టంమీద గనులనుంచి బయటికిరాగలిగారని చెప్పారు. ఇక మిగిలినవారి పరిస్థితి తెలియరాలేదు. ఇంధనశాఖ మంత్రి ఫతీ డాన్‌మెజ్ మాట్లాడుతూ పునరావాసచర్యలు పూర్తి అయ్యాయని గనుల్లోని గ్యాలరీలో ఇప్పటికీ మంటలు చెలరేగుతున్నట్లు తెలిపారు. డజనుమందికిపైగా కార్మికులు ఈ గనుల్లో చిక్కుకున్నారని మంటలను ఆర్పివేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండేగుణం కలిగిన గ్యాస్ గనుల్లో కనిపించిందని, గనుల తవ్వకంలో రాపిడికి ఈ గ్యాస్ మండలి మంటలు చెలరేగినట్లు భావిస్తున్నట్లు డాన్‌మెజ్ చెప్పారు. పగటిపూట విధుల్లో ఉండే ఒకకార్మికుడు ఈ వార్త విని గనులవద్దకు పరిగెత్తానని, అక్కడ భయానక దృశ్యం కనిపించిందని, దాన్ని వర్ణించలేమని చెప్పాడు. వారంతా నాస్నేహితులని వారందరికీ కుటుంబంపై కలలు ఉన్నాయని 14 ఏళ్లుగా ఈ గనిలో కార్మికుడుగా పనిచేస్తున్నట్లు చెప్పుకొచ్చాడు. ప్రమాదం ప్రాంతంలో అంబులెన్స్‌లను సిద్ధంచేసారు. రక్షణబృందాలు ఆప్రాంతానికి తరలించారు. ఇతర ప్రావిన్స్‌లనుంచి కూడా అక్కడకెఉ చేరుకున్నాయని టర్కీ ఉపద్రవ నివారణ సంస్థ వెల్లడించింది. టర్కీ అధ్యక్షుడు రెసిప్ తయ్యిప్ ఎర్డొగాన్ అమాస్రా పట్టణాన్ని సందర్శించి పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. అలాగే ఈ సంఘటనపై రెచ్చగొట్టేవిధంగా ఆన్‌లైన్‌పోస్టులుపెట్టినందుకుగాను 12 మందిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. 2014లో ఒకపర్యాయం టర్కీలో ఇదేవిధంగాజరిగింది. 301 మంది చనిపోయారు. పశ్చిమ టర్కీలోని సోమా పట్టణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.



## బీహార్ సిఎంకు తృటిలో తప్పిన ప్రమాదం

**పాట్నా, అక్టోబరు 15:** బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌కు తృటిలో పెనుప్రమాదం తప్పింది. మరికొందరితోకలిసి ఆయన పడవలో ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదం సంభవించింది. గంగా నదిలో నిర్మాణంలో ఉన్న జెపిసేతు వంతెన పిల్లర్‌ను పడవ ఢీకన్నది. అయితే ప్రమాదంనుంచి అందరూ సురక్షితంగా బయటపడ్డారు. గంగానదిలో ఉన్న చాత్‌పూజా ఘాట్‌లను పరిశీలించేందుకు వెళ్లిన సమయంలోనే ఈప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఎవ్వరికీ ఎలాంటి హాని జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంపై పాట్నా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ పడవలో చిన్న సాంకేతిక సమస్య తలెత్త డంవల్ల ఈఘటన జరిగిందన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తోపాటు అందులో ఉన్న ఇతర ప్రముఖులు అందరినీ మరొక స్టీమ్‌బోట్‌లోకి తరలించామని కలెక్టర్ వివరించారు.

## అత్యంత ప్రమాదకర దేశాల్లో పాకిస్థాన్ ఒకటి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్

**వాషింగ్టన్, అక్టోబరు 15:** ప్రపంచంలోని అత్యంత ప్రమాదకర దేశాల్లో పాకస్థాన్ ఒకటని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ అన్నారు. పాక్ వద్ద ఉన్న అణ్వాయుధాల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాలిఫోర్నియాలో జరిగిన డెమోక్రటిక్



కాంగ్రెస్ ప్రచార కమిటీ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. చైనా, రష్యా, పాకిస్థాన్‌తో అమెరికా దౌత్య సంబంధాల గురించి వివరిస్తూ బైడెన్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ 1998 నుంచి అణ్వాయుధ ప్రయోగాలు జరుపుతోంది. పాక్ వద్ద ఉన్న అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదమున్నదని గత కొంతకాలంగా పాశ్చాత్య దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే రష్యా, చైనా వల్ల తమ దేశానికి ప్రమాదమున్నదని అమెరికా ఇటీవల విడుదల చేసిన తమ దేశ భద్రతకు సంబంధించిన వ్యూహ పత్రంలో పేర్కొన్నది.

పాకిస్థాన్‌కు ఎఫ్..16 యుద్ధ విమానాలకు మరమ్మతులు చేయడం, విడి భాగాలను సరఫరా చేయడం, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ ఆధునీకరణ, ఎలక్ట్రానిక్ పోరాట సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో సహాయ పడాలని గత నెలలో అమెరికా నిర్ణయించింది. ఈ ఒప్పందం విలువ 45 కోట్ల డాలర్లు. అమెరికా నిర్ణయం పట్ల భారత్ నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. దాంతో, అమెరికా వివరణ ఇచ్చింది. ఉగ్రవాదంపై పోరులో భాగంగానే పాక్‌కు తమ సహకారమందిస్తున్నామని తెలిపింది.

## షోపియాన్‌లో కాశ్మీరీపండిట్ కాల్చివేత

**కాశ్మీర్, అక్టోబరు 15:** దక్షిణ కాశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలోని చౌద్రీగుండ్‌ప్రాంతంలో మిలిటెంట్లు ఒక కాశ్మీరీ పండిట్‌ను కాల్చి చంపారు. బాధితుడి నివాసగృహంలోని పచ్చిక బయళ్లపై ఉగ్రవాదులు కాల్పులుజరిపారని ప్రాథమిక నివేదికలు వెల్లడించాయి. షోపియాన్‌లో చౌదరిగుండ్ పండ్లతోటకు వెళుతుండగా ఉగ్రవాదులు పౌరుడిపై కాల్పులుజరిపారని పోలీసులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న వెంటనే పోలీసులురక్షణ దళాలు ఆప్రాంతాన్ని చుట్టుముట్టారు. శోధన పురోగతిలో ఉందని తెలిపారు. బాధితుడిని తారక్‌నాథ్‌భట్‌కుమారుడు పూరన్‌క్రిషన్‌భట్‌గా గుర్తించారు. ఈ ఏడాదిలోనే కాశ్మీరీ మైనార్టీ వర్గానికి చెందిన అనేకమంది సభ్యులను మిలిటెంట్లు కాల్చి చంపారని, వీరిలో ఒక పాఠశాల ఉపాధ్యాయుడు, ప్రభుత్వ ఉద్యోగి కూడా ఉన్నట్లు భద్రతా బలగాలుప్రకటించాయి. తరచూ కాశ్మీరీ పండిట్‌లపై జరుగుతున్న దాడులతో భయకం పితుల వుతున్న నాలుగువేలమందికిపైగా కాశ్మీరీపండిట్‌లు రాష్ట్రం వీడివెళ్లిపోయేందుకు సంసిద్ధులవుతున్నారు. ఈహత్యల కారణంగా పండిట్లు తీవ్ర నిరాశలో ఉన్నారు. కాశ్మీర్‌లో తమ పిల్లల భవిష్యత్తు సందిగ్ధంగా ఉందని ఉపాధ్యాయుని హత్య మరింత కృంగదీసిందని వారు వాపోతున్నారు. ప్రభుత్వం కఠిన కార్యాచరణ అమలుచేయకపోతే భారీఎత్తున జమ్ముకి వలసపోవాల్సిందేనని వారంతా చెపుతున్నారు. శ్రీనగర్‌లోయలోనే ఈ తరహా మిలిటెంట్లప్రాబల్యం కాశ్మీరీ పండిట్లపై ఎక్కువ ఉంది. ఇప్పటికే ట్రాన్సిట్ క్యాంపుల్లో నివసిస్తున్న వారికి మరింతభద్రత కల్పించారు. కుపావరాలోని నట్నుసా, గందర్‌బల్‌లోని తుల్మల్లా, పుల్వామాలోని హాల్; బారాముల్లాలోని ఖాన్‌పూర్, అనంత్‌నాగ్‌లోని మట్టన్, కుల్గాంలోని వెస్సులో అన్ని క్యాంపులవద్ద కూడా భద్రత కట్టుదిట్టంచేసారు. ఇందిరానగర్, షేక్‌పోరాలోని పండిట్ ఉద్యోగుల ఇళ్లకు వెళ్లే మార్గాల్లో మొబైల్ బంకర్లు ఏర్పాటుచేసారు. 1990 మిలిటెన్సీ నేపథ్యంలో కాశ్మీరీ పండిట్లు భారత ఎత్తున వలసలుపోయారు. అప్పటిప్రధాని మన్మోహన్‌సింగ్ 2008లో పండిట్లను స్వస్థలాలకు తిరిగిరావడానికి ఒక ప్రణాళికరూపొందించారు. వసలదారులకు ఆరువేలకుపైగా ఉద్యోగాలిచ్చారు. 3800 మంది కాశ్మీర్‌లోని వివిధ విబాగాల్లో ఉద్యోగాల్లో జాయిన్ అయ్యారు. డిసెంబరు 2020 వరకూ ప్రశాంతంగానే ఉంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2421, మృతులు 8 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,26,427

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్15:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2421 కేసులు నమోదయ్యాయి. 8 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,26,427కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,70,935 మంది కోలుకోగా 26,618మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,874కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,26,797కి చేరగా, 79,75,667మంది వరకు కోలుకున్నారు. 1,48,371మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,16,187కి చేరింది. అందులో 67,40,124మంది కోలుకున్నారు. 71,290మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,66,542కి చేరింది. అందులో 40,23,300మంది కోలుకున్నారు. 40,292మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,88,449కి చేరింది. అందులో 35,46,178మంది కోలుకున్నారు. 38,048మంది మరణించారు.

# కార్మికులు అంకిత భావంతో పనిచేయాలి

## డిఆర్ఎం రమణారెడ్డి



**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** గుంతకల్లు రైల్వే డివిజన్‌లో నెలకొన్న కార్మిక సమస్యలను సృహుత్భావ వాతావరణంలో అంకిత భావంతో పనిచేయాలని డివిజనల్ రైల్వే మేనేజర్ కె.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో పర్సనల్ బ్రాంచ్ విభాగం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. రైల్వే కార్మికుడి సమస్యలైన పదోన్నతులు, సీనియారిటీ, బకాయిలు వంటి సున్నితమైన సమస్యలతోపాటు డివిజనల్ స్థాయిలో రైల్వే యాజమాన్యం పరిష్కరించగలిగే సమస్యలను తమ సమస్యగా భావించి ఎలాంటి జాప్యం చేయకుండా పూర్తి నిబద్ధతతో పనిచేసి సకాలంలో పరిష్కరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ, మురళీకృష్ణ, సీనియర్ డిపిఓ జయశంకర్‌చౌహాన్, డిపిఓ సెల్వకుమార్, ఏపిఓ కిశోర్‌కుమార్, రైల్వే ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధనరావు, సీనియర్ డిపిఓ కార్యాలయం చీఫ్ ఆఫీసు సూపరింటెండెంట్లు మల్లిఖార్జున, మాబూ, చీఫ్ వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్ నాగార్జున, పర్సనల్ బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. డివిజన్ పరిదిలోని రేణిగుంటలో నిర్వహించిన, హెచ్‌ఆర్ఎంఎస్, హెల్త్‌కేర్ క్యాంపు ప్రత్యేక కార్యక్రమాల్లో సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, సీనియర్ డిపిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా హెచ్‌ఆర్ఎంఎస్ వినియోగంపై అవగాహన ప్రత్యేక కార్యక్రమాన్ని హెల్త్‌కేర్ క్యాంపులను నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే స్బిబంది, ఉద్యోగ విరమణ గావించిన సిబ్బంద,ఇ పెన్షనర్లు వారివారి కుటుంబాలకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రైల్వే సిబ్బంది, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు, సంబంధిత విభాగాల అధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, ఆర్ఎస్ఎస్‌లతో దేశవిభజన ప్రమాదం



వేదికపై ప్రజలకు అభివాదం చేస్తున్న ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ, మాజీ సీఎం సిద్ధరామయ్య, డి.కె.శివకుమార్‌లు

## - ప్రజల్లో అభద్రత, నిరుద్యోగుల్లో ఆందోళన..

### బళ్లారి బహిరంగసభలో రాహుల్‌గాంధీ

**బళ్లారి, అక్టోబర్15, ప్రభాతవార్త ;** బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు హింసాత్మక ధోరణి కలిగి ఉన్నాయని, వీటి నుంచి దేశవిభజన ప్రమాదం పొంచి ఉన్నదని, దేశభక్తి పేరిట దేశవ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నాయని, అందుకే తమ యాత్రకు భారత్ జోడో అని నామకరణం చేసినట్లు ఏఐసీసీ నాయకుడు రాహుల్‌గాంధీ తెలిపారు. శనివారం భారత్ జోడో యాత్ర బళ్లారికి చేరుకున్న నేపథ్యంలో స్థానిక మున్సిపల్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. భారత్ జోడో యాత్రలో విభిన్న ధర్మాలు, జాతులకు చెందిన వేలాది మంది వృద్ధులు, యువకులు, పిల్లలు, మహిళలు కలిసిగట్టుగా తనతో కలిసి అడుగులు వేస్తున్నారని, ఈ యాత్రలో ఎటువంటి ద్వేషం, హింస కనబడదని పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రం పొడవునా ప్రజల నుంచి తన జోడో యాత్రకు అపూర్వమైన మద్దతు లభించిందని చెప్పారు. కన్యాకు మారి నుంచి కాశ్మీర్ వరకు తమ యాత్ర కొనసాగుతుందని తెలిపిన ఆయన, 3570 కి.మీ. ప్రయాణం భారత్ జోడో యాత్ర ఉంటుందని, కేరళ మీదుగా కర్ణాటకలోకి చేరుకుందని, తొలుత ఇంతదూరం జోడోయాత్ర కొనసాగించడం తేలికైన విషయం కాదని భావించాను. రోజులు గడిచే కొద్దీ ఏదోశక్తి తనను మరింత ఉత్సాహవంతంగా పాదయాత్ర చేసేందుకు కారణమయ్యిందని, ఇందుకు కర్ణాటక ప్రజలు తన అడుగులతో అడుగులు వేస్తూ తనకు సహకరించడం తాను చేసుకున్న పుణ్యకార్యమని చెప్పారు. యాత్ర దారి పొడగునా వేలాది మంది విద్యార్థులు, యువకులతో సంవాదం జరిపినట్లు, విద్యాభ్యాసం తర్వాత వారికి ఉద్యోగాలు లభించే నమ్మకంలేదని వాపోయానని, దేశంలో 45 సంవత్సరాల చరిత్రలో నిరుద్యోగ సమస్య తీవ్రమైన సమస్యగా మారిందని, ప్రధాని మోదీ ప్రతి యేడాది 2 కోట్ల ఉద్యోగాల కల్పన చేస్తామని చెప్పారన్నారు. అయితే ఉద్యోగాలు ఎవరికి ఇవ్వలేదు కదా, బదులుగా ఉన్న ఉద్యోగాలు కోల్పోయి వీధినపడి కుటుంబాలు ఛిద్రం కావడానికి మోదీ కారకులయ్యారని రాహుల్‌గాంధీ ఆక్రోశం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 2.5 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఎందుకు ఖాళీ ఉన్నాయి? అని ప్రశ్నించిన ఆయన, నోట్ల రద్దు, జీఎస్టీ, కోవిడ్ సందర్భంలో విధించిన లాక్‌డౌన్ తదితర విధానాల కారణంగా దేశంలో 12.5 కోట్ల మంది నిరుద్యోగులుగా మారారన్నారు. రాష్ట్రంలో పోలీసుశాఖలో ఎస్ఐగా చేరాలంటే రూ.80 లక్షలు లంచం ఇచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇంతకన్నా అవినీతి, కుంభకోణం మరెక్కడైనా ఉన్నదా? అని ప్రశ్నించారు. సహకార బ్యాంకులు, అసిస్టెంట్, లెక్చరర్ల పోస్టుల నియామకాల్లో అక్రమాలు జరిగాయని, రాష్ట్ర ప్రభుత్వంలో ఏ పని జరగాలన్నా 40 శాతం చెల్లించుకోవాలన్న రూల్ బీజేపీ ప్రభుత్వం వారు పెట్టారన్నారు. దేశంలో నిరుద్యోగం తాండవిస్తోందని తెలిపిన ఆయన, నిత్యావసర సరుకులధరలు ఆకాశాన్ని అంటడంతో పాటు వంటగ్యాస్ రూ.400 నుంచి రూ.1000కి చేరిందని, చమురు ధరలు విపరీతంగా పెంచారని, రైతుల ఎరువులకు 5 శాతం, ట్రాక్టర్లపై 12 శాతం, క్రిమినాసక మందులకు 18 శాతం పన్ను విధించారన్నారు. రైతులకు కనీస మద్దతు ధర లభించడంలేదని విమర్శించారు. రాష్ట్రంలో దళితులపై దౌర్జన్యం కేసులు 50 శాతానికి పైగా పెరిగాయని తెలిపిన ఆయన, దళితు ప్రజల అభివృద్ధికి లభించాల్సిన రూ.8 వేల కోట్లను ఇతర కార్యాలకు వినియోగించారని కళ్యాణ కర్ణాటక ప్రాంతానికి ప్రత్యేకస్థాన మానం కల్పించేందుకు బీజేపీ ప్రభుత్వం నిరాకరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగానికి సవరణ తీసుకొచ్చి ప్రత్యేక స్థానమానం కల్పించిందన్నారు.

# వివేకా హత్య కేసులో రాష్ట్ర ప్రభుత్వం రక్షణ ఇవ్వలేదా: సుప్రీం కోర్టు

**విజయవాడ ,అక్టోబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు సాక్షులకు ప్రాణహని ఉందని,రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించలేని సి ్థతిలో ఉందనే పిటిషన్‌పై దేశ అత్యున్నత న్యాయస్థానం(సుప్రీంకోర్టు) విచారించింది.వివేకానందరెడ్డి హత్య కేసులో రక్షణ లేదని ఆయన కుమార్తె సునీత ఈ పిటిషన్‌ను దాఖలు చేసారు.అంతేకాకుండా విచారణను రాష్ట్రం వెలుపల జరిపించాలని ఆమె కోరారు.సాక్షులకు తగిన రక్షణ కల్పించే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం తరుపున జరగడం లేదని సునీత తరపు న్యాయవాది సుప్రీం కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.ప్రభుత్వ న్యాయవాది ఈ కేసు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 1+1 భద్రత కల్పిస్తున్నట్లు ధర్మాసనం దృష్టికి తీసుకుని వెళ్ళారు,రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసుకు సహకరిస్తోందా? అని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది.సాక్షులకు 1+1 భద్రత సరిపోతుందా? ,దీని బట్టే ఈ కేసులో దర్యాప్తు ఏ విధంగా ముందుకు పోతుందో తెలుస్తోందని ధర్మాసనం వ్యాఖ్యానించింది..కేసులోని తీవ్ర ఆరోపణల మేరకు వ్యవహరిస్తున్నారా? అని సుప్రీంకోర్టు నిలదీసింది. ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని,రెండు రోజులు అందుకు వ్యవధి కావాలని కోరారు.కౌంటర్ దాఖలు చేసేందుకు సీబీఐ సైతం అత్యున్నత న్యాయస్థానాన్ని గడువు కోరింది.ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఈ నెల19న వింటామని ధర్మాసనం వెల్లడించింది.కేసు విచారణను వాయిదా వేసింది.

# నాటకాలు ఆడటంలో చంద్రబాబు సమర్థుడు : అంబటి రాంబాబు

### టాక్‌షోలో జనానికి అబద్ధాలు చెప్పి వెన్నుపోటు రక్తపు మరకల్ని తుడిచే ప్రయత్నం చేసారు

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్త ప్రతినిధి:**టిడిపి అధినేత చంద్రబాబు,టిడిపి నేత నారా లోకేష్,హిందూపురం ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణలపై మంత్రి అంబటి రాంబాబు అసక్తికర వ్యాఖ్యలు చేశారు.అన్‌స్టాపబుల్ షోలో చంద్రబాబు చెప్పినవన్నీ పచ్చి అబద్దాలన్నారు.ఎన్టీఆర్ కాళ్ళు చంద్రబాబు పట్టుకున్నాడో లాగేసాడో చరిత్ర మరిచిపోలేదన్నారు.ఆహ ఓటీటీపై వచ్చే టాక్ షోపై చంద్రబాబు,బాలకృష్ణ,లోకేష్‌లు నాటకాన్ని రక్తి కట్టించాలని చూసారన్నారు.27 ఏళ కితం వెన్నుపోటు రక్తపు మరకలను బావ,బావమరుదులు కలిసి తుడిచే ప్రయత్నం చేసారన్నారు.ఇంతవరకు ఒక్క రాజకీయ నాయకుడు కుడా హజరకాని టాక్‌షోకు చంద్రబాబు హాజరయ్యారో ,అది ఆయనకు రాజకీయంగా ఆయన ఎంత వరకు పనికోస్తుందో ఆయనకే తెలియాలన్నారు, చంద్రబాబుపై సంచలన విమర్శలు సైతం గుప్పించారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బాల ్రకృష్ణ అసమర్థుడు, అమాయకుడు, కుట్రలు,కుతంత్రాలతో అందలం ఎక్కిన వ్యక్తి చంద్రబాబు,వెన్నుపోటు రక్తపు మరకను తుడుచుకునే ప్రయత్నం చేస్తున్నారని, టాక్‌షోతో చంద్రబాబు మరింత దిగజారిపోయారని, టిడీపి నేత నారా లోకేష్ హాస్యనటుడు లాంటి వ్యక్తని, చంద్రబాబు తన స్వార్థం కోసమే టాక్‌షోకు హాజరయ్యారని ఆయన విమర్శలు గుప్పించారు.న వినకపోతే జుట్టుపట్టుకుని లాగామని చంద్రబాబు అంటే...అది న్యాయమే,ధర్మమే అని బాలకృష్ణ అంటున్నారని, ఎన్టీఆర్ మరణం కరెక్ట్ అని మీరంటుంటే జనం నమ్మాలా? లోక కళ్యాణం కోసమే ఎన్టీఆర్‌ను దించేశారా? చంద్రబాబు...ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు మీరు ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ ఎన్టీఆర్ మరణించకపోయి ఉంటే నీ పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నలు సంధించారు. ఈ క్రమంలోనే అమరావతి పాదయాత్ర గురించి స్పందిస్తూ,చంద్రబాబు ఫేక్ యాత్రను చూసి ఉత్తరాంధ్ర ప్రజలు చైతన్యవంతమయ్యారని, పోరాటపటిమను పెంచుకుంటున్నారని,టిడిపి చేసిన తప్పిదాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.పోగాలం దాపురించడంతోనే తన కుమారిడితో కలిసి చంద్రబాబు ఆ టాక్‌షోకు హాజరయ్యారన్నారు.మూడు గంటల పాటు కాళ్ళు పట్టుకుని బతిమాలినా ఒప్పుకోలేదని,అందుకే జుట్టుపట్టుకుని లాగేసాననే పరోక్షంగా తన రాక్షస స్వాభావాన్ని చంద్రబాబు వెల్లడించారన్నారు. వైస్రాయ్ హోటల్ దగ ్గర ఎన్టీఆర్‌నూ చెప్పులు వేయడం సమంజసమేనని బాలయ్య చెప్పడం దౌర్భాగ్యమన్నారు.ఎన్టీఆర్ మరణించి ఉండకపోతే మీ బతుకు ఏమై ఉండేదని ప్రశ్నించారు.మీ స్నేహితుడు ఎవ్వరని అడిగితే.రాజశేఖరరెడ్డి తాను కలిసి తిరిగే వాళ్ళమని చంద్రబాబు చెప్పాడన్నారు.మరి ఆయన వెంట తిరుగుతూ ఖర్చుల కోసం చంద్రబాబు డబ్బులు తీసుకునే వాడని ఆ విషయం ఎందుకు చెప్పలేదన్నారు.బాబు తన అధికారంలో ఉన్నప్పుడు వైఎస్సార్ విగ్రహాలు ఎందుకు తొలిగించావని ప్రశ్నించారు.బిడ్డల సరిగ్గా చూడనందున ఎన్టీఆర్ లక్ష్మీపార్వతి దగ్గరయ్యారన్నారు. బాలకృష్ణకు దమ్ముంటే లక్ష్మీ పార్వతిని ఈ టాక్ షోకి పిలవాల్సిందన్నారు.

# లోన్ యాప్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి : డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇటీవల కాలంలో డిజిటల్ ప్లాట్‌ఫారం ద్వారా లావాదేవీలు జరుపుతున్న వారి సంఖ్య పెరుగుతోందని రాష్ట్ర డిజిపి వి.రాజేంద్రనాథ్‌రెడ్డి వ్యాఖ్యానించారు,రుణయాప్‌లపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పలు అంశాలను వివరిస్తూ డిజిటల్ ప్లాట్ ఫారం ద్వారా అనేక నేరాలు పెరుగుతున్నాయన్నారు. అక్రమ ఆప్ రుణాలు,సుక్ష్మ క్రెడిట్లను అందచేయడం ముఖ్యంగా బలహీనమైన,తక్కు ఆదాయ వర్గాలకు అధిక వడ్డీ రేట్లు,ప్రాసెసింగ్,దాచిన ఛార్జీలతో లోన్లు ఇచ్చి బ్లాక్‌మెయిలింగ్,నేరపూరిత బెదిరింపులతో కూడిన దోపిడీ,రికవరీ పద్ధతులకు పాల్పడుతున్నారని తెలిపారు. అక్రమ రుణ యాప్ ద్వారా వేలల్లో అప్పులు తీసుకొని లక్షల్లో దోచేస్తూ అప్పు ఎంత తీర్చినా సరిపెట్టుకోకుండా మరిన్ని రుణ యాప్‌లు డౌన్‌లోడ్ చేయించి వారికి చిన్న చిన్న అప్పులిస్తూ మరింతగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రుణ ఆప్ మీరు డౌన్‌లోడ్ చేసేటప్పుడు అజాగ్రత్తగా ఉంటే మీ మొబైల్ కాంటాక్ట్స్,కెమేరా లోకేషన్,ఎస్ఎంఎస్ స్టోరేజి,ఇతర అనుమతులను అడిగి వ్యక్తిగత సమాచారాన్ని ప్రజలకు తెలియకుండా తస్కరిస్తారని ఆయన తెలిపారు. మీ ఫ్యామిలీ ఫొటోస్,కాల్ రికార్డింగ్స్,మార్ఫింగ్ చేసి అశ్లీల చిత్రాలుగా మార్చి మీ బంధువులకు స్నేహితులకు సామాజిక మాధ్యమాల్లో పంపి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రుణ గ్రహీతలే కాకుండా వారి కుటుంబ సభ్యులను,స్నేహితులను డిఫాల్టర్లు ప్రకటించి,బ్లాక్‌మెయిల్ చేస్తూ అక్రమంగా అధిక వడ్డీ వసూలు చేస్తున్నారన్నారు. అంతేకాక వారిపై మానసికంగా,శారీరకంగా వేధింపులకు గురి చేస్తున్నారని,లోన్ యాప్ ద్వారా రుణాలు తీసుకునేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, యాప్ డౌన్‌లోడ్ చేసేటప్పుడు ఈ అనుమతులివ్వదని ఆయన ఈ సందర్భంగా కోరారు. నకిలీ రుణ యాప్ ఒన సంస్థలు ఎటువంటి హామీ పత్రాలు,సివిల్ స్కోర్ లేకుండా వెంటనే రుణం మంజూరు చేస్తాం అని ఎరవేస్తారని మొత్తం రుణం తీర్చిన తర్వాత కూడ ఇంకా కట్టాలని వేధిస్తారని వీరి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.రుణ యాప్ ఇన్‌స్టాల్ చేసేటప్పుడు మీ మొబైల్ ఫోన్ కాంటాక్ట్స్,కెమేరా లోకేషన్,ఎస్ఎంఎస్ స్టోరేజి ఇతర అనుమతులివ్వద్దని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 75 అక్రమ రుణ యాప్ వేధింపుల కేసులు నమోదు కాగా అందులో 80 మందిని గుర్తించి వారిని అరెస్ట్ చేసామన్నారు. మిగిలిన కేసులు దర్యాప్తులో ఉన్నాయన్నారు.రాష్ట్ర పోలీస్ శాఖ ఎటువంటి నేరాలు జరుగకుండా ఉండేందుకు అక్రమ రుణ యాప్‌లపై దృష్టి సారించి వాటిని బ్యాన్ చేయడం కోసం చర్యలు తీసుకుంటోందన్నారు. లోన్ యాప్ కేసుల్లో రుణ యాప్ దెవలపర్లు కూడ నేరస్థులుగా పరిగణించబడతారని, రుణ యాప్ పబ్లిషింగ్ చేసే ప్లే స్టోర్స్,వాట్స్ అప్,ఇతర మాధ్యమాలలో షేర్ చేసే వారిని కూడ నేరస్థులుగా పరిగణిస్తామన్నారు. రుణ యాప్‌లను సపోర్ట్ చేసే సర్వీస్ ప్రొవైడర్స్‌ను బ్యాంక్ కెవైసిని సరిగ్గా తనిఖీ చేయని అధికారులను,కరెంట్ అకౌంట్‌లో ఎక్కువ మొత్తంలో లావాదేవీలు,అనుమానాస్పద లావాదేవీల గురించి



పోలీసులకు తెలియ చేయని బ్యాంకులు,చెల్లింపు మాధ్యమాలను కూడ నేరస్థులుగానే పరిగణిస్తామని పేర్కొన్నారు. రుణాలు వసూలు చేయడానికి కాల్ చేస్తున్నవారు,బ్యాంక్ అకౌంట్ లావా దేవీలు చేయడానికి అద్దెకిస్తున్న వారిపై కూడ చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. తెలియని వెబ్‌సైట్‌లు లింక్‌ల ద్వారా ఎటువంటి రుణ యాప్‌లు డౌన్‌లోడ్ చేయద్దని తెలిపారు.బెదిరింపు కాల్స్,ఎస్ఎంఎస్,ఫొటో మార్ఫింగ్‌లకు భయపడి అధిక మొత్తాలను చెల్లించడం,ఆత్మహత్యలకు పాల్పడవద్దని తెలిపారు. ఇటువంటి సంఘటనలు ఎదురైనప్పుడు మీ దగ్గర లోని పోలీస్ స్టేషన్‌లో కాని లేదా టోల్ ఫ్రీ నెంబరు 1930కి గాని ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు.



రాజవొమ్మంగిలో చక్రాలు ఊడిపోయిన ఆర్టీసి బస్సు

# ఆర్టీసీ బస్సు చక్రాలు ఊడి తృటిలో తప్పిన ప్రమాదం

**రాజవొమ్మంగి, అక్టోబరు 15, ప్రభాతవార్త:** శనివారం రాత్రి అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి నుండి ఏలేశ్వరం వెళ్తున్న ఆర్టీసీ బస్సు రెండు చక్రాలు ఊడటంతోడ్రైవర్ చాకచక్యం వల్ల ప్రమాదం తృటిలో తప్పింది. ఆసమయంలో బస్సు ముగ్గురు ప్రయాణికులు ఉన్నారు. రాజవొమ్మంగి గ్రామశివారుకి బస్సు ప్రమాణం సమయంలో రెండు చక్రాలు ఊడిపోగా ఒక చక్రం దొరికింది. రాత్రి 8.30ని. సమయంలో ఈప్రమాదం జరిగింది. ముందు రోజు రాత్రి కూడా రాజవొమ్మంగి నుండి ఏలేశ్వరం వెళ్తున్న ఆర్టీసి బస్సు కూడా జెడ్డంగి ఇరుకువంతెన వద్ద కమాన్ ప్లేట్లు విరిగిపోవడంతో రాత్రంతా బస్సు జెడ్డంగిలో ఉండిపోయింది.

# ఉమెన్ ఎంపవర్మెంట్ కోసమే బాబా టెక్స్‌టైల్స్ మెషినరీ

**విజయవాడ, అక్టోబరు 15, ప్రభాతువార్త" :** ఉమెన్ ఎంపవర్మెంట్ కోసమే బాబా టెక్స్‌టైల్స్ మెషినరీ అని రంగాలకు అనుకూలమైన విజయవాడలో ఏర్పాటు చేయడమైనదని బాబా టెక్స్‌టైల్స్ మెషినరీ బిజినెస్ హెడ్ కేశవ్ అగర్వాల్ అన్నారు. శనివారం ఒక ప్రముఖ హోటల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ యంత్రాలు పెరుగుతున్న డిమాండ్ కారణంగా (ఉమెన్ ఎంపవర్మెంట్) మహిళా సాధికారత కోసమే ఈ పరిశ్రమను ఏర్పాటు చేశామని, తమ ఉత్పత్తులైన కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ మెషిన్, జాక్వర్డ్‌తో కూడిన రేపియర్ లూమ్, ఫ్లాట్ నిట్టింగ్ మెషిన్, హాట్‌ఫిక్స్ సెక్విన్ సబ్‌టైల్ డిజిటైల్ మెషిన్, స్పాంగిల్ మెషీన్ వంటి విస్తృతమైన శ్రేణి నాణ్యమైన ఉత్పత్తులను అందించడమే ప్రధాన లక్ష్యంగా మిస్టర్ మురారి లాల్ పరశురాంపూరియా (డైరెక్టర్), రాఖీదేవి పరశురాంపూరియా (డైరెక్టర్) అండ్ బిజినెస్ హెడ్'లు ముకుంద్ అగర్వాల్, కేశవ్ అగర్వాల్ నేతృత్వంలో మరింత చేరువ చేసి మహిళ సాధికరతకు కృషి చేస్తామన్నారు.


# అంబేద్కర్ భవనంలో పోక్సో కోర్టు తాత్కాలికమే : కలెక్టర్ నాగలక్ష్మి



సమావేశంలో కలెక్టర్ తదితరులు

**అనంతపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త బ్యూరో:** .స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఫోక్సో కోర్టును తాత్కాలికంగా నిర్వహిస్తున్నామని, నూతన భవనం నిర్మాణం పూర్తి చేయగానే కోర్టును తరలిస్తామని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్పీ కాగినెల్లి పక్కీరప్ప, ఎంపిలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, పౌర హక్కుల పరిరక్షణ/అత్యాచార నిరోధక చట్టం/అత్యాచార నిరోధక చట్టం జిల్లాస్థాయి విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యుల కోరిక మేరకు అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన ఫోక్సో కోర్టుపై కలెక్టర్ స్పందించారు. స్టడీ సర్కిల్ కోసం ఏర్పాటు చేసిన అంబేద్కర్ భవన్‌లో తరగతులు ప్రారంభించడంపై వివరణ ఇవ్వాలని సాంఘీక సంక్షేమ అధికారి విశ్వమోహన్‌రెడ్డిని ఆదేశించారు. జోగిని, బసివినిల కోసం పథకాలు గుర్తించండి జిల్లాలో ఉన్న జోగిని, బసివినిల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా లబ్ది చేకూర్చే అవకాశాన్ని వినియోగించుకుంటామన్నారు. ఇప్పటి వరకు జోగిని, బసినిలకు అందుతున్న పథకాలు, మరింతగా లబ్ది చేకూర్చ గలిగే పథకాల వివరాలతో నివేదిక సమర్పించాలని డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి ఆదేశించారు. గడపగడపకు కార్యక్రమంలో మంచి స్పందన ఉంది : ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు పాలనపై సానుకూలంగా స్పందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ డిడి విశ్వమోహన్‌రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అన్నాదొర, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, డీఈఓ శామ్యూల్, డిఎస్పీఎలు, ఇతర మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆంధ్ర , తెలంగాణా సరిహద్దులోని వత్సవాయి-బోనకల్లు రహదారిపై వాహనాల రాకపోకలు నిలిపివేత



**జగ్గయ్యపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త** భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వత్సవాయి శివార్లలో చెరువు కల్వర్టు ప్రమాదకరంగా మారటంతో ఆంధ్ర-తెలంగాణా సరిహద్దులోని వత్సవాయి-బోనకల్లు రహదారిపై వాహనాల రాకపోకలను పోలీసులు శనివారం తాత్కాలికంగా నిలిపివేశారు. బోనకల్లు వెళ్ళేందుకు ట్రాఫిక్‌ను డబ్బాకుపల్లి, పెంటేలవారిగూడెం, చొప్పకట్లపాలెం, చిరునోముల మీదుగా మళ్ళించారు. భారీ వాహనాలు ఈమార్గం గుండా మధిర, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట చేరుకోవచ్చునని వత్సవాయి ఎస్ఐ మహాలక్ష్మ్ముడు తెలిపారు. కాగా పెనుగంచిప్రోలు మండలం లింగగూడెం వద్ద గండివాగు పొంగిపొర్లుతుండటంతో ఈమార్గంలోని గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి.



విలేకరుల సమావేశంలో మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), టిడిపి నాయకులు.

# జగన్మోహనరెడ్డి మూర్ఖత్వం పరాకాష్టకు చేరుకుంది

### మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మూర్ఖత్వం పరాకాష్టకు చేరుకుందని, కోర్టులు చివాట్లుపెట్టినా బుద్ధిలో మార్పురాలేదని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విమర్శించారు. శనివారం జగ్గయ్యపేట పట్టణంలోని రఘురామ్ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గడచిన మూడున్నరేండ్ల పాలనలో అభివృద్ధిని మరిచి అరాచకాలు సృష్టించటమే పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. రఘురామ్ మాట్లాడుతూ ఒకసారి ప్రజల్ని మోసగించిన జగన్మోహనరెడ్డి మరోసారి మోసంచేయలేరని, అతడి తల రాతను ప్రజలు మార్చివేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. చట్టప్రకారం తప్పనిసరిగా అమరావతిని రాజధానిగా అమలుపర్చితీరాలని, ఉత్తరాంధ్ర, రాయలసీమ నుండి ఓట్లు తీసుకుని మళ్ళీ వచ్చిన తర్వాత ఇదే ప్రజల్ని మోసంచేస్తావనటంలో ఎలాంటి సందేహం లేదన్నారు. కోర్టు తీర్పును అమలుపర్చాల్సి వస్తుందన్నారు. ఎన్నికల్లో 25 ఎంపి సీట్లు ఇవ్వండి కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని నమ్మబలికి అధికారంలోకి రాగానే ప్రత్యేక హోదా వచ్చేది కాదు, అడుగుతూ పోవటమే అని మాటమార్చిన విషయం ప్రజలకు తెలుసునన్నారు. ప్రజలు విజ్ఞతతో వ్యవహరించి సరైన గుణపాఠం చెప్పటం ఖాయమన్నారు. అమరావతినే రాజధాని నిర్మాణం అక్కడే జరిగే వరకు తమ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. మాజీ ఎంఎల్ఏ రాజగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో యువత గంజాయికి బానిసలుగా మారుతుంటే, రాష్ట్రంలో అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోతుంటే ఈప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఒకే రాజధానిని రాష్ట్ర ప్రజలు కోరుతున్నారని, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించి లబ్ధిపొందాలనుకుంటే ఈసారి సాధ్యం కాదని స్పష్టంచేశారు. విశాఖపట్నంలో భూములు కబ్జాచేసి వాటిని అమ్ముకోవడాన్కి, అక్రమ సంపాదన కోసం ఇష్టారాజ్యంగా వ్యవహరించటం ఒకసాగదని హెచ్చరించారు. కాగా సమావేశంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, గట్టిడి దుర్గాప్రసాదు, యలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి ్మ, కానూరి కిషోర్, ఎం సురేష్, గెల్లా సంధ్యారాణి, కంచేటి గీతారాణి, ఇర్రి నరసింహారావు, గెల్లా వైకుంఠేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కాగా 90వ రోజు అన్నక్యాంటీన్‌లో తలశిల వనజాక్షి పేరుతో ఆమె మనుమడు నాదెళ్ళ జనార్ధనరావు భోజనాలను వితరణగా ఏర్పాటుచేయగా శిబిర ప్రారంభోత్సవంలో శ్రీరాం తాతయ్య, శ్రీరాం సాయిప్రసాదు, నాదెళ్ళ జనార్ధనరావు, రవితేజ, శ్రీరాం నిహార్, కె రాఘవ తదితరులు పాల్గొన్నారు. ఏకైక రాజధానిగా విశాఖపట్నాన్ని ప్రకటించే దమ్ము సిఎం జగన్మోహనరెడ్డికి ఉందా అంటూ టిడిపి రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ ప్రశ్నించారు. జగ్గయ్యపేటలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు ఈ వైసిపి ప్రభుత్వం ఇంత వరకు ఏమిచేసిందో చెప్పాలని డిమాండ్‌చేశారు. చేతకాని పరిపాలనలో రాష్ట్ర రాజధాని ఏదో తెలియని సందిగ్ధంలో ఉన్నారన్నారు.

# పలు సంస్థల ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతి

**చిలకలూరిపేట, అక్టోబరు15,ప్రభాతవార్త:** పట్టణంలో మరియు మండలాలలో పలు సంస్థల ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలాం నిరాడంబరతను కొనియాడారు. ఆయన జీవితం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు.

**తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో**

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని పట్టణ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ అల్లాభక్షు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎపిజె అబ్దుల్ కలాం చిత్రపటానికి చిలకలూరిపేట విద్యా సంఘం అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావు, పట్టణ కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్ మరియు పార్టీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, మైనారిటీ సోదరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వైసిపి ఆధ్వర్యంలో**

పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్‌కలాం చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, వైస్ ఛైర్మన్లు కొలిశెట్టి శ్రీనివాసరావు, వలేటి వెంకటేశ్వరరావు,వైసిపి నాయకుడు విడదల గోపి, పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్,షేక్ దరియావలి, అలిమియా, కోటానాయక్, షేక్ ఖాజావలి, తొట బ్రహ్మస్వాములు, అబ్దుల్లా, బేరింగ్‌మౌలాలి, ఈసూబ్, కరిముల్లా, చింతపల్లి విల్సన్, తులం సుధాకర్, అదంవలి, కో ఆప్షన్ సభ్యులు పోలిశెట్టి మస్తాన్, బక్షు మేస్త్రి, కరిముల్లా, సిరాజ్, బాజి, అప్పాపురం సుభాని, టెంట్ జిలాని,సుదర్శనం వెంకయ్య, గ్రంధి శ్రీను, గట్టా హేమ, పొన్నం చంద్రశేఖర్, ఆముదాలపల్లి అంజి, చల్లా శ్రీను,శొంఠిశ్రీను, ఇక్కుర్తి భార్గవ్, రంజిత్ మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో**

పట్టణంలోని బిజెపి కార్యాలయంలో శనివారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్‌కలాం చిత్రపటానికి







నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కనీ ్వనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు దడబడ పుల్లయ్య, పట్టణ కార్యదర్శి గోపిదేశి అశోక్, పట్టణ యువమోర్చా అధ్యక్షుడు నందిగం రాజు, వీరబాబు, కిరణ్ జాన్, సామా హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

**జనసేన పార్టీ ఆధ్వర్యంలో**

పట్టణంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం రైతుబజార్ ఎదురుగా ఉన్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్‌కలాం విగ్రహానికి నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్, మండల అధ్యక్షుడు పఠాన్ ఖాదర్‌భాష, తోట రామాంజనేయులు, అచ్చుకోల బ్రహ్మస్వాములు, పట్టణ జనసేన పార్టీ నాయకులు మునీర్ హసన్, లీలాకిషోర్, జానీభాష, సాంబ, కరిముల్లా, వెంకటస్వామి, గోవిందుగణపతి, రామకృష్ణ, బేకరీ కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

**బొప్పూడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో**

మండలంలోని బొప్పూడి గ్రామంలో శ్రీ పూసల సుబ్బయ్య గుంటు వెంకటప్పయ్య జిల్లా పరిషత్ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలాం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, గణేష్‌బాబు, సుబ్బారావు, నాగమల్లేశ్వరరావు, రాఘవులు, నాగమణి, రాజ్యలక్ష్మీ మరియు విద్యార్ధిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో**

నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో శనివారం జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో జన విజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ భాష, ప్రధానోపాధ్యాయులు ఎ గురులింగం, ఉపాధ్యాయునీలు ఝాన్సీ లక్ష్మీ, మేరి సుజాత, మల్లీశ్వరి, శివకుమారి, గ్రామ వాలంటీర్ మాణిక్యమ్మ మరియు జనవిజ్ఞాన వేదిక సభ్యులు పాల్గొన్నారు.

# కురిసిన భారీ వర్షానికి అతలాకుతలమైన గ్రామాలు

**..ఏకమైన వాగులు..చెరువులు కుంటలు..కాలువలు**

**యడ్లపాడు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**

భారీ వర్షానికి గ్రామాలలో వరద నీరు చేరిన సంఘటన మండల పరిధిలోని పలు గ్రామాలలో గురువారం చోటుచేసుకుంది. శుక్రవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని నక్కవాగు, కుప్పగంజి వాగులు,చెరువులు ఏకమైనాయి. పలుగ్రామాలలో చెరువులు, కుంటలు కలిసిపోయాయి. కారుచోల, యడ్లపాడు, తుర్లపాడు, సందెపూడి, కొత్త సొలస, సొలస, లింగారావుపాలెం, తిమ్మాపురం, నాదెండ్ల గ్రామాలకు రాకపోకలు అంతరాయం కలిగింది. అల్పపీడన భీభత్సంతో యడ్లపాడు మండల ం అస్తవ్యస్థంగా తయారుఅయ్యింది. పంట పొలాలపై భారీగా నీరు ప్రవహించి రైతులను కోలుకోలేని విధంగా దెబ్బతీసింది.

గురువారం రాత్రి 22.0 మిల్లీ మీటర్ల వర్షపాతం కాగా శుక్రవారం రాత్రి 22.4మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. నిన్నా మొన్నటి వరకు మండల పరిధిలోని చెరువులు, కుంటలు, వాగులు కొద్దిపాటిగా ఉన్నవి ఒక్కసారిగా పొంగిపొర్లాయి. గత ఏడాదిలాగానే ఈఏడాది రైతులు పూర్తి నష్టాన్ని చవిచూడవలసి వచ్చింది. ప్రత్తి పొలాలలో నీరు నిల్వ చేరటంతో పంటలపై అశలు పూర్తిగా వదులుకునే పరిస్తితి వచ్చింది. అదేవిధంగా ఉద్యాన వన పంటలు అరటి,బొప్పాయి,మునగ తోటలు దెబ్బతిన్నాయి. నక్కవాగు ఉధృతి కారణంగా పలు గ్రామాల రాకపోకలు అంతరాయంతోపాటు దింతెనపాడు గ్రామం వద్ద కరకట్టకు గండి పడి పంటలను పూర్తిగా నాశనంచేసింది. కారుచోల గ్రామంలోని చెరువు నిండి కట్టతెగే ప్రమాదంతో అప్రాంతాన్ని తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు వెళ్లి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి నీటిని పక్కకు తరలించే విధంగా చర్యలు తీసుకున్నారు. మండలంలో పడిన వర్షం కంటే ఇతర ప్రాంతములో పడిన వర్షంకు ఎక్కువ శాతం నష్టం కలిగింది. దెబ్బమీద దెబ్బలాగా రైతులకు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.







# వెన్ను సమస్యలను అశ్రద్ధ చేస్తే జీవనం దుర్భరం

**--తొలిదశలో సమస్యలు గుర్తించడం శ్రేయస్కరం --అందుబాటులో అధునాతన కీ హోల్ సర్జరీలు**

**గుంటూరు మెడికల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**

మానవ శరీర నిర్మాణంలో ప్రత్యేకతను సంతరించుకున్న వెన్ను మనిషి నిలబడేందుకు వెన్నుదన్నుగా నిలుస్తుంది.అలాంటి కీలకమైన వెన్నుకు ప్రమాదవశాత్తు గాయాలైన,జబ్బులు,ఇన్‌ఫెక్షన్లు,ప్రమాదాలు వాటిల్లినా చెట్టంత మనిషి కుప్పకూలిపోతాడు,కొన్నిసార్లు మంచానికే పరిమితం కావాల్సి వస్తుంది.ఈ క్రమంలో అలాంటి కీలకమైన ఇరుసు లాంటి వెన్నును జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవశ్యకత ఎంతైన ఉంది.నేడు వరల్డ్ స్పైన్ డే ని పురస్కరించుకొని ప్రత్యేక అవగాహన కథనం.మనిషి జీవితం కదలికలతో ముడిపడి ఉంది.వెన్నుపూస ప్రధానంగా వెన్ను ఎముకల్లో ఉండే నరాలను పరిరక్షిస్తుంది.అలాగే శరీరంలో కదలికలకు కీలకంగా మారుతుంది.వెన్నుపూస సమస్యలు గతంలో వయస్సు పైబడినవారిలో మాత్రమే కనిపించేవి.మారిన జీవనశైలి మార్పులు,శారీరక శ్రమలను తగ్గించడం కారణంగా నేడు అన్నీ వయస్సుల వారిలో వెన్ను సమస్యలు ఎదురవుతున్నాయి.వెన్నుపూస సమస్యలున్న బాధితుల్లో వెన్నెముక నొప్పి మందకొడి ప్రారంభమై స్థిరంగా బాధాకరం నుండి ఆకస్మిక పదునైన షూటింగ్ నొప్పులు తీవ్రమవుతాయి.వెన్నుపూస లోపాలు,వెన్నుపూసల మధ్య డిస్కుల్లో లేదా నరాల్లో కుదింపు వల్ల వెన్నెముక సమస్యలు వస్తాయి.మెడ,తుంటి,మోకాలు,కండరాల నొప్పులు,నడుం నొప్పి అలసట,కండరాలు,కాళ్ళలో బలహీనత,కాలులో తిమ్మిర్లు,జలదరింపు వంటివి వెన్నెముక సమస్యల లక్షణాలుగా చెప్పవచ్చు

**--డిస్కుల్లో రక్తం సరఫరా తగ్గడం వల్లే అరుగుదల సమస్యలు : స్పైన్ సర్జన్ డాక్టర్ దుంపా శ్రీకాంత్‌రెడ్డి**

నడుంలోని డిస్కలకు రక్త సరఫరా తగ్గడం వల్ల డిస్క్ అరుగుదల సమస్యలు తలెత్తుతాయని నారాయణ హాస్పటల్స్ స్పైన్ సర్జన్ డాక్టర్ డి.శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.వెన్నెముక ఆపరేషన్ అంటే కోత,కుట్లు,వారాల తరబడి విశ్రాంతి,లక్షల్లో ఖర్చు అవుతుందనే భయంతో రోగులు ఆపరేషన్లకు వెనకడుగు వేసేవారు.నేడు కోత,కుట్లు లేకుండా అధునాతన ఎండోస్కోపి విధానంలో ఆపరేషన్లు అందుబాటులోనికి వచ్చాయి.దీని ద్వారా రోగి ఆపరేషన్ జరిగిన మరుసటి రోజే డిశ్చార్జి చేయడం జరుగుతుందన్నారు.





**స్పైన్ సర్జన్ డాక్టర్ దుంపా శ్రీకాంత్‌రెడ్డి,స్పైన్ సర్జన్ డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి**

**--వెన్నెముక సమస్యలు అశ్రద్ధ చేయొద్దు : స్పైన్ సర్జన్ డాక్టర్ బి.హనుమ శ్రీనివాసరెడ్డి**

వెన్నెముక సమస్యలను అశ్రద్ధ చేయకుండా తొలిదశలో గుర్తించడం ద్వారా దీర్ఘకాలిక సమస్యల నుండి విముక్తి పొందవచ్చని బ్రింద హాస్పటల్స్ స్పైన్ సర్జన్ డాక్టర్ భవనం హనుమ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.ప్రమాదాల కారణంగా వెన్నెముక విరగడం,వెన్నెముక టిబి,వెన్నెముకలో ఏర్పడే గడ్డల పట్ల అప్రమత్తంగా ఉండాలి.వెన్నెముక ఇన్‌ఫెక్షన్లకు మందులు,గడ్డలకు,డిస్క్ జారినవారికి అధునాతన కీ హోల్ సర్జరీలు,మినిమల్లి ఇన్వేసివ్,నావిగేషన్ విధానంలో ఆధునిక సర్జరీలు అందుబాటులో ఉన్నాయి. అనుదినం క్రమం తప్పని వ్యాయామం,ఆహారపు అలవాట్లలో మార్పు,చెడు వ్యసనాలకు దూరంగా ఉండడం ఎంతో ఉపయుక్తం.నడుం నొప్పులు మూడు వారాలకు మించి ఉంటే అశ్రద్ధ చేయకుండా వైద్యుడ్ని తప్పని సరిగా ఆశ్రయించాలి.

# పంటలను పరిశీలించిన వ్యవసాయ, ఉద్యానవన అధికారులు

**యడ్లపాడు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పంటలను మండల వ్యవసాయశాఖ ఎఓ సిహెచ్ సరిత, చిలకలూరిపేట ఉద్యానవన అధికారి జి కిశోర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు అందజేయటం జరిగింది. పొలంలో నీటిని బయటకు పంపేవిధంగా కాలిబాటల ద్వారా పల్లపు ప్రదేశాలలో నిలిచిన నీటిని తీసివేయాలని,



నేల అరిన తర్వాత అంతర కృషి చేసుకొని 2శాతం పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని ఒక శాతం మెగ్నిషియం సల్ఫేట్ కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలని తెలిపారు. ప్రత్తి, మిరప పంటలలో బ్యాక్టిరియా సంబందిత తెగుళ్ళు నివారణకు 3గ్రాముల కాపర్ అక్సిక్లోరైడ్ మరియు ఒక గ్రామం స్ట్రెప్టోసైక్లిన్ కలిపి పిచికారి చేయాలన్నారు. మిరప పైరుకు సంబంధించి మొక్కలు వెంటనే తేరుకోవడానికి 10 గ్రాముల యూరియా, 10గ్రాముల బెల్లంను ఒక లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో 2సార్లు పిచికారి చేయాలని, మిరప మొక్కలు వడబడినట్లయితే 5గ్రాముల మెగ్నిషియం ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, పొలం అరిన తర్వాత అంతరకృషి చేసిన తర్వాత 30 కిలోల యూరియా మరియు 15కేజీల పొటాషియం మరియు 100కేజీల వేపపిండి వేయాలన్నారు. వేరు కుళ్ళు అశించకుండా 3గ్రాముల కాపర్ అక్సిక్లోరైడ్ లేదా కార్బండిజం ఒక గ్రాము కలిపిన ద్రావణాన్ని మొక్కల వద్ద పోయాలని తెలపటం జరిగిందన్నారు.

# శాఖా గ్రంథాలయంలో ఏపిజె అబ్దుల్ కలామ్ జయంతి

**యడ్లపాడు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**

మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలోని శాఖా గ్రంధాలయంలో శనివారం ఏపిజె అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది మరియు గ్రంధాలయాధికారులు పాల్గొని ఏపిజె అబ్దుల్ కలామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత 11వ రాష్ట్రపతి మరియు క్షిపణి శాస్త్రవేత్త అయిన అబ్దుల్ కలామ్ 1931 అక్టోబర్ 15న ధనుష్కోడి రామేశ్వరం తమిళనాడులో జన్మించారని, నాటి నుండి విద్యలో అంచలంచలుగా ఎదుగుతూ ప్రొఫెసర్‌గా, రచయితగా, శాస్త్రవేత్తగా వివిధ రంగాలలో తన నైపుణ్యాన్ని చాటుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయాధికారి సిహెచ్ అంజమ్మ, విద్యుత్ వెల్‌ఫేర్ సిబ్బంది అప్పలరాజు, జీవన్‌రావు, పాఠకులు పాల్గొన్నారు.

# రోడ్డు మార్గంలో వాగు ప్రవహిస్తుండటంతో ముందు జాగ్రత్తగా రెండువైపులా రాకపోకలు ఆపివేత

**నాదెండ్ల, అక్టోబరు15,ప్రభాతవార్త:** గణపవరం చిలకలూరిపేట మార్గంలో వాగు రోడ్డుపై ప్రవహిస్తు ఉండటంతో ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలలో భాగంగా గణపవరం చిలకలూరిపేట రోడ్డును ప్రయాణికులు, బాటసారులు రాకుండా రాకపోకలు ఆపివేశారు.



# వాగులో జారిపడి ఇంజనీరింగ్ విద్యార్థి గల్లంతు

**చిలకలూరిపేట, అక్టోబరు15,ప్రభాతవార్త:**

మండలంలోని కావూరు గ్రామానికి చెందిన బొప్పూడి రాము (22) కె ఎల్ యూనివర్సిటిలో ఇంజనీరింగ్ చదువుతున్నాడు. కావూరులో ఉన్న వారి పొలంలో కోతుల బెడద ఎక్కువగా ఉండటంతో శుక్రవారం పొలానికి వెళ్లి బాణాసంచా కాల్చి కావూరు పక్కగల కుప్పగంజి వాగు పక్కగా వస్తుండగా వాగులో జారిపడి గల్లంతయ్యాడు. తండ్రి ఆదినారాయణ పిర్యాదుమేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని బొప్పూడి రాము ఆచూకి కోరకు గాలిస్తున్నారు.

# వెన్నెముక సమస్యలపై అవగాహన అవసరం

**--సీనియర్ స్పైన్ సర్జన్ డాక్టర్ నరేష్ బాబు**

**గుంటూరు మెడికల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**



వెన్నెముక సమస్యలపై ప్రతి ఒక్కరూ ముందస్తు అవగాహన కలిగి ఉండడం ద్వారా దీర్ఘకాలిక నొప్పుల నుండి విముక్తి పొందవచ్చని ఏపి స్పైన్ ఆర్థోపెడిక్ సర్జన్స్ సొసైటీ స్టేట్ సెక్రటరీ,మల్లిక స్పైన్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ జె.నరేష్‌బాబు పేర్కొన్నారు.శనివారం స్థానిక ఓల్డ్‌క్లబ్ రోడ్డులోని మల్లికా హాస్పటల్లో ప్రపంచ వెన్నెముక దినోత్సవం సందర్భంగా రోగులకు అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 540మిలియన్ల మంది ప్రజలు ఏదో ఒక మోతాగు వెన్నునొప్పితో బాధపడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయన్నారు.వయస్సుతో సంబంధం లేకుండా నేడు ప్రతి పదిమందిలో నలుగురు వెన్నెముక సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని స్పష్టం చేశారు.ఎర్రి స్పైన్ కౌంట్స్(ప్రతి వెన్నెముక ప్రత్యేకమే) అనేది 2022వరల్డ్ స్పైన్ డే థీమ్‌గా ప్రకటించబడిందన్నారు.వెన్నెముక నొప్పి మరియు వైకల్యం కేవలం చిన్న అసౌకర్యం మాత్రమే కాదు- ఇది పని చేయలేక పోవడం మరియు జీవనోపాధికి సంబంధించిన అంశం అని తెలిపారు.స్పైన్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వెన్నెముక సమస్యల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని స్పష్టంచేశారు.

# గుండె పోటుతో ఏఎస్సై మృతి

**గుంటూరు క్రైం, అక్టోబరు 15, ప్రభాతవార్త:** గుంటూరు నగరంలోని కొత్తపేట పోలీసుల స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న షేక్ యూనిస్ బేగ్ శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ఉదయం గుండె నొప్పి రావడంతో విషయం గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే నగరంలోని ప్రవేటు వైద్యశాలకు తరలించారు. అనంతరం కొద్దిసేపటికిఅతను మృత్యువడి చేరారు. బేగ్ 1987లో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరాడు. ఇతను నల్లపాడు, లాలాపేట, నర్సరావుపేట, గుంటూరు ట్రాఫిక్‌తో పాటుగా కొత్తపేట తదితర పోలీసుల స్టేషన్‌లలో కానిస్టేబుల్, హెడ్‌కానిస్టేబుల్, ఏఎస్సైగా విధులు నిర్వహించారు. మృతునికి భార్య సాభీరాతో పాటుగా కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని ఈస్ట్ డీఎస్పీ సీతారాయ్య, కొత్తపేట సీఐ శీలం శ్రీనివాసులురెడ్డి, ఎస్సైలు సిబ్బంది సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘ 44వ వార్షికోత్సవ వాగ్గేయకారుల సంగీత మహోత్సవాలు

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురంలోని శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజ కళావేదికగా శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘ 44వ వార్షికోత్సవ సభ మరియు వాగ్గేయకారుల సంగీత మహోత్సవాలు సంస్థ సహాయ కార్యదర్శులు గిరిజాశంకర్,వల్లూరి కృష్ణ కిషోర్‌ల ఆధ్వర్యంలో శనివారం నుండి సోమవారం వరకు వైభవంగా నిర్వహిస్తున్న క్రమంలో మొదటి రోజు సాయంత్రం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా కేంద్ర సంగీత నాటక అకాడమీ,కూచిపూడి నాట్యాచార్య,కళారత్న ఎల్.ఎన్.డాక్టర్ ఎస్పీ భారతీ,శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం అధ్యక్షులు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు పాల్గొన్నారు.అధ్యక్షుల తొలిపలుకుల అనంతరం ముఖ్యఅతిధి మాట్లాడుతూ శాస్త్రీయ సంగీత కచేరిలో భాగంగా కుమారి స్వరాత్మిక,చెన్నై గాత్రకచేరి జరిగింది.వీరికి వయోలిన్ పై శ్రీ లక్ష్మీభట్,మృదంగంపై సూర్యనంబిషన్,ఘటంపై సాయినాద్,చెన్నై చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.స్వరాత్మిక కచేరిలో శ్రీ త్యాగరాజ,శ్యామశాస్త్రి,మరియు పలు వాగ్గేయకారుల కీర్తనలను శ్రావ్యంగా ఆలపించారు.సంస్థవారు కళాకారులను అతిధులను సత్కరించారు.కార్యక్రమాలను వల్లూరి కృష్ణకిషోర్,గిరిజాశంకర్ పర్యవేక్షించారు.

# డాక్టర్ బుర్రా భాస్కరశర్మచే గురుసంహిత ప్రవచనం ముగింపు సభ

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం నుండి శనివారం వరకు శ్రీ రాధానంద భారతీ స్వామి జయంతి సందర్భంగా గురు సంహిత (దత్తచరిత్ర)పై డాక్టర్ బుర్రా భాస్కర శర్మచే ప్రవచనాల ముగింపు సందర్భంగా శనివారం సాయంత్రం శ్రీ పద్మావతి కళ్యాణ వేదికపై సభా కార్యక్రమం జరిగింది.అతిధులుగా భువనేశ్వరీ పీఠాధిపతి కమలానంద భారతీస్వామి,వాసుదేవానంద మారుతీస్వామి,నృసింహానంద భారతీ,శంకరానంద సరస్వతీ స్వామి,ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,బొల్లేపల్లి సత్యనారాయణ,లోకనాధశర్మ తదితరులు పాల్గొన్నారు.ప్రవచనాన్ని ప్రారంభిస్తూ కువలయాస్యుని చరిత్ర,మదాలస తన పిల్లలకు పసితనం నుండే వేదాంతమును బోధించుట,చివరి పిల్లవాడైన అలర్కునకు భర్త కోరికను అనుసరించి ప్రాపంచిక విషయాలను తెలుపుట,చివరకు ఏమిచేయవలెనో తెలుపుట,మదాలస తెలిపిన ప్రకారం అలర్కుడు దత్తభగవానుని చేరుట,దత్తాత్రేయ స్వామి ద్వారా యోగశాస్త్రమును అధ్యాయనం చేయుట మున్నగు విషయాలను సోదాహరణంగా వివరించిరి.తొలుత కార్యక్రమాన్ని అతిధులు,సిహెచ్ మస్తానయ్య జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు.

# చేతులు పరిశుభ్రంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**గుంటూరు విద్య, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** విద్యార్థులు తప్పకుండా భోజనానికి ముందుగా చేతులను పరిశుభ్రంగా కడుక్కోవటం ద్వారా చాలావరకు జబ్బులు దరిచేరవని,తద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందేఅవకాశం ఉందని తక్కెళ్ళపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు జిఎం శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు సూచించారు.గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు హ్యాండ్ వాష్ ఉపయోగాలను వివరించారు.ప్రాక్టికల్ హ్యాండ్‌ను ఎలా వాష్ చేసుకోవాలనే విధానాన్ని చూపించారు.ఎండిఎం వర్కర్స్‌కు సైతం క్షుణ్ణంగా హ్యాండ్‌వాష్ అంశాలను వివరించి విధి నిర్వహణలో తూచా తప్పకుండా అమలు చేసుకోవాలని కోరారు.సబ్బు లేదా శానిటేషన్ లోషన్ వాడకం ద్వారా చేతులను పరిశుభ్ర పరచుకోవచ్చని ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలు

**గుంటూరు విద్య, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** స్థానిక ఆర్టీసీ కాలనీలోని సెయింట్ లారెల్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో శనివారం డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.విద్యార్థులు,ఉపాధ్యాయులు ఈ సందర్భంగా కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.స్కూల్ కరస్పాండెంట్ మేకల రవీంద్రబాబు మాట్లాడుతూ కలాం విద్యాభ్యాసం మొత్తం కూడా కష్టాలతో గడిచిందని అయినప్పటికీ అనుకొన్న లక్ష్యాలను కలాం సాధించగలిగారని విద్యార్థులు కూడా లక్ష్యసాధనకు కలలు కనడమే కాదు వాటి సాధనకు అబ్దుల్ కలాం లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మీనాక్షి అబ్దుల్ కలాం జీవితం నేటితరం విద్యార్థులకు ఆదర్శమని తెలిపారు.మేకల శేషకుమారి మాట్లాడుతూ కలాం లాంటి మహనీయులు ఎందరికో మార్గదర్శకులని కొనియాడారు.కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మేకల సాయి శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాకాని శివాలయం హుండీ ఆదాయం

**పెదకాకాని, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెదకాకాని శివాలయంలో శనివారం హుండీ లెక్కింపు నిర్వహించారు.ఆలయ సహాయ కమీషనర్ ఎన్.శ్రీనివాసరెడ్డి,పర్యవేక్షణ అధికారిగా పొన్నూరు భావనారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఆర్.రమణమ్మ పర్యవేక్షణలో ఆలయంలో హుండీలు తెరచి లెక్కించడం జరిగింది.హుండీ ద్వారా రూ.45,20,532లు నగదు,అన్నదాన భవనం నందు ఉన్న హుండీ ద్వారా రూ.50,040,అమెరికన్ 31డాలర్లు వచ్చినట్లు ఏసి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో సేవా సమితి సిబ్బంది,చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు పెదకాకాని కార్యాలయ సిబ్బంది,పెదకాకాని పోలీస్ సిబ్బంది హుండీ లెక్కింపు ప్రదేశము వద్ద భద్రత పర్యవేక్షించారు.

# డాక్టర్ అబ్దుల్ కలాం ఖ్యాతి చిరస్మరణీయం

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :**

అంతిమ శ్వాసవరకు,ఆశయాలకోసం ఆదర్శాల కోసం జీవించి,భౌతికంగా గతించినా భారతప్రజల హృదయాల్లో సజీవస్థానం సంపాదించిన అబ్దుల్ కలాం ప్రాతఃస్మరణీయుడని ఆయన ఖ్యాతి చిరస్మరణీయమని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.అవగాహన సంస్థ కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడ అబ్దుల్ కలాం అని ఆయన శాస్త్రవేత్తగా,రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలందించారన్నారు.కలలు కనండి వాటిని సాకారం చేసుకొండి అంటూ విద్యార్థి లోకాన్ని నిద్రలేపిన చైతన్య స్ఫూర్తి ప్రదాత అబ్దుల్ కలాం అన్నారు.మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ శాస్త్రవేత్తగా విద్యావేత్తగా,అధ్యాపకుడిగా,రాష్ట్రపతిగా కలాం దేశానికి చేసిన సేవలు అమూల్యమైనవన్నారు.తొలుత కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో విద్యావేత్త చంద్రయ్య,మల్లికార్జురావు,నారపరెడ్డి తదితరులు నివాళులర్పించారు.




# ఆసియా కప్ విజేతగా ఉమన్ ఇండియా

## శ్రీలంకను చిత్తుచేసిన భారత్ మహిళా జట్టు

**సిల్హెట్:(బంగ్లాదేశ్):** మహిళల ఆసియా కప్ 2022 విజేతగా భారత్‌నిలిచింది. శ్రీలంక మహిళా టీమ్‌తో శనివారంజరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో తొలుత బౌలింగ్ తర్వాత బ్యాటింగ్‌లో ఆధిపత్యం చెలాయించిన హర్మన్‌ప్రీత్‌కౌర్‌సేన ఎనిమిది వికెట్ల తేడాతో అలవోక విజయాన్ని అందుకుంది. 2004నుంచి ఆసియాకప్ జరుగుతుండగా భారత్‌జట్టు ఈకప్‌ని గెలవడం ఇది ఏడోసారి. మరోవైపు ఐదో సారి ఫైనల్‌కి చేరినా శ్రీలంకకప్‌కలమాత్రం నెరవేరలేదు. ఐదుసార్లు ఫైనల్‌లో భారత్‌చేతిలోనే శ్రీలంక ఓటమి చవిచూసింది.మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన శ్రీలంకటీమ్ 20ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 65పరుగులకే పరిమి తం అయింది. ఈ లక్ష్యాఇన్న భారత్‌జట్టు 8.3 ఓవర్లలో 71/2తో ఛేదించింది. 66 పరుగుల లక్ష్యఛేదనలో భారత ఓపెనర్ స్మృతి మంధాన 25 బంతుల్లో ఆరుఫోర్లు, మూడు సిక్సులతో 51పరుగులుచేసి మెరుపు అర్ధసెంచరీ బాదేసింది. మరో ఓపెనర్ షెఫాలీ వర్మ ఐదు, మూడోస్థానంలో వచ్చిన జెమీమా రోడ్రిగ్స్ రెండుపరుగులకే విఫలం అయినా కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌంర్ 11 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది.దీనితో భారత్‌విజయానికి కౌర్ బ్యాటింగ్ కలిసొచ్చింది. గెలుపుకోసం ఒకే ఒక్కపరుగు అవసరమైన దశలో రణసింఘ బౌలింగ్‌లో సిక్స్ బాదిన స్మృతిమంధాన అర్ధసెంచరీని పూర్తిచేసుకోవడంతోపాటు విజయం సాధించింది. మ్యాచ్‌లో అంతకుముందు శ్రీలంక ఓపెనర్లు సంజీవని రెండు, ఆటపట్టు ఆరుపరుగులకే రనౌట్ అయ్యారు.

ఆ తర్వాత వచ్చిన మాధవి ఒకటి, నీలాక్షి ఆరు,దిల్హారి ఒకటి, హాసిని ఒక్క పరుగు లేకుండానే వెనుదిరిగారు. అలాగే సెహానీ కూడా పరుగుల్లేకుండానే క్రీజును వీడారు. రణసింగే మాత్రం 20 బంతుల్లో ఒక ఫోర్‌తో 13 పరుగులు చేసింది కానీ ఆమెకు మద్దతు కొరవడింది. చివరిలో ఆచిని ఆరుపరుగులతో నాటౌట్‌గా నిలిచింది. రణవీర 18 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. భారత బౌలర్లలో రేణుకసింగ్‌మూడు వికెట్లుతీసింది.రాజేశ్వరి గైక్వాడ్, స్నేహ్‌రాణా చెరో రెండు వికెట్లు తీసారు. కాగా హర్మన్‌ప్రనీత్‌కౌర్ సారధ్యంలోన ఇమహిళా క్రికెట్ జట్టు 2004నుంచి ఇప్పటివరకూ ఒక్కసారి మాత్రమే ఫైనల్స్‌లో ఓడింది. 2018లో మాత్రమే భారత్ ఓటమిచవిచూసింది. ఆ ఏడాది బంగ్లాదేశ్ గెలిచింది. వుమన్ ఇండియా రన్నరప్‌గా నిలిచింది.

# నేటినుంచే టి20 ప్రపంచకప్

**16 జట్లు.. తొలి మ్యాచ్ శ్రీలంక నమీబియాల మధ్యనే 23న భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య ప్రతిష్ఠాత్మక పోరు**




పెర్త్: ఐసిసి టి20 ప్రపంచకప్‌కు మొత్తం సిద్ధం అయింది. ఆసీస్‌గడ్డపై జరిగే ఈ టోర్నీలోపాల్గొనేందుకు అన్ని జట్లు ఆదేశంలోనే మకాంవేసాయి. ఆదివారం టోర్నీ ప్రారంభం అవుతోంది. ప్రస్తుత ఆసియాకప్‌ఛాంపియన్ శ్రీలంక నేరుగాప్రపంచకప్‌కు అర్హత సాధించలేకపోయింది. రెండుసార్లు టి20 ప్రపంచకప్‌గెలిచిన వెస్టిండీస్‌కు క్వాలిఫయింగ్‌రౌండ్ దాటితేనే ప్రపంచకప్‌కు టికెట్ దక్కుతుంది. ఆదివారం రెండు క్వాలిఫయర్లు ఉన్నాయి.ఉదయం 9.30గంటలకు శ్రీలంక, నమీబియా మధ్య తొలిమ్యాచ్‌జరుగుతుంది. మధ్యాహ్నం 1.30 గంటలకు యుఎఇ నెదర్లాండ్‌లు పోటీపడతాయి. క్వాలిఫయింగ్‌రౌండ్‌లో ఎనిమిది జట్లు ఉన్నాయి. నాలుగుజట్లను రెండుగ్రూపులుగా చేసారు.గ్రూప్‌ఎలో శ్రీలంక, నమీబియా, నెదర్లాండ్స్ ఉంటే గ్రూప్‌బిలో వెస్టిండీస్ ఐర్లాండ్,స్కాట్లాండ్, జింబాబ్వేలున్నాయి. ప్రతి గ్రూప్‌లో తొలి రెండుస్థానాల్లో నిలిచిన జట్లు సూపర్12కి అర్హత సాధిస్తాయి. ప్రతి గ్రూప్‌లో మొదటిరెండుస్థానాల్లో వచ్చిన జట్లు సూపర్12కి అర్హతసాధిస్తాయి. ఈ టోర్నీలో మొత్తం 16జట్లు పాల్గొంటున్నాయి. ఈనెల 213వ తేదీ తన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో మరోసారి భారత్ రోహిత్‌సేనజట్టు తలపడుతోంది. ఇక భారత జట్టుపరంగా కెప్టెన్ రోహిత్‌శర్మ, వైస్ కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ,సూర్యకుమార్‌యాదవ్, దీపక్‌హుడా, రిషబ్‌పంత్, దినేశ్‌కార్తిక్, హార్ధిక్ పాండ్య, ఆర్ అశ్విన్, యుజ్వేంద్ర చాహల్, అక్షర్‌పటేల్; భువనేశ్వర్‌కుమార్, హర్షల్‌పటేల్, అర్ష్‌దీప్‌సింగ్, మహ్మద్‌షమీలున్నారు. స్టాండ్‌బై ఆటగాళ్లుగామహ్మద్‌సిరాజ్, శ్రేయస్ అయ్యర్, రవిబిష్ణోయ్, శార్దూల్‌ఠాకూర్‌లు ఎంపికయ్యారు.

## టి20 టోర్నీల్లో హర్మన్‌ప్రీత్ అరుదైన రికార్డు



**సిల్హెట్:** భారత మహిళలజట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ కొత్తరికార్డుసాధించింది. మహిళల టి20 క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్లఉ ఆడిన క్రికెటర్‌గా నమోదయింది. మహిళల ఆసియాకప్ 2022 ఫైనల్‌లోశ్రీలంకపై బరిలోకిదిగిన హర్మన్ ఈ అరుదైన ఘనతను సాధించింది. ఇప్పటివరకూ తన అంతర్జాతీయ టి20 కెరీర్‌లో 137 మ్యాచ్‌లు ఆడింది. అంతకుముందు న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ సుజీ బేట్స్‌పేరిట ఉండేది. బేట్స్ ఇప్పటివరకూ 136 మ్యాచ్లఉ ఆడింది. కొత్తమ్యాచ్‌తో బేట్స్ రికార్డును కౌర్ బ్రేక్‌చేసింది. 2009లో భారత్‌తరపున టి20 అరంగేట్రం చేసింది. ఇప్పటివరకూ 122 ఇన్నింగ్స్‌లో హర్మన్ 2683 పరుగులుచేసింది. ఆమెట ఇ20 కెరీర్‌లో ఇప్పటివరకూ సెంచరీతోపాటు 8 అర్ధసెంచరీలున్నాయి. అదేవిధంగా టి20ల్లో సెంచరీ సాధించిన ఏకైక భారత మహిళాక్రికెటర్‌గా కూడా హర్మన్ ఎంపికయింది.

## ఆసీస్‌గడ్డపై పాక్ కెప్టెన్ బర్త్‌డేకేక్ కటింగ్

**ముంబై:** మరికొన్ని గంటల్లోనే టి20 ప్రపంచకప్‌పోరు ఆరంభం అవుతోంది. ఆస్ట్రేలియా వేదికగా 12 జట్లు పాల్గొంటున్న ఈ ఈవెంట్‌లో పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నాడు ఆదివారం ప్రారంభం అవుతున్న టి20 ప్రపంచకప్ కోసం 16 జట్ల కెప్టెన్లు అందరూ ఒకేవేదికపైకి వచ్చి ఫోటోలు తీసుకున్నారు. ఫోటోషూట్‌లో పాల్గొన్నారు. అదే స్టేజ్‌పై పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ తన పుట్టినరోజును కూడా జరుపుకోవడంప్రాధాన్యతను సంతరించుకుంది. ఇది 28వ జన్మదినం. బాబర్ ఆజమ్‌కు ఇతర జట్లకెప్టెన్లందరూ బర్త్‌డే విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆతను కేక్‌కట్‌చేసాడు. టీమిండియాతో ఆడటం ఎప్పుడూ ప్రత్యేకమైనదేనని బాబర్ అన్నాడు. రెండుజట్లమధ్యపోరు అంటే రెండుదేశాలప్రజల ఆకాంక్షలను ప్రతిఫలింపచేయడమేనన్నాడు. భారత్‌పాక్‌లమధ్య అరుదుగా మ్యాచ్‌లు జరగడంకూడా ఇందుకు ఒక కారణంగా తాను భావిస్తున్నట్లు బాబర్ అభిప్రాయపడ్డాడు. షహీన్‌షా ఆఫ్రిది, ఫకర్‌జమాన్‌జట్టులోకి పునరాగమనం ప్లస్‌పాయింటేనని వారిద్దరూమ్యాచ్ విన్నర్లనిచెప్పాడు. రోహిత్‌శర్మ ఆతని అనుభవాలనుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నాడు.



# వచ్చే ఐపిఎల్‌కు ధోనీ ప్రాక్టీస్ షురూ!




**చెన్నై:** సిఎస్కె కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ వచ్చే ఏడాది ఐపిఎల్‌కోసం అప్పుడే ప్రాక్టీస్ మొదలెట్టేసాడు. రాంచీలోని జార్కండ్ రాష్ట్రక్రికెట్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ స్టేడియం కాంప్లెక్స్‌లో మహేంద్రసింగ్‌ధోనీ బ్యాటింగ్‌ప్రాక్టీస్‌చేస్తున్న విడియో ఇపుడు వెలుగులోకి వచ్చింది. అంతర్జాతీయ క్రికెట్‌కి 2020 ఆగస్టు 15న రిటైర్మెంట్‌ప్రకటించిన ధోనీ అప్పటినుంచి కేవలం ఐపిఎల్‌లో మాత్రమే ఆడుతున్న సంగతి తెలిసిందే. ఐపిఎల్2022 సీజన్‌లో ధోనీ అంచనాల్ని అందుకోలేకపోయాడు. సీజన్‌ఫస్ట్ హాఫ్ మ్యాచ్‌ల్లో కేవలం బ్యాటర్‌గా ఆడినధోనీ తర్వాత మళ్లీ కెప్టెన్‌గా బాధ్యతలుచేపట్టాడు. కానీ గెలిపించే ప్రదర్శన ఇవ్వలేదు. ఐపిఎల్ 2022లో 14మ్యాచ్‌లు ఆడిన ధోనీ 33 సగటుతో 232పరుగులు మాత్రమే చేసాడు. ఆప్రభావం చెన్నై టీమ్‌పై కూడా పడింది. దాంతో ఆజట్టుకనీసం ప్లే ఆఫ్స్‌కి కూడా అర్హత సాధించలేదు. 2023ఐపిఎల్ మొత్తం భారత్‌లోనే జరుగుతుందని బిసిసిఐ ప్రకటించింది. ప్రతిజట్టు సొంతగడ్డపై సగం మ్యాచ్‌లు, మిగిలిన సగం ప్రత్యర్థిజట్లవేదికలపై ఆడుతుందని బిసిసిఐ వెల్లడించింది ఈనేపథ్యంలో ఇటీవలచెన్నైకి కూడా వెళ్లిన ధోనీ సిఎస్‌కే ఫ్రాంచైజీ పెద్దల్ని కలిసాడు.

## టి20 ప్రపంచకప్‌కంటే బుమ్రా కెరీర్‌ముఖ్యం: కెప్టెన్ రోహిత్

**పెర్త్:** టి20 ప్రపంచకప్‌కంటే పేసర్ జస్‌ప్రీత్‌ఖబుమ్రా కెరీర్ తమకి ముఖ్యమని భారత కెప్టెన్ రోహిత్‌శర్మ అన్నాడు. ఆదివారంనుంచి ఆస్ట్రేలియా గడ్డపై టి20 ప్రపంచకప్ 2022 ప్రారంభం అవుతోంది. ఈక్రమంలో మీడియాతోమాట్లాడుతూ బుమ్రా గాయం గురించి ప్రశ్నలకు ఆసక్తికరసమాధానంచెప్పాడు. బుమ్రా గాయం గురించి చాలామంది స్పెషలిస్టులతో మేం మాట్లాడామని కానీ ఎవరినుంచి కూడా సానుకూల స్పందన రాలేదని, ఈ ప్రపంచకప్ మాకు ముఖ్యమే కానీ అంతకంటే జస్‌ప్రీత్‌బుమ్రా కెరీర్‌మాకు ముఖ్యం. ఎందుకంటే ఆతని వయసు ఇపుడు 28 ఏళ్లే. ఆతడు రానున్న రోజులు ఇంకా చాలా మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. కాబట్టిమేం రిస్క్ తీసుకోలేం. అందరూ స్పెషలిస్టులు చెప్పిందికూడా ఇదే. కానీ ప్రపంచకప్‌లో మాత్రంమేం ఆతడిని మిస్ అవుతాం. ఇందులో ఎలాంటి సందేహంలేదని రోహిత్ బదులిచ్చాడు.

# కళ తగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, అక్టోబరు 15:** దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం ధర శనివారం భారీగా పడిపోయింది. మల్టీ కమోడిటీ ఎక్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్లు రూ.550, 24 క్యారెట్లు రూ.600 వరకు తగ్గుదల కనిపించింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.46,900లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,160కు చేరింది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.46,200, 24 క్యారెట్ల ధర రూ.50,400గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.46,350, 24 క్యారెట్ల ధర రూ.50,250గా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.46,200, 24 క్యారెట్ల ధర రూ.50,400గా ఉండగా, బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.46,250, 24 క్యారెట్ల ధర రూ.50,450, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,200, 24 క్యారెట్ల ధర రూ.50,400లుగా ఉన్నాయి. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.46,200, 24 క్యారెట్ల ధర రూ.50,400ల మేర పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల ధర రూ.46,230, 24 క్యారెట్ల ధర రూ.50,430గా ఉండగా, వడోదరలో 22 క్యారెట్ల ధర రూ.46,230, 24 క్యారెట్ల ధర



రూ.50,430, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,250, 24 క్యారెట్ల ధర రూ.50,450గా ఉంది. జైపూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,350, 24 క్యారెట్ల ధర రూ.50,550గా ఉంది. లక్నోలో 22 క్యారెట్ల ధర రూ.46,350, 24 క్యారెట్ల ధర రూ.50,550, కోయంబత్తూరులో 22 క్యారెట్ల ధర రూ.46,900, 24 క్యారెట్ల ధర రూ.51,160గా ఉన్నాయి. మధురైలో 22 క్యారెట్ల ధర రూ.46,900, 24 క్యారెట్ల ధర రూ.51,160గా ఉన్నాయి. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.46,200, 24 క్యారెట్ల ధర రూ.50,400 మేర నమోదైంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.46,200, 24 క్యారెట్ల ధర రూ.50,400గా నమోదయ్యాయి.

# మెరుగుపడనున్న ఆర్థిక వృద్ధి : ఆర్థిక మంత్రి

**అక్టోబరు 15:** భారత ఆర్థిక వ్యవస్థ 2022-23 సంవత్సరంలో 7శాతం వృద్ధిని నమోదు చేస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వాషింగ్టన్ డిసిలో ఉన్న అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) ప్రధాన కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ ద్రవ్య, ఆర్థిక కమిటీ (ఐఎంఎఫ్‌సి) ప్లీనరీ సమావేశంలో నిర్మలా సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఒత్తిళ్లు ఉన్నప్పటికీ దేశీయ వృద్ధిని పెంచడానికి కీలకమైన నిర్మాణాత్మక సంస్కరణలపై ప్రభుత్వం దృష్టిసారించిందని అన్నారు. ద్రవ్యోల్బణం కట్టడికి భారత్ అనేక చర్యలు తీసుకుంటుంది. ఇటీవల చేపట్టిన కార్యక్రమాలు వృద్ధిని కాపాడేందుకు ఎంతగానో ఉపయోగపడతాయి. అలాగే దేశవ్యాప్తంగా ప్రజాపంపిణీ పథకం ద్వారా 800 మిలియన్ల కుటుంబాలకు ఉచితంగా ఆహారధాన్యాలను అందించినట్లు ఆమె తెలిపారు. డిజిటల్ చెల్లింపుల్లో కూడా భారత్ ప్రపంచ దేశాల కంటే అగ్రస్థానంలో ఉందని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కాపాడడానికి ఐఎంఎఫ్ అభివృద్ధి చెందుతున్న, తక్కువ-ఆదాయదేశాలకు అందుబాటులో ఉన్న వనరులను పెంచాల్సిన అవసరం ఉంది. ఆర్థిక పునరుద్ధరణకు రుణబాధలు ఉన్న దేశాలకు మద్దతు అందించాల్సిన అవసరం ఉందని ఆర్థిక మంత్రి తెలిపారు. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించి ఆర్థిక వృద్ధికి తోడ్పాటు అందించడానికి భారత్ కట్టుబడి ఉంది. అలాగే అభివృద్ధి చెందిన దేశాల నుంచి అభివృద్ధి చెందుతున్న దేశాలకు వాతావరణ సాంకేతిక పరిజ్ఞానాన్ని బదలీ చేయాల్సిన అవసరం ఉందని నిర్మలా సీతారామన్ ప్రముఖంగా ప్రస్తావించారు.



# వాణిజ్యం

## పెరిగిన అమూల్ పాల ధరలు

**ముంబై, అక్టోబరు 15:** ద్రవ్యోల్బణం, రాకెట్ వేగంతో పెరుగుతున్న ఆహార ధరలతో కష్టాలు పడుతున్న సామాన్య జనానికి పండుగ సీజన్‌లో మరో షాక్ తగిలింది. అమూల్ పాల ధర లీటరుకు రూ.2 పెరిగింది. అకస్మాత్తుగా శనివారం ఫుల్ క్రీమ్ మిల్క్ ధర లీటరుకు రూ.61 నుంచి రూ.63కి పెరగడంతో షాకవ్వడం వినియోగదారుల వంతైంది. ఈ మేరకు గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ ధరల పెంపును నిర్ణయించినట్లు తెలుస్తోంది. పశువుల పెంపకంలో రైతులు ఇప్పటికే చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పశుగ్రాసం, ఇతర ఖర్చులతో ఉత్పత్తి వ్యయం నిరంతరం పెరుగుతూ వస్తోంది. అయితే అమూల్‌ను మరో ఐదు సహకార సంఘాలతో విలీనం చేసి బహుళ-రాష్ట్ర సహకార సంఘం (ఎంఎస్‌సిఎస్) ఏర్పాటు చేస్తామని కేంద్ర హోంమంత్రి, సహకార మంత్రి అమిత్ షా ప్రకటించిన కొద్ది రోజుల తర్వాత ఈ పరిణామం జరిగింది. మరోవైపు టోకు ద్రవ్యోల్బణం డేటా ప్రకారం పశుగ్రాసం ద్రవ్యోల్బణం రికార్డుస్థాయికి చేరింది. టోకు ద్రవ్యోల్బణం పశుగ్రాస ద్రవ్యోల్బణం రేటు 25శాతానికిపైగానే ఉంది. కాగా గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ అమూల్ బ్రాండ్‌తో మార్కెట్ చేస్తుంది.

## ఇండియాపై మాంద్యం ప్రభావం తక్కువే: ఎస్‌బిఐ ఛైర్మన్ దినేష్ ఖరా

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** ప్రస్తుతం ప్రపంచంలో ఆర్థిక మాంద్యం భయాలు నెలకొన్నాయి. ఇప్పటికే యుఎస్, యూరోప్ దేశాల్లో ద్రవ్యోల్బణం పెరిగింది. దీంతో ఆర్థిక మాంద్యం వస్తుందని కొందరు ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ ఆర్థికమాంద్యం వస్తే ఆ ప్రభావం మిగతా దేశాల కంటే భారత్ పై తక్కువ ఉంటుందని ఎస్‌బిఐ ఛైర్మన్ దినేష్ ఖరా చెప్పారు. భారత్‌లో పరిస్థితి మెరుగ్గా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కొన్ని విషయాలను ఆయన ప్రస్తావించారు. భారత్‌లో ద్రవ్యోల్బణం ప్రపంచంలో కంటే చాలా తక్కువగా పెరిగిందని గుర్తు చేశారు. పలు దేశాల్లో ద్రవ్యోల్బణం పెరగడానికి అతిపెద్ద కారణం సరఫరా గొలుసులో డిస్టఫెన్స్ రావడమని చెప్పారు. రష్యా-ఉక్రెయిన్-యుద్ధం, సరఫరా గొలుసు సమస్యలు ఏర్పడ్డాయని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ తగ్గలేదని, అయితే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, చైనాలో కొవిడ్ లాక్‌డౌన్ విధించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసులపై ప్రతికూల ప్రభావం పడిందని అభిప్రాయపడ్డారు. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ స్థానం చాలా మెరుగ్గా ఉందని దినేష్ ఖరా చెప్పారు. దేశం జిడిపిలో ఎక్కువ భాగం దేశీయ డిమాండ్‌పై ఆధార పడి ఉందని తెలిపారు. అటు వంటి పరిస్థితిలో, భారత దేశంలో ప్రపంచ మాంద్యం ప్రభావం ఉంటుందని, కానీ భారత్ స్థానం ప్రపంచం కంటే మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు.



## ఎస్‌బిఐ క్రెడిట్ కార్డు కస్టమర్లకు షాక్

**ముంబై, అక్టోబరు 15:** క్రెడిట్ కార్డు వినియోగదారులకు ఎస్‌బిఐ భారీ షాకిచ్చింది. ఇఎంఐ లావాదేవీలపై ప్రస్తుతం ఉన్న ప్రాసెసింగ్ ఫీజుపై అదనంగా రూ.100, అలాగే కొత్తగా రెంట్ పేమెంట్‌పై ఛార్జీలు వసూలు చేయబోతున్నట్లు ప్రకటించింది. కస్టమర్లకు ఎస్‌బిఐ పంపిన మెసేజ్ ప్రకారం, ఎస్‌బిఐ క్రెడిట్ కార్డు ద్వారా రెంటు పే చేస్తే ఆ రెంటుపై రూ.99 ప్లస్ జిఎస్‌టి 18శాతం వసూలు చేయనున్నట్లు తెలిపింది. ఈ కొత్త ఛార్జీలు నవంబర్ నెల నుంచి అమల్లోకి రానున్నట్లు అందులో పేర్కొంది. ఉదాహరణకు ఒక వ్యక్తి ఇంటి రెంట్ రూ.12వేలను ఎస్‌బిఐ క్రెడిట్ కార్డుతో చెల్లిస్తే, బ్యాంకు కూడా ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయదు. కానీ తాజాగా ఎస్‌బిఐ తెచ్చిన నిబంధన మేరకు ఒక వ్యక్తి ఇంటి అద్దెను రూ.12వేలు చెల్లించడంతో పాటు అదనంగా ప్రాసెసింగ్ ఫీజు రూ.99, జిఎస్‌టి 17.82 శాతం చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక ఎస్‌బిఐ క్రెడిట్ కార్డుపై ప్రాసెసింగ్ ఫీజునుపెంచింది. ఎస్‌బిఐ క్రెడిట్ కార్డును వినియోగించి ఏదైనా వస్తువును కొనుగోలు చేస్తే ఆ వస్తువు ధర ప్రాసెసింగ్ ఫీజురూ.199, 18శాతం జిఎస్‌టిని చెల్లించాల్సి ఉంది.

## వడ్డీరేట్లు పెంచిన యాక్సిస్ బ్యాంకు

**ముంబై, అక్టోబరు 15:** ప్రముఖ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన యాక్సిస్ బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీరేట్లు పెంచింది. యాక్సిస్ బ్యాంకు వడ్డీరేట్లను 75 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. ఇప్పుడు 7 రోజుల నుంచి 10 సంవత్సరాలలో మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను సాధారణ ప్రజలకు 3.50శాతం నుంచి 6.10 శాతం వడ్డీ రేటు ఇస్తుండగా, సీనియర్ సిటిజన్‌లకు 3.50శాతం నుంచి 6.85 శాతం వరకు అందిస్తోంది. 7 రోజుల నుంచి 29 రోజుల్లో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై బ్యాంకు తన వడ్డీరేటును 2.75శాతం నుంచి 3.50 శాతానికి పెంచింది. 30 రోజుల నుంచి 60 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 3.25 శాతం నుంచి 3.50శాతానికి పెరిగింది. 61 రోజుల నుంచి మూడు నెలల వరకు మెచ్యూర్ అయ్యే డిపాజిట్లు ఇప్పుడు 4శాతం వడ్డీరేటును అందించనున్నారు. ఇది గతంలో 3.25శాతంగా ఉంది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 144 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 166 |
| విత్ స్కిన్ | (with skin) | 241 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 274 |

## మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్‌కు రూ.3 కోట్ల జరిమానా

**ముంబై, అక్టోబరు 15:** యాక్సిస్ బ్యాంకు మ్యాక్స్ లైఫ్ డీల్‌లో నిబంధనలను ఉల్లంఘించినందుకు మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీపై బీమా నియంత్రణ, అభివృద్ధి అథారిటీ (ఐఆర్‌డిఎఐ) మొత్తం రూ.3 కోట్ల జరిమానా విధించింది. యాక్సిస్ బ్యాంకు, మాక్స్ ఫైనాన్షియల్ మధ్య జరిగిన చారిత్రక లావాదేవీ ఐఆర్‌డిఎఐ కోడ్‌ను ఉల్లంఘించడమేనని బీమా నియంత్రణ సంస్థ పేర్కొంది. నిబంధనలను ఉల్లంఘించినందున 21 రోజుల వ్యవధిలో రూ.2 కోట్లు చెల్లించాలని యాక్సిస్ బ్యాంకును ఆదేశించింది. అథారిటీ ఆదేశాలకు విరుద్ధంగా బీమా సంస్థ ప్రమోటర్లు, షేర్ హోల్డర్‌లతో షేర్ల బదలీ చేయడం ద్వారా, యాక్సిస్ బ్యాంకు లిమిటెడ్ కార్పొరేట్ ఏజెంట్ కమీషన్ లేదా రెమ్యునరేషన్ సీలింగ్‌ను అధిగమించినట్లు బీమా నియంత్రణ మండలి పేర్కొంది. 21 రోజుల వ్యవధిలో యాక్సిస్ బ్యాంకు లిమిటెడ్ ద్వారా రూ.2 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. మాక్స్‌ఫైనాన్షియల్ సర్వీసెస్ మాక్స్ లైఫ్ హోల్డింగ్ కంపెనీ, రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం, బీమా సంస్థలో 12.99 శాతం వాటాను యాక్సిస్ బ్యాంకు, ద్వారా అనుబంధ సంస్థలైన యాక్సిస్ కేపిటల్, యాక్సిస్ సెక్యూరిటీస్ లిమిటెడ్‌కు విక్రయించింది. గత యేడాది ఫిబ్రవరిలో ఐఆర్‌డిఎఐ అధికారికంగా ఆమోదం తెలిపిది. ఒప్పందం ప్రకారం, రెగ్యులేటరీ ఆమోదానికి లోబడి, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ విడతల్లో మాక్స్ లైఫ్‌లో అదనంగా 7 శాతం వాటాను పొందేందుకు యాక్సిస్ ఎంటిటిలకు అర్హత ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14